పరిశోధన
మనాథం వెంకట శివప్రసాద్
ఎం.ఏ.,

పర్యవేక్షణ
డా. పొన్నా లీలావతమ్మ
ఎం.ఏ., పిహెచ్.డి.

తెలుగు విశ్వవిద్యాలయానికి
ఎం.ఫిల్.పట్టా కోసం సమర్పించిన
లఘు సిద్ధాంత వ్యాసం

తెలుగు విశ్వవిద్యాలయం
సాహిత్యపీఠం
రాజమండ్రి ప్రాంగణం
బొమ్మూరు
జనవరి, 1994

ధ్రువీకరణ పత్రం

నా పర్యవేక్షణలో పరిశోధన సాగించి, సాహిత్య పీఠం నుంచి తెలుగు విశ్వవిద్యాలయానికి రామనాథం వెంకట శివ ప్రసాద్ సమర్పిస్తున్న "అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు-సమన్వయం" అనే ఈ లఘు సిద్ధాంత వ్యాసం ఎం.ఫిల్. పట్టానికి అన్ని విధాల అర్హమయిందని, ఇది వీరు స్వతంత్రంగా రూపొందించినదని ధ్రువీకరిస్తున్నాను. ఇది కాని, ఇందులోని భాగాలు కాని ఇంతకు ముందు మరొక డిగ్రీ, డిప్లొమాలకు మరింకే విశ్వవిద్యాలయానికి ఏ సంస్థకు సమర్పింపబడలేదని తెలియజేస్తున్నాను.

తొలి తెలుగు వాగ్గేయకారుడు

తాళ్ళపాక అన్నమయ్య

హరి భక్తి కలిగితే అన్నియు ముఖ్యము గాక

నిరవు బారము వెల్ల వృథా వృథా

అంకితం



దుష్ట శిక్షణా శిష్ట రక్షణార్థమై
వైకుంఠం వీడి వేంకటాచలం వేంచేసి
శ్రీనివాసుడై సకల భక్తజనులపై
దయా దృక్కులు వెదజల్లుతూ
అశేష జనావళిచే
[illegible] మస్తకం వందనాలు అందుకొంటున్న
అద్భుత మూర్తికి- [illegible] —

	కృతజ్ఞతలు	i-ii
	ఉపక్రమణిక	iii-viii
1.	అన్నమయ్య జీవిత చరిత్ర -- విశేషాలు	1-21
1.1.	జననం -- బాల్యం	2
1.2.	తిరుమల పయనం - స్వామి దర్శనం	4
1.3.	తీర్థ సందర్శనం	7
1.4.	తాళ్ళపాకలో అన్నమయ్య వివాహం	9
1.5.	క్షేత్ర సంచారం	10
1.6.	రాజాశ్రయం	12
1.7.	అన్నమయ్య - పురందరదాసు	15
1.8.	అన్నమయ్య మహిమలు	16
1.9.	అన్నమయ్య సంతతి - వారి రచనలు	16
2.	సామెతలు-పుట్టు పూర్వోత్తరాలు - స్వరూప స్వభావాలు	22-50
2.1.	నిర్వచనం	23
2.2.	పుట్టు పూర్వోత్తరాలు	28
2.2.1.	అనుభవాలు	30

2.2.2. పురాణ చారిత్రక సన్నివేశాలనుంచి [illegible]

2.2.3. జానపద కథలు గేయాలనుంచి 33

2.2.4. వివిధ సన్నివేశాలనుంచి 35

2.2.5. పరిభాషా సామెతలనుంచి 37

2.3. స్వరూప స్వభావాలు 39

2.4. జానపద విజ్ఞానంలో సామెతల వైశిష్ట్యం 45

3. అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు – వర్గీకరణ 51-107

3.1. లోకంలో వున్న సామెతలు 52

3.2. బింబ ప్రతి బింబాలు 59

3.3. అన్నమయ్య సామెతలు 75

4. లోక వ్యవహారంలోని సామెతలు – అన్నమయ్య సామెతలు – భేదసాదృశ్యాలు 108-119

5. అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు – సమన్వయం 120-178

5.1. అన్నమయ్య లోక ప్రసిద్ధమైన సామెతలు – సమన్వయం 122

5.2. బింబ ప్రతి బింబాలకు సమన్వయం 140

5.3. అన్నమయ్య సామెతల సమన్వయం 158

ఉపసంహారం 179

ఉపయుక్త గ్రంథ సూచిక 181

కృతజ్ఞతలు

'అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు – సమన్వయం'

అనే అంశంపై ఎం.ఫిల్. పరిశోధన చేయడానికి నాకు అవకాశం కల్పించిన తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సి. నారాయణరెడ్డి గారికి, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య బి. రామకృష్ణారెడ్డి గారికి,

ప్రస్తుత ఉపాధ్యక్షులు ప్రఖ్యాత కవి పండితులు ఆచార్య పేర్వారం జగన్నాథం గారికి, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య టి. వెంకటరెడ్డి గారికి,

ఎం.ఫిల్. పరిశోధన చేయడానికి అనుమతిని ఇచ్చిన సాహిత్య పీఠం మాజీ పీఠాధిపతి ఆచార్య ఆర్వీయస్ సుందరం గారికి, ప్రస్తుత పీఠాధిపతి ఆచార్య సి. రమణయ్య గారికి,

నా కోరిక మేరకు అన్నమయ్య సంకీర్తనలపై అభిరుచిని పెంచి పరిశోధనా ప్రేరణ కలిగించి, పరిశోధనాంశాన్ని సూచించి, అవసరమైన పుస్తకాలను ఇచ్చి సిద్ధాంత వ్యాస రచనా విధానంలో సమున్నత సలహాలనిస్తూ తమ కాలాన్ని మాకోసమే వినియోగించి ఎప్పటికప్పుడు సిద్ధాంత ప్రతుల్ని సరిదిద్దుతూ ఈ వ్యాస రూపకల్పనకు సంపూర్ణ సహకార ప్రోత్సాహాలను అందించడమే కాక విద్యకు తగిన ఉత్తమ వ్యక్తిత్వాన్ని కూడా పెంపొందించుకోవాలంటూ ఎన్నో అమూల్యమైన విశేషాల్ని సహృదయంతో వెల్లడించిన మా పర్యవేక్షకురాలు డా. పాన్నా లీలావతమ్మ గారికి,

పరిశోధనా కాలంలో పరిశోధన పాఠ్యాంశాలను బోధించిన

ఆచార్య ఆర్వీయస్ సుందరం గారికి, ఆచార్య జీకపాటి రామబ్రహ్మం గారికి, డా. పోన్నా లీలావతమ్మ గారికి, డా. ఎండ్లూరి సుధాకర్ గారికి,

నా ఈ పరిశోధనకు కావలసిన పుస్తకాలను అందించి సహకరించిన తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయాధికార్లకు, వారి సిబ్బందికి,

పరిశోధనకు కావలసిన పుస్తకాలను అందించి తోడ్పడిన గౌతమీ గ్రంథాలయాధికార్లకు, వారి సిబ్బందికి, అలాగే వేటపాలెం సారస్వత నికేతన్ గ్రంథాలయాధికార్లకు,

పరిశోధనా కాలంలో ఉపకారవేతనం మంజూరు చేసి తోడ్పడిన సాంఘిక సంక్షేమశాఖ అధికార్లకు, వారి సిబ్బందికి,

పరిశోధనా కాలంలో నాకు అవసరమైన సహాయ సహకారాల్ని అందించిన శ్రీ పలమర్తి కొండయ్య గారికి, విక్రమ్, అజయ్, కోటేశ్వర్రావు, గంగాధర్రావు, ఠాగూర్, జోసెఫ్, వరకుమార్ మొదలైన మిత్రులకు,

ఈ సిద్ధాంత వ్యాసాన్ని రమ్యంగా వ్రాసిచ్చిన సహృదయులు అక్షరశిల్పి శ్రీ చింతా బుజ్జి గారికి, సిద్ధాంత వ్యాస శీర్షికలను శ్రద్ధగా తీర్చిదిద్దిన కళాకారుడు శ్రీ వెం. రాము గారికి,

ఇంకా నా విద్యాభివృద్ధికి ఆర్థిక హార్దిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక **కృతజ్ఞతలు.**

ఉపక్రమణిక

తెలుగు సాహిత్యంలో మొట్టమొదట పదకవితను సృష్టించిన పదకవి తాళ్ళపాక అన్నమాచార్యులు పదకవితా లక్షణాలను తెలియజేసే సంకీర్తన లక్షణ గ్రంథాన్ని రచించాడు. అందుకే ఇతడు పదకవితా పితామహుడుగా, సంకీర్తనాచార్యుడుగా ప్రసిద్ధికెక్కాడు. అన్నమయ్యకు శ్రీ వేంకటేశ్వరుడే పరమదైవం. వెన్నుని వలలాగే విశ్వలక్ష్మి జీవిత రంగసీమ తమంతట తామే సాక్షి ఆడినమాటల్లా అద్భుత కావ్యంగా, పాడిన పాటల్లా పరమ గానంగా భాసించడంతో విష్ణుభక్తి తత్త్వాన్ని, విష్ణు మహిమలను, భక్తి జ్ఞాన వైరాగ్య బోధలను తెలియజేస్తూ అన్నమయ్య కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరుని ముద్రాంకితంగా ముప్పైరెండువేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలను రచించాడు.

అన్నమయ్య వైష్ణవ భక్తి సిద్ధాంతాలను, మానవతా విలువలను సర్వ మానవాళికి సంబోధం చేయడానికి శిష్ట వ్యావహారిక భాషా సంకీర్తనల్లోను, జానపదగేయ రీతుల్లోను పదాలను రచించాడు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి నిర్విరామ కృషి వల్ల ప్రస్తుతం పదిహేనువేల సంకీర్తనలు లభిస్తున్నాయి. అన్నమయ్య సంకీర్తనలు నేడు పరిశోధకుల ద్వారా, సభా సమావేశాల ద్వారా, సంగీత కచేరీల ద్వారా, క్యాసెట్ల ద్వారా, రేడియో, టెలివిజన్ల ద్వారా బహుముఖాలుగా నలుదిశలా వ్యాప్తి చెందుతున్నాయి. అన్నమయ్య సంకీర్తనలకు మొట్టమొదటగా విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యాబోధన, పరిశోధన అవకాశాన్ని కల్పించిన ఘనత శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందింది. ఆ తర్వాత

డి. సాంబశివరావుగారు 1935లో ఆచార్య ఎస్. గంగప్పగారి పర్యవేక్షణలో నాగార్జున విశ్వవిద్యాలయానికి, 'అన్నమాచార్యుల కృతులలో భాషా విశేషాలు' అనే పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసాన్ని నీరుపాటి మోహన్ గారు 1986లో ఆచార్య అక్కిరెడ్డి ఉమాకాంతరావుగారి పర్యవేక్షణలో మద్రాసు విశ్వవిద్యాలయానికి సమర్పించారు. 'అన్నమయ్య ఆధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదన' అనే ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసాన్ని వి. విజయవల్లీదేవి గారు 1988లో డా. పొన్నా లీలావతమ్మ గారి పర్యవేక్షణలో తెలుగు విశ్వవిద్యాలయం, సాహిత్య పీఠానికి సమర్పించారు. 'అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీ ధర్మాలు' అనే అంశంపై డా. పొన్నా లీలావతమ్మ గారు తెలుగు విశ్వవిద్యాలయం, సాహిత్య పీఠంలో ప్రాజెక్ట్ వర్క్ చేశారు. ఇంకా వివిధ విశ్వవిద్యాలయాలలో అన్నమయ్య సంకీర్తనలపై అనేక అంశాల్లో పరిశోధనలు జరిగాయి, జరుగుతున్నాయి.

సాహిత్య పీఠంలో ఎం.ఏ. చదువుతున్నప్పుడు భక్తి పదకవితా సాహిత్యం ఉపన్యాసకురాలిగా పని చేస్తూ అన్నమయ్యను పరమదైవంగా ప్రశంసిస్తూ, అన్నమయ్య సంకీర్తనలనే శ్వాసిస్తున్న డా. పొన్నా లీలావతమ్మగారు మాకు పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు సందర్భోచితంగా అనుధారగా అన్నమయ్య సంకీర్తన సాహిత్యంలోని భాషా సాహిత్య సౌందర్య విశేషాలెన్నింటినో తెలియజేసేవారు. అప్పటికి నాకు 'తాళ్ళపాక అన్నమాచార్యునికి పదకవితాపితామహుడు అనే బిరుదు ఉందని, అతని భార్య తాళ్ళపాక తిమ్మక్క సుభద్రా కల్యాణం అనే మంజరి ద్విపద కావ్యం రచించిందని' మాత్రమే తెలుసు. ఆ తర్వాత మేడమ్ గారి

సాహిత్యంలోనే అన్నమయ్య కవితాశక్తిని, అన్నమయ్యలో కనిపించే సద్గుణాలు కాళిదాసాది ప్రముఖ కవులలో కూడా కానరావని సాళ్వ నరసింగరాయలు కొనియాడిన అనేక విషయాలను తెలుసుకొని, ఆసక్తి పెంచుకొని అన్నమయ్య భక్తి సాహిత్యంలో పరిశోధన చేస్తానని విన్నవించుకొన్నాను. మేడమ్ గారు నా ఆసక్తిని గ్రహించి పర్యవేక్షణ బాధ్యతను స్వీకరించి, వారి పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథమైన 'అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు' అనే సిద్ధాంత వ్యాసంలో ఒక భాగంగా వీర్కొని వింగడించి చూపిన సామెతలను దృష్టిలో ఉంచుకొని 'అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - సమన్వయం' అనే విషయాన్ని నాకు ఎం.ఫిల్. పరిశోధనాంశంగా నిర్ణయించి అన్నమయ్య సాహిత్యంలో కృషి చేసే అదృష్టాన్ని కల్పించారు.

'అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - సమన్వయం' అనే ఈ పరిశోధన ఉద్దేశ్యం - అన్నమయ్య సంకీర్తనల్లో కనిపించే సామెతలను సంకీర్తనలతో సమన్వయించి సందర్భాలు చెప్పడం. ఈ విషయానికి సంబంధించి వ్యక్తిగతంగా పరిశోధన చేసిన రామలక్ష్మీ ఆరుద్రగారు 'తాళ్ళపాక వారి పలుకుబళ్ళు' అనే గ్రంథంలో 1971 నాటికి లభించిన అన్నమయ్య సంకీర్తనల్ని శోధించి వాటిల్లో కనిపించే సామెతలు, [illegible], పలుకుబళ్ళు, పదప్రయోగాలను క్రమంగా ఒకచోట చేర్చి చూపించారు.

ఆ తర్వాత 'అన్న[illegible] సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు' అనే సిద్ధాంత గ్రంథంలో పొన్నా [illegible]గారు 1984 నాటికి లభించిన

పన్నెండు వేల సంకీర్తనలను సేకరించి సిద్ధాంత వ్యాసంలో ఒక భాగంగా సామెతలను క్రోడీకరించి వాటిని పట్టికగా ఇస్తూ లోకవ్యవహారంలో ఉన్న సామెతలు, బింబ ప్రతిబింబాలు, అన్నమయ్య సామెతలు అని మూడు వర్గాలుగా విభజించి చూపారు. అయితే ఆ సామెతలను అన్నమయ్య ఏయే సందర్భాల్లో ప్రయోగించాడో వివరించి వ్రాస్తే అన్నమయ్య సామెతల పరమార్థం అందరికీ తెలుస్తుందని మా పర్యవేక్షకురాలు తెలియజేసి అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు-సమన్వయం అనే అంశాన్ని ఎం.ఫిల్. పరిశోధనకు సూచించడం వల్ల ఈ అంశాన్ని స్వీకరించి తదనుగుణంగా పరిశోధన చేయడం జరిగింది.

నా ఈ సిద్ధాంత వ్యాసాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించడం జరిగింది.

'అన్నమయ్య జీవిత చరిత్ర-విశేషాలు' అనే మొదటి అధ్యాయాన్ని- అన్నమయ్య జననం-బాల్యం, తిరుమల పయనం-స్వామి దర్శనం, తీర్థ సందర్శనం, తాళ్ళపాకలో అన్నమయ్య వివాహం, క్షేత్ర సంచారం, రాజాశ్రయం, అన్నమయ్య-పురందరదాసు, అన్నమయ్య మహిమలు, అన్నమయ్య సంతతి-వారి రచనలు, అనే ఉపశీర్షికలుగా విభజించి పరిశీలించడం జరిగింది. అలాగే 'సామెతలు పుట్టు పూర్వోత్తరాలు - స్వరూప స్వభావాలు' అనే రెండవ అధ్యాయాన్ని - సామెత నిర్వచనం, పుట్టు పూర్వోత్తరాలు, అభిప్రాయాలు, పురాణ చారిత్రక సన్నివేశాల నుంచి, జానపద కథలు గేయాల నుంచి, వివిధ సన్నివేశాల నుంచి, పరభాషా సామెతల నుంచి, స్వరూప స్వభావాలు, జానపద విజ్ఞానంలో

జీవితచరిత్ర విశ్లేషణ

అన్నమయ్య జీవితచరిత్ర - విశ్లేషణ

తెలుగు పదకవుల్లో సుప్రసిద్ధుడయిన తాళ్ళపాక అన్నమయ్య పదకవితా పితామహుడని, హరికీర్తనాచార్యుడని, సంగీతమాగమ సార్వభౌముడని, సంకీర్తనాచార్యుడని పేరుపొందిన ప్రప్రథమ వాగ్గేయకారుడు. అన్నమయ్య తాళ్ళపాక వంశఖ్యాతికి మూల పురుషుడు. అన్నమయ్య జీవితచరిత్రను తెలుసుకోవడానికి ఆయన మనుమడైన తాళ్ళపాక చిన తిరువేంగళనాథుడు ద్విపదలో రచించిన అన్నమాచార్య జీవిత చరిత్ర ఆధారం. అన్నమాచార్య చరిత్రను అతని మనుమడే రచించాడు కాబట్టి దీని చారిత్రక సాహిత్యపు విలువలు గల ప్రామాణిక గ్రంథమని చెప్పవచ్చు. చిన తిరువేంగళనాథుడు పెద తిరుమలాచార్యుని నాల్గవ కుమారుడు. చిన్నన్న అనేది అతని వ్యవహార నామం. తాతగారి జీవిత చరిత్రను ప్రామాణికంగా రచించి తెలుగు సాహిత్య జగత్తులో ద్విపద ప్రక్రియకు కావ్యత్వసిద్ధి కల్పించాడు.

కవి జీవితాన్ని కావ్యవస్తువుగా గ్రహించి జీవిత చరిత్రను రాసే పద్ధతి అంతకు పూర్వం లేదు. ఈ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన వాడు తెలుగు కవి కూడా తాళ్ళపాక వంశీయుడే కావడం విశేషం.

1.1. జననం - బాల్యం : అన్నమయ్య జన్మస్థలం కడప జిల్లా రాజంపేట తాలూకా లోని తాళ్ళపాక అనే గ్రామం. తాళ్ళపాక గ్రామనామం అన్నమయ్య వంశస్థులకు ఇంటి పేరుగా స్థిరపడింది. అన్నమయ్య ఆ ఊరిలో నందవరీక వైదిక బ్రాహ్మణ వంశస్థులు, ఋగ్వేదులు, ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజ సగోత్రులయిన లక్కమాంబ, నారాయణసూరి అనే పుణ్య దంపతులకు క్రీ.శ. 1408 క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమ [వైశాఖ శుద్ధ పూర్ణిమకు 'ములకల పున్నమ' అని వ్యవహారం] నాడు విశాఖ నక్షత్రంలో శ్రీ వేంకటేశ్వరుని నందకాంశంలో జన్మించాడు.

నారాయణసూరి తన కుమారుడికి ఆగమోక్తంగా జాతక కర్మ జరిపించి 'అన్నం బ్రహ్మేతి వ్యజానాత్' అనే శ్రుతి ప్రకారం పరబ్రహ్మ వాచకంగా అన్నమయ్య అని నామకరణం చేశాడు. అన్నమయ్య వేంకటేశ్వరుని వరప్రసాది కాబట్టి పుంటి ప్రాయం నుండే ఇది వెంకన్న ప్రసాదమని చెప్పందే ఉగ్గుపాలు కూడా త్రాగేవాడు కాదు. వేంకటపతి పేరు వివరించి జోలపాట పాడందే నిద్ర పోయేవాడు కాదు.

. . . . తల్లి పెట్టు
పెట్టఁ గమ్మని గుగ్గు పెట్టఁ బోఁగాఁగను
పనిఁ బూని తిరుమలప్పని ప్రసాదంబు
గొనుమని యనకఁ గొనఁడు కేరుచును;
నెడపక తొట్టెలో నిడి యెంతపాటు—
పడి యెంతవడి జోలఁ బాడెదేనియును
వేంకటపతి పేరు వినఁగాని పాట
పొంకించ కుండఁడు [illegible]రడిలఁడు'[1]

లక్కమాంబ భక్తిగీతాలు శ్రావ్యంగా పాడుతుంటే ఆలకించి పరవశిస్తూ ప్రహ్లాదుడిలా చిన్నతనం నుండి శ్రీనివాసుని నామ ధ్యానంతో ప్రొద్దులు గడిపేవాడు.

తల్లి దండ్రులు అన్నమయ్యకు ఐదేళ్లు నిండాక ఉపనయనం చేసి గురువు వద్ద విద్యాభ్యాసానికి చేర్పించారు. ఏక సంథాగ్రాహి అయిన అన్నమయ్య గురువు చెప్పిన పాఠాలు అప్పటికప్పుడే ధారణ చేసి తిరిగి చెప్పేసరికి గురువు ఆశ్చర్య చకితుడై ఆ బాలుడికి నేర్పవలసిందేమీ లేదని గ్రహించాడు. ఈ విధంగా అన్నమయ్య విద్యాభ్యాసం కేవలం శాస్త్రమర్యాదగానే సాగింది. 'వెన్నుని వరముచే విద్యలన్నియును నమితంబులగుచు జిహ్వా రంగసీమపై' నర్తన మాడటం ప్రారంభించాయి. దానితో అన్నమయ్య ఆడిన మాటెల్ల అద్భుత కావ్యంగా, పాడిన పాటెల్ల

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 10

పరమ గానంగా భాసించేది.

1.2. తిరుమల పయనం – స్వామి దర్శనం : బాల్యంలో అన్నమయ్య తల్లి దండ్రులు, అన్నా వదినెలు చెప్పే పనులు విసుక్కోకుండా శ్రద్ధగా చేసేవాడు. పైగా ఎప్పుడూ దండె భుజాన తగిలించుకొని పాటలు పాడుకుంటూ కూర్చోవడం ఇంటి వాళ్ళకు నచ్చక ఒకనాడు పశువులకు గడ్డి తెమ్మని అన్నమయ్యను అడవికి పంపారు. అడవిలో గడ్డి కోస్తున్నప్పుడు అలవాటు లేని కారణంగా అన్నమయ్యకు చిటికెన వ్రేలు తెగి రక్తం కారింది. ఆ సంఘటనకు తన తల్లిదండ్రులు, బంధువులు కారకులుగా భావించి బాలుడైన అన్నమయ్య వారిపై విరక్తి చెంది తనకెవ్వరూ లేరని నిశ్చయించుకొని తిరుమలేశుని చేరి సేవించి తరించాలని ఆ సమయంలో తిరుపతి వెళ్తున్న యాత్రికుల భక్త బృందంతో కలిసి తిరుపతి చేరాడు. దారిలో ఆలయ దేవతలను సందర్శించుకుంటూ అలిపిరి [పాద మార్గంలో మొదటి కొండ దిగువలో ఉన్న మొదటి మెట్టును 'అడిపడి' [క్రింద ఉన్న మెట్టు] అంటారు. అలిపిరి అని వ్యవహారం. అళిప్పిరి తాళ్ళపాక వారి ప్రయోగం] కొండ దాటి మోకాళ్ళ పర్వతం చేరేసరికి మిట్ట మధ్యాహ్న మయింది. ఎండ వేడికి బాలుడైన అన్నమయ్య మిక్కిలి ప్రయాస చెంది, అలసి గుబురుగా అల్లుకొన్న వెదురు పొదల ప్రక్కన ఒక రాతిపై సొమ్మసిల్లి పడిపోయి నిద్రాదేవి ఒడిలోకి జారాడు. ఆకలితో అలసిపోయిన అన్నమయ్యను జగన్మాత అయిన అలమేలు మంగ గమనించి కరుణించి తల్లి రూపంలో చెంత చేరి బాలుడైన అన్నమయ్యను ఒడిలోకి తీసుకొని సేదదీర్చి పాయసాన్నం తినిపించి పాదరక్షలు తొలగించి, స్వామిని

1.౩. శ్రీ సువర్ణనం:   ప్రతిరోజు అన్నమయ్య తిరుమల మీద ప్రసిద్ధమైన కుమారధారా తీర్థం, ఆకాశగంగ, ఉండినాడివి హనుమంతుని గర్భ బోటును, పాపవినాశనం వంటి దేవతీర్థాలన్నిటిని సందర్శించాడు. ఇలా అన్నమయ్య నానా తీర్థాలను సేవించి స్వాగమానగన్నా—

"...... ఆ తేట నీట
ధవళంబుగాం దుముదు దాం గట్టు చేరం—
నుదికి యారగనైన యొక రాతి దండ
నది యొండ నారేండు నంత లోపలనె
వితత వృత్తంబుల వేంకటపతికి
శతకంబు కుతుకంబు సమకూరం జేసె"[1]

స్వామివారికి శతక మాలలను సమర్పించాడు.

ఒకరోజు అన్నమయ్య తీర్థస్నానం పూర్తి చేసుకొని స్వామి దర్శనానికి వెళ్ళేసరికి ఆలయం మూసి వుంది. వెంటనే—

"వేంకటపతి మీఁద వివరస్తవముగ
... శతకంబు విన్నవించుటయు"[2]

బంగారు వాకిళ్ళు భళ్ళున తెరచుకొన్నాయి. అద్భుతానందిత అర్చకులు

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 24
2. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 25

అన్నమయ్య మహిమను గ్రహించి అన్నమయ్యను స్వామి సన్నిధానానికి తీసుకు వెళ్ళారు. అన్నమయ్య అక్కడ విజయం చేసి ఉన్న గరుడాళ్వారుని, విష్వక్సేనుని, సీతారామ లక్ష్మణ సమేత హనుమంతుని సేవించి స్వామి ఎదుట నిల్చి శతకం చెప్పగా,

"వెంకటప్పకు విన్నవించిన శాంతి –
వేంకట శతకంబు విన్నవించుటయు"[1]

వెంటనే స్వామి ధరించిన ముత్యాల హారం క్రిందపడింది. అర్చకులు సంభ్రమంతో వాడి మహిమను పొగిడారు. అన్నమయ్య స్వామివారి ప్రసాదాలను స్వీకరించి, స్వామి మహిమలు తలుచుకొంటూ ఆ రోజుకు వరాహస్వామి ఆలయంలో విశ్రమించాడు.

ఆ రోజుల్లో మహా భాగవతుడైన ఘనవిష్ణువనే వైష్ణవ యతి తిరుమలలో నివసించేవాడు. ద్వాదశి రాత్రి స్వామి యతికి కలలో కనిపించి తన భక్తుడైన అన్నమయ్య గుర్తులు చెప్పి ముద్రాధారణ చేయించవలసిందని శంఖ చక్ర ముద్రికలు యతికిచ్చాడు. స్వామివారి భక్తవాత్సల్యానికి ఆనంద పరవశుడైన యతి మరునాటి ఉదయం స్నానాదులు ముగించుకొని స్వామి సమర్పించిన శంఖ చక్ర ముద్రికలతో గుడి వాకిటకు చేరి అక్కడ భగవత్సంకీర్తనం చేస్తున్న బాలునిలో స్వామి చెప్పిన ఆనవాళ్ళ గమనించాడు. బాలుడు కూడా యతిలో వేంకటేశ్వరుని దర్శించి పాదాభివందనం చేశాడు. యతి బాలుని తీసికెళ్ళి స్వామి ఆదేశించినట్లు —

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 26.

. . . . . వేద మార్గాను సారముగ —
నాతని శంఖ చక్రాంకితుఁ జేసి
రీతిగాఁ బంచ సంస్కృతులు[1] గావించాడు.

నాటి నుండి అన్నమయ్య అన్నమాచార్యుడయ్యాడు.

1.4. తాళ్ళపాకలో అన్నమయ్య వివాహం: అన్నమయ్య తిరుమలలో వైష్ణవుడై స్వామి సన్నిధిలో కాలం గడుపుతున్నప్పుడు కొంత కాలానికి నారాయణసూరి, లక్కమాంబలు అన్నమయ్య కోసం పరితపిస్తూ వెతుక్కుంటూ బయలుదేరారు. చివరకు స్వామి అనుగ్రహంతో తిరుమల చేరి దేవాలయంలో, స్వామి ఎదుట కూర్చొని తన్మయుడై స్వామిపై సంకీర్తనలు ఆలపిస్తున్న అన్నమయ్యను చూసి తల్లి దండ్రులు పరవశించిపోయారు. భక్త పరాధీనుడైన వెంకటేశ్వరుడు తమ బిడ్డపై కురిపించిన అనుగ్రహానికి తన్మయులై తమ బిడ్డ కారణ జన్ముడని గ్రహించారు. బిడ్డపై ప్రేమ మమకారంతో అన్నమయ్యను తాళ్ళపాక రమ్మని తల్లి ప్రాధేయపడింది. సదా హరినామ స్మరణాసక్తుడైన అన్నమయ్య తల్లితో తాళ్ళపాక వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఆ రాత్రి అన్నమయ్యకు కలలో స్వామి ఆదేశం ఇచ్చాడు.

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట: 28

"పరచింతలుడిగి నాపైనె విశ్వస్త-
ధరుఁడవై యుండఁ శుభంబులిచ్చెదను
ననఘాత్మ నిరుఁ జెందుమని వరంబిచ్చి
జనని వాక్యము శ్రేయఁ జనదు కుమార
పోయి రమ్మనిన నప్పుడు మేలుకాంచి
యా యద్భుతముఁ గొనియాడి మ్రొక్కుచును
జననియుఁ దాను నిచ్చలుఁ దొంటి ప్రీతిఁ
గనుగొంచు నిజ నివాసముఁ బ్రవేశించె" [1]

స్వామి ఆదేశం ప్రకారం అన్నమయ్య తాళ్ళపాక చేరుకున్నాడు. తల్లిదండ్రులు అన్నమయ్యకు పెండ్లి ప్రయత్నాలు చేయసాగారు. అన్నమయ్య యౌవన దశలో వైరాగ్య గీతాలు పాడుతూ తిరిగే వైఖరి చూసి కన్యాదానం చెయ్యడానికి ఎవరూ ముందుకు రాలేదు. చివరకు స్వామి ఆదేశం వల్ల సందేహించిన వారే సంతోషంతో అన్నమయ్యకు తమ కన్యలను ఇవ్వడానికి అంగీకరించారు. అన్నమయ్య తిమ్మక్క, అక్కలమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహమాడి గృహస్థాశ్రమ ధర్మాన్ని నిర్వర్తిస్తూ భగవంతుని సేవలో నిమగ్నుడయ్యాడు.

15. క్షేత్ర సంచారం: ఆంధ్ర వాగ్గేయకారుల్లో అనేక దివ్య స్థలాలు

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 29

సందర్శించిన ఘనత తాళ్లపాక అన్నమయ్యదే. అన్నమయ్య స్వామి ఆదేశం ప్రకారం పదహారవ ఏట నుండి రోజుకొక్క సంకీర్తనకు తగ్గకుండా రచిస్తూ సంకీర్తన యజ్ఞాన్ని నిర్విఘ్నంగా నిర్వహించేవాడు." తమిళ దేశంలో ఆళ్వారులు నానా దివ్యక్షేత్రాలను సందర్శించి అక్కడి అధిష్ఠాన దేవతల గురించి పదాలల్లి గానం చేసినట్లే ఈ తెలుగు ఆళ్వారు అన్నమయ్య దక్షిణాపథంలోని వైష్ణవ క్షేత్రాలను సేవించి సంకీర్తనలు గానం చేశాడు. ఆంధ్ర దేశంలో కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు మొదలైన ప్రాంతాలలోని ఆలయాలను దర్శించి ఆ దేవతల గురించి గానం చేసినట్లు ఉపలబ్ధమైన సంకీర్తనల ద్వారా తెలుస్తుంది. అన్నమయ్య జీవిత సర్వస్వం వేంకటేశ్వరుడు. అతని సంకీర్తనలు వేంకటేశ్వర చరణాంకితాలు."[1] సంకీర్తన యజ్ఞాన్ని నిర్వహిస్తున్న అన్నమయ్య భగవత్తత్త్వాన్ని గుర్తించి వేదాంత రహస్యాలను తెలుసుకోవాలనే సంకల్పంతో సుప్రసిద్ధ నృసింహ క్షేత్రమైన అహోబలానికి బయలుదేరాడు. అహోబలం కర్నూలు జిల్లా ఆళ్లగడ్డకు సమీపంలో ఉంది. అక్కడ వెలసిన మూర్తి లక్ష్మీనరసింహస్వామి. అహోబలాన్ని 'ఓబులం' అని అక్కడి స్వామిని ఓబులేశుని స్థానికులు వ్యవహరిస్తారు. అహోబల నృసింహుడు తానే గురువై త్రిదండాలను, మంత్రాలను అహోబల మఠ స్థాపకుడైన ఆదివన్ శఠకోప యతికి అనుగ్రహించారనే విషయాన్ని తెలుసుకొన్న అన్నమయ్య శఠకోప యతి వద్దనే విశిష్టాద్వైత వేదాంతం అధ్యయనం చేశాడు.

1. [illegible] సంకీర్తనలు - సంపు-3. పీఠిక పుట; 22

౨. రాజాశ్రయం: అన్నమాచార్యులు మానవజాతి కళ్యాణం కోసం భగవద్భక్తి తత్త్వాన్ని సంకీర్తనల ద్వారా ప్రచారం చేశాడు. అతని సంకీర్తన పద్ధతి జగద్విఖ్యాతమై ప్రసిద్ధికెక్కింది. అతని హరిభక్తిని, సంకీర్తన రచనా శక్తిని, గాన శక్తిని చూసి ప్రజలాయనను తుంబురుడో, నారదుడో లేక ఈ రూపంలో వెలిగే గంధర్వుడో అని ఆశ్చర్యపడ్డారు. కడప మండలంలోని టంగుటూరును పరిపాలించే సాళువ నరసింగరాయలు అన్నమయ్య విఖ్యాతిని విని తన ఆస్థానానికి పిలిపించి సకల సమర్యాదలను కలుగజేసి, తరువాత తోడునీడగా అక్కడే ఉండమని ప్రార్థించి అన్నమయ్యకు పెనుగొండలో తన నగరు సమీపంలోనే ఒక నగరు నిర్మింప చేశాడు.

వైష్ణవ ధర్మవ్యాప్తికి రాజాశ్రయం ఉపకరిస్తుందనే అభిప్రాయంతో అన్నమయ్య కూడా అంగీకరించాడు. పెనుగొండలో తనకై నిర్మించిన నగరిలో ఉంటూ అన్నమయ్య సంకీర్తనల ద్వారా విశిష్టాద్వైత మతవ్యాప్తి చేయసాగాడు.

అన్నమయ్య పదాలు ప్రణయభక్తి, దాస్యభక్తి, వేంకటస్వామి వల్లభ గతి క్రీడా రహస్యాలతో కీర్తి పొందాయి. ఒకరోజు సాళ్వ నరసింగరాయలు అన్నమాచార్యుని తన కోరికకు ఒప్పించి వేంకటపతిపై మధుర పదాలను పాడి విని పులకించి సభాసదులతో ప్రార్థించగా అన్నమాచార్యుడు రాజు కోరికను మన్నించి -

చెలులార వేంకట గిరి నాయకుని -
కలికి గడగంటి గడు పల్లె నెలత
చెలువ మీగడ మరిచె తెల్లని ...

"వలపునె ప్రాణేశు నాటిన చూపు
నిలుపునె చెలియ కనాడిన సోదితంబు
తలపోయ గాయగదా"[1]

అనే శృంగార భక్తి సంభరిత పద్యాన్ని భావ బంధురంగా పాడి వినిపించాడు. అప్పుడే వేంకటేశ్వరుని కలిసి వచ్చిన అలమేల్మంగ ['అలర్ మేల్ మంగై' అనే ద్రావిడ శబ్దానికి 'పూవు మీద నిలచిన పదహారేండ్ల యువతి' అని వ్యుత్పత్తి]ను చెలికత్తెలు పరిహాసాలాడే విధానం అన్నమయ్య ఈ పదంలో హృదయంగమంగా వర్ణించాడు. ఆ పాట విని రాజు, సభలోని వారు తన్మయులయ్యారు. సాళ్వ నరసింగ రాయలు ఆ పాటలోని కవిత గాని, శృంగార భావం గాని కాళిదాసాది మహాకవుల కావ్యాలలో సైతం కనిపించవని పొగడి అన్నమాచార్యుని కాంచనాంబరాలతో ఘనంగా సత్కరించి, తన మీద కూడా అలాంటి పాట ఒకటి వ్రాయమని కోరాడు. అన్నమయ్య వెంటనే 'హరిహరీ!' అని చెవులు మూసుకొని —

"హరి ముకుందుని గొనియాడు నా జిహ్వ
నరుల గొనియాడంగ నేర దింకను"[2]

అని రాజును తిరస్కరించి సభనుండి నిష్క్రమించాడు. నరసింగరాయలు ఈ ధిక్కారాన్ని సహించలేక భటులచే అన్నమాచార్యుని బంధింపజేసి అతనికి

1. అన్నమాచార్య చరిత్ర, పుట: 26
2. అన్నమాచార్య చరిత్ర, పుట: 27

మూరు రాయరగండ సంకెల వేయించి చెరసాలలో బంధించాడు. అప్పుడు అన్నమయ్య —

"సంకెల విడువేళఁ జంపెడు వేళ —
సంకిలి బాధలు నాగెడు వేళ
నదలగ నేననిశ్శేషగుణ నామమే
విదళింప గతిగాని వేరొండు లేదు
వనమాలి యతఁడె నా వగపెల్ల నడుప"[1]

అని ఆర్తత్రాణ పరాయణుడైన శ్రీ వేంకటేశ్వరుని ప్రార్థించగా సంకెళ్ళు ఊడి పోయాయి. ఈ వార్త విన్న రాయలు మిత్రత్వాన్ని మరచి మళ్ళీ తన సమక్షంలో సంకెల వేయించాడు. [illegible] తిరిగి ఆకీర్తనతో స్వామిని వేడగా శృంఖలాలు ఊడిపోయాయి. ఈ వార్తకు సాళ్వ నరసింగ రాయలు భయభ్రాంతుడై తన తప్పును తెలుసుకొని అన్నమాచార్యుని అవతార పురుషునిగా [illegible] అతని చరణాబ్జాలకు సాగిల మ్రొక్కి —

"అపరాధి నపరాధి నన్నమాచార్య
కృపఁ జూడుమనుచు నీ కృపకు నేర్చు"[2]

అంటూ వేడుకొని పట్టపు మహిషితో కలిసి [illegible] పాదాలు పళ్ళెంలో కడిగి

---

1. 'అన్నమయ్య చరిత్రము' పుట: 38
2. అన్న[illegible] [illegible] పుట: 37

కాచ మర్యాదలతో ఆదరించాడు. అన్నమయ్య రాజును క్షమించి భగవద్భక్తులను ఇంకెప్పుడూ అవమానించవద్దని, కృత యుగంలో ధ్యానం వల్ల, త్రేతా యుగంలో యజ్ఞ యాగాదుల వల్ల, ద్వాపర యుగంలో అర్చనాదుల వల్ల, కలియుగంలో హరి సంకీర్తనల వల్లను జీవుడు ముక్తి పొందుతాడని రాజుకు ఉపదేశించి, రాజ ప్రాసాదం విడిచి తిరుమల క్షేత్రానికి చేరుకున్నాడు.

1.7. అన్నమయ్య-పురందరదాసు : చిన్నన్న ద్విపద ఆధారంగా మనకు తెలుస్తున్న మరొక ప్రధాన ఘట్టం అన్నమయ్య పురందరదాసుల కలయిక. అన్నమయ్య తిరుమలలో ఉన్నప్పుడే కర్ణాటక సంగీత పితామహుడుగా పేరుపొందిన పురందరదాసు అన్నమయ్య మహామహిమాన్విత కవితాశక్తిని, భక్తి తత్పరతను విని అన్నమయ్యను దర్శించడానికి తిరుమలకు వచ్చాడు. అన్నమయ్యకు సమకాలికుడు, వయస్సులో చిన్నవాడైన పురందరదాసు శ్రీవ్యాస తీర్థులవారి శిష్యుడని ప్రతీతి. అన్నమయ్య మూర్తీభవించిన స్వామిగా రాగ కూర్పుని తంబుర మీటుతూ పదం పాడుతున్నాడు. పురందరదాసు ఆ సన్నివేశం చూస్తూ పరవశించి అప్రయత్నంగా ఒకాంటిపాట పాడసాగాడు. అన్నమయ్యను దర్శించి సాక్షాత్తు వేంకటేశ్వరునిగా స్తుతించాడు. అన్నమయ్య పురందరదాసుని కౌగిలించుకొని నీవు సంకీర్తనాచార్యకోవకు చెందినవాడివని తెలుసుకొన్న శిష్యసామి ఓరి, విఠలుని అవతారమని కీర్తించాడు.

18. [illegible] మహిమలు: అన్నమయ్య శ్రీనివాసుని పరమ పవిత్రంగా స్తుతించిన ప్రభావం చేత అతని మాటలు మంత్రాల్లా భాసించేవి. ఒకనాడు చూడటానికి కెంపైన మామిడి పండ్లను స్వామికి నైవేద్యంగా సమర్పించిన తర్వాత తాను తిని చూడగా పుల్లగా ఉన్నాయి. అప్పుడు [illegible] ఆవేదనతో—

" అమృతంబు తో బుట్టు నగు పద్మ మోవి—
నమృతాలు గనివోవ నాయు వెన్నలికి—"[1]

చక్కెరమోవి స్వామికి చేదు ప్రాయపు కాయలు తెలియక సమర్పించినందుకు బాధపడి, వెంటనే ఆ చేదుమామిడి చెట్టును తాకి 'దీని పుల్లని దుర్గుణం పోయి తియ్యని పండ్లు అగుగాక' అని వేంకటేశ్వరుని ప్రార్థించగా వెంటనే ఆ మామిడి పండ్లు తియ్యని పండ్లయ్యాయి. అలాగే ఒకసారి ఒక పేద బ్రాహ్మణుడు తన వివాహానికి ధన సహాయం చెయ్యమని అన్నమయ్యను అర్థించాడు. అన్నమయ్య 'అవధాను వాక్కువల్ల ఒక రాజు ఆ బ్రాహ్మణుని వివాహానికి ధనం సమకూరుస్తాడు. ఇలా అన్నమయ్య మహిమలు తెలుసుకొన్న ప్రజలు [illegible] వెంటబడి, చుట్టుముట్టి తమ కోర్కెలు తీర్చమని ప్రార్థించేవారు.

19. [illegible] తాళ్ళపాక వంశ[illegible] [illegible]డైన అన్నమయ్య సతీమణి, పుత్ర పౌత్రాదులు కూడా కవులుగా, సంకీర్తనా

1. అన్నమాచార్య [illegible] పుట: 43

చార్యులుగా ఆంధ్ర సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. అన్నమయ్య మొదలుకొని ఐదు తరాల వరకు అంటే ఒకటిన్నర శతాబ్ది కాలం అవిచ్ఛిన్నంగా వివిధ ప్రక్రియల్లో అనేక గ్రంథాలను రచించి తెలుగుభాషా సాహిత్యాలకు ఎనలేని సేవ చేశారు తాళ్ళపాక కవులు.

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరుని ముద్రాంకితంగా ముప్పై రెండు వేల శృంగార అధ్యాత్మ సంకీర్తనల్ని, ద్విపద రామాయణం, సంస్కృత సంకీర్తన లక్షణం, సంస్కృత వేంకటాద్రి మాహాత్మ్యం, శృంగార మంజరి, పన్నెండు శతకాలు, వివిధ భాషల్లో ప్రబంధాలు రచించాడు. వీటిలో మనకు లభించినవి ఒక శతకం, పన్నాలుగు వేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు.

పదకొండు శతకాలు, ద్విపద రామాయణం, వేంకటాద్రి మాహాత్మ్యం, సంకీర్తన లక్షణం [illegible].

తాళ్ళపాక తిమ్మక్క: ఈమె అన్నమయ్య మొదటి భార్య. తాళ్ళపాక తిమ్మక్క నరసింగన్నకు తల్లి. ఈమె అసలు పేరు తిరుమలాంబ. [illegible] తిమ్మక్కగా ప్రసిద్ధి. ఈమె సుభద్రా కల్యాణమనే మంజరి ద్విపద కావ్యాన్ని రచించింది. ఈ కావ్యం 1947 వ సం॥లో [illegible] తిరుమల దేవస్థానం వారు ప్రకటించడం జరిగింది.

తాళ్ళపాక పెద తిరుమలయ్య: పదకవితా పితామహుడైన అన్నమాచార్యుల [illegible] అక్కమ్మకు కలిగిన సుపుత్రుడే పెదతిరుమలయ్య. ఈ కవి

రామాయణ కర్త వీరేనని పరిశోధకుల అభిప్రాయం. సర్వలక్షణ లక్షితమైన కవిత్వ గుణాగుణాల గల విశిష్ట వైష్ణవ గ్రంథ గనవచ్చు బాగా. ఇతని కవిత్వం

'మిన్నంది మొగసి నాటిగ

గన్న కవిత్వంబు పద్య గద్య శ్రేణిన్' అని తెనాలి రామకృష్ణునిచే పొగడ్త కెక్కినది. కానీ ఇతని రచనలు లభించలేదు.

తాళ్ళపాక పెద తిరుమలయ్య: ఇతడు అన్నమయ్య రెండవ కుమారుడు తాళ్ళపాక పెద తిరుమలాచార్యుడు. శ్రీ మద్వైదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, శ్రీ రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కిక కేసరి, శరణాగత వజ్రపంజర ఇత్యాది బిరుదాంకితుడు. 'మద్యగ పెద తిరుమలయ్య పదములు తెలుగున్' అని తెనాలి రామకృష్ణునిచే ప్రఖ్యాతికెక్కిన కవి ఇతడు. ఇతని కృతులు - వేంకటేశ్వర వచనాలు, శృంగార దండకం, చక్రవాళ మంజరి, శృంగార వృత్త శతకం, వేంకటేశ్వరోదాహరణం, నీతి సీస శతకం, సుదర్శన రగడ, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతస్తవం, భగవద్గీతానువాదం, రేఫ ఱకార నిర్ణయమనే లక్షణ గ్రంథం శృంగార అధ్యాత్మ సంకీర్తనలు లభ్యమైనవి ప్రకటింపబడ్డాయి. ద్విపద హరివంశం, సంకీర్తన లక్షణ వ్యాఖ్య అలభ్యాలు.

తాళ్ళపాక చిన తిరుమలాచార్యుడు: ఇతడు పెద తిరుమలాచార్యుని పెద్ద కుమారుడు. అష్టభాషా చక్రవర్తి బిరుదాంకితుడు. ఇతని కృతులు -

శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు, అష్టభాషా దండకం, తెలుగు సంకీర్తన లక్షణం. ఇవన్నీ ప్రకటింపబడ్డాయి.

తాళ్ళపాక అన్నయ్య: పెద తిరుమలాచార్యుని రెండవ కుమారుడు తాళ్ళపాక అన్నయ్య. 'ఈతఁడన్ని విద్యలందు నేరుపరియున్నట్టి యన్నయార్యుని [illegible] [illegible]' డని కీర్తి పొందాడు.

తాళ్ళపాక పెద తిరువేంగళనాథుడు: ఇతడు సంగీత శాస్త్ర విద్యాధికుడు. ఇతడు స్వామి సన్నిధిలో కీర్తనలు పాడుతుంటే స్వామి ఆడుతుండేవాడట. రేవణూరి వేంకటాచార్యుడు శకుంతలా పరిణయంలో 'విశేషించియు నత్తిరు వేంగళనాథుండు సంకీర్తనంబులు పాడిన వాడు వాడంగె' నని ప్రస్తావించాడు.

తాళ్ళపాక చిన తిరువేంగళనాథుడు (చిన్నన్న): పెద తిరుమలయ్య నాల్గవ కుమారుడు తాళ్ళపాక చిన్నన్న. 'చిన్నన్న ద్విపద కెఱుగును' అని తెనాలి రామకృష్ణునిచే ప్రశంసింపబడిన కవి చిన్నన్న. ఇతని కృతులు — ఉషాపరిణయం, అష్టమహిషీ కళ్యాణం, పరమయోగి విలాసం, అన్నమాచార్య చరిత్ర మొదలైనవి. మొదటి రెండు కావ్యాలు [illegible] కావు. పరమయోగి విలాసం సుప్రసిద్ధమైన వైష్ణవ [illegible]. అన్నమాచార్య చరిత్ర [illegible] కావ్యం. ఇవన్నీ ద్విపద కావ్యాలే. ఇవి కూడా ప్రకటింపబడ్డాయి.

కోనేటి తిరువెంగళనాథుడు: ఇతడు పెద తిరుమలాచార్యుని చిన్న కుమారుడు. శ్రీ వైష్ణవాచార్యుడని, వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యుడని పేరుపొందాడు.

తాళ్ళపాక తిరువేంకటాచార్యుడు (తిరువేంగళప్ప): ఇతడు చిన తిరుమలాచార్యుని కుమారుడు. ఇతని కృతులలో [illegible] ప్రకటింపబడింది. అమరుకానికి తెలుగు వ్యాఖ్య అయిన బాల ప్రబోధిక, మమ్మటుని కావ్య ప్రకాశికకు వ్యాఖ్య అయిన సుధానిధి ప్రకటింపబడలేదు.

[illegible] వేంకటాచార్యుడు: ఇతడు అన్నమాచార్యుని [illegible]. తిరుమల [illegible] తిరుమల కొండయార్యుల కుమారుడు. ఇతని కృతులు - శకుంతలా పరిణయం, శ్రీపాద రేణు మాహాత్మ్యం మొదలైనవి.

క్రీ.శ. 15వ శతాబ్దంలో శ్రీ వేంకటేశ్వరాంకితంగా ముప్పై రెండు వేల పదాలను [illegible] తర సంకీర్తన [illegible] కృషిచేసి వైష్ణవ మతాన్ని పునరుజ్జీవింప చేసిన చరితార్థుడు అన్నమయ్య. క్రీ.శ. 1503 దుందుభినామ సంవత్సరం ఫాల్గుణ బహుళ ద్వాదశి రోజు అన్నమయ్య శ్రీనివాసునిలో ఐక్యమయ్యాడు. శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడైన అన్నమయ్య [illegible] ఒక్కొక్క పదం ఒక్కొక్క ప్రు[illegible].

భగవంతుని నామరూపగుణ లీలల్ని సంకీర్తన సాహిత్యంగా పొందుపరచి ఆచంద్రతారార్కం తరిగిపోని కీర్తి పొందిన అన్నమయ్య జీవిత చరిత్ర తరువాతి వాగ్గేయకారులకు, భక్తి గాయకులకు అందరికీ మార్గదర్శకమని చెప్పవచ్చు.

తెలుగు పుస్తక ప్రచురణ

ప్రారంభ దశలు

సామెతలు ప్రత్యేకతలు -
స్వరూపస్వభావాలు

జానపద విజ్ఞానం సంస్కృతిలో ఒక భాగం. జానపద సాహిత్యం జానపద విజ్ఞానంలో ఒక భాగం. అలాగే మౌఖిక జానపద విజ్ఞానంలో సామెతలు ఒక ముఖ్యమైన భాగం. [illegible]మెతలకు, జన వాఙ్మయంలో ప్రచారం ఎక్కువగా ఉండడం వల్ల సామెతను గురించి [illegible]నికే [illegible] అనే చిన్న చూపు ఉంటుంది. కాని ఒక్కొక్క సామెతలో [illegible] వెనుక ఒక సంపూర్ణ జీవిత [illegible]మే దాగి ఉండవచ్చు. [illegible] తరాల అనుభవాలు, అనుభూతులు మనం సామెతల్లో చూడవచ్చు. సామెత చిన్నదైనా అమిత శక్తి ఉండటం వల్ల అనే సామెతను బట్టి సామెత ప్రాధాన్యం [illegible].

కం. [illegible] మాటల సామెత

[illegible]గా గాని చెప్పరు తెలుగువారు.

బొంద్లై దూరాన్ని పీడులు

విండై మతి కాలిపేంచు విబుధుల మతికిన్ [1]

మొల్ల రామాయణంలోని పై పద్యం సామెత ప్రాశస్త్యాన్ని వివరిస్తుంది. సామెతను పోలిక చెప్పడానికి ఉపయోగించే వాక్యములు చెప్పవచ్చు. 'సామ్య' శబ్దానికి సామ్యత అను అర్థంలో ఏర్పడి 'సామెత'గా మారి ప్రచారంలో ఉందని డా. చిలుకూరి నారాయణరావుగారి అభిప్రాయం.[2] సామెత అనే పదం 15వ శతాబ్దం లోని వరాహపురాణంలో మొదట ప్రయోగింపబడింది.

సామెతను ఇంగ్లీషులో 'proverb' అంటారు.

'A Genera Common saying' అని దీని అర్థం. హిందీ భాషలో కహావత్ అని సంస్కృతంలో సుభాషితం, సూక్తి, లోకోక్తి అని కన్నడంలో గాదె [గాథా శబ్ద భవం] లేక నాణ్ణుడి [నానుడి] అని తమిళులు పళమొళి [పాతమాట] అని మలయాళీలు పళంచొల్ అని అంటారు.

2.1. నిర్వచనం : దేశ విదేశీ సాహిత్యవేత్తలు, సామెతల సంగ్రహకారులు సామెతలను అనేక విధాలుగా నిర్వచించారు. ముందుగా కొందరు పాశ్చాత్యుల నిర్వచనాలు —

1. మొల్ల రామాయణం — పీఠిక ; పుట: 6
2. తెలుగు విజ్ఞాన సర్వస్వం ; పుట. 64

"A proverb is a remnant of old philosophy. preserves amidst countless destructions by reason of its brevity and fitness for use" – Aristotle[1]

"proverbs are short and witty traditional expressions that arise as part of everyday discourse as well as in the more highly structured situations of education and judicial proceedings"[2] – Roger D. Abrahams

"Short sentences drawn from long experience"[3]

— ఇటలీ రచయిత సెర్వాంటెస్.

"Edged tools of speech"[4] — Bacon

"The wisdom of many and wit of one"[5]

— Lord Russel

తెలుగు నిర్వచనాలు —.

---

1. 'తెలుగు సామెతలు – జనజీవనం' పుట: 1
2. ఆంధ్రుల జానపద విజ్ఞానం పుట: 172
3. తెలుగు సారస్వత సమాఖ్య – స్వాధీన్ ప్రత్యేక సంచిక అక్టోబరు, 1981
   'తెలుగు సామెతలు' [వ్యాసం] పుట: 18
4. పై గ్రంథమే
5. పై గ్రంథమే

'సామెత అనగా జనవ్యవహార క్షుణ్ణమైన ఉక్తి'[1]

— నాగసూరి నారాయణ

'సామెతలనగా తరతరముల నొకజాతి జన సామాన్యము జీవితం [illegible] నిగ్గుదేలిన జ్ఞాన నిధుల [illegible] మంత్రములు. [illegible] గమనాల నవనీత [illegible], భావ వైశద్యము, సమర్థ [illegible] స్ఫూర్తి, [illegible]మైన [illegible] పొందిక వీని సొత్తు'[2]

— డా॥ యస్వీ. జోగారావు.

'ఒక పండితార్థాన్ని కొద్ది మాటల్లో చెబుతుంది సామెత'
సామెతలు జాతి యొక్క అనుభూతి పారమ్యాన్ని ప్రతిబింబిస్తూ మహాశాస్త్రముల యొక్క సూత్రముల వలె నిగూఢ రమణీయ వ్యాఖ్యా పేశలత్వాన్ని వాంఛిస్తూ ఉండే ఒక విలక్షణమైన సాహిత్య ప్రక్రియ'[3]

— విశ్వనాథ సత్యనారాయణ.

---

1. తెలుగు సారస్వత సమాఖ్య - మ్యాడిల్ ప్రత్యేక సంచిక అక్టోబరు, 1981
   'తెలుగు సామెతలు' [వ్యాసం] పుట: 18
2. 'ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర' పుట: 368
3. 'తెలుగు సామెతలు' కవకూర్పు. పుట: 31-33

"సంక్షిప్తమైన వివేకయుతమైన, తీక్ష్ణమైన సాంప్రదాయికమైన ప్రాచుర్యం కలిగిన అనుభవం పునాదిగా ఉండే అభివ్యక్తి సామెత" [1]

— డా॥ ఆర్వీయస్. సుందరం.

"సామాజికమైన తరతరాల అనుభవాన్ని ఇముడ్చుకొని సామ్యత, ప్రభావోత్పాదకత, ధ్వని ప్రాధాన్యత, ప్రజాప్రాచుర్యం, శ్రావ్యత కలిగి సంభాషణా యోగ్యమైన సంక్షిప్త వాక్యం" [2]

— డా॥ పి. నరసింహారెడ్డి.

"పూర్వులు తమ అనుభవములను సూత్రప్రాయముగా చెప్పుచూ వచ్చినవే సామెతలైనవి. క్రమముగా కొన్ని నీతులు, కథలు, బోధనలు కూడ సామెతలుగా నిల్చియున్నవి." [3]

— శ్రీ నేదునూరి గంగాధరం.

ఆంధ్ర, ఆంగ్ల భాషా సాహిత్య వేత్తలే కాక కొందరు హిందీ సాహిత్య వేత్తలు కూడ సామెతను నిర్వచించారు.

---

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం: పుట; 174
2. 'తెలుగు సామెతలు' [వ్యాసం] పుట; 18
3. 'తెలుగు సామెతలు' [వ్యాసం] పుట; 18

"సామెతలు మానవుని తీక్షణమైన జ్ఞానము యొక్క సూక్ష్మ రూపములు. ఇవి మానవుని బుద్ధికుశలత మరియు అనుభవమనెడి జ్యోతులను ప్రసరింపజేయు ఘనీభూతమైన జ్ఞాన గర్భములు"[1]

— డా॥ వాసుదేవశరణ్ అగ్రవాల్

"తన మాట యొక్క ప్రభావమున్నకై మరియొకనికి శిక్షణనిచ్చుటకు గాని, లేక సచేతనునిగా చేయు నుద్దేశమునగాని మాటను అప్రత్యక్షముగా వ్యంగ్య భూయిష్ఠముగా చెప్పు వాక్యము సామెత, కాని యీ వాక్యము స్వతంత్రార్థ పూరితముగను, సర్వజన ప్రచలితముగను, సంక్షిప్తముగను నుండవలయును"[2]

— కన్హయ్యాలాల్ సహాల్

"సామెతలు మానవీయజ్ఞానము యొక్క విశిష్ట గర్భములు"[3]

— డా॥ సత్యేంద్ర

---

1. ప్రవంతి — ఏప్రిల్ 1964,
   'సామెతలు — నిర్వచనము' [వ్యాసం] పుట: 29
2. ప్రవంతి — ఏప్రిల్ 1964,
   'సామెతలు — నిర్వచనము' [వ్యాసం] పుట: 29
3. ప్రవంతి — ఏప్రిల్ 1964,
   'సామెతలు — నిర్వచనము' [వ్యాసం] పుట: 29

"సామెతలు నాగరికతానుగత ప్రపంచక జ్ఞాన గర్భములు."[1]

— శ్రీ కృష్ణదేవరాయ ఉపాధ్యాయ

"తన మాటకు ప్రమాణ రూపముగా వాడబడు హృదయమున సూటిగా నాటుకొను తీక్ష్ణ ఉక్తియే సామెత."[2]

— శ్రీ యజ్ఞదత్త శర్మ

2.2. పుట్టు పూర్వోత్తరాలు: సామెతల పుట్టుకకు ప్రజల జీవితానుభవమే ప్రధాన కారణం. "మౌలికమైన ప్రతిభ, కల్పనాశక్తి, అన్వేషణాసక్తి ఉండిన ఆది ప్రాచీన మానవుడే సామెతలను సృష్టించగలిగాడనడంలో సందేహం లేదు."[3] అయితే అవి ఎంత ప్రాచీనమైనవో ఇదమిత్థంగా చెప్పడం మాత్రం సాధ్యం కాదు. కథలు, కథాగేయాలు, గద్య కథనాలు, పద్య కథనాలు మొదలైనవి స్వరూపంలో నిడివి కలిగి ఉండడం వల్ల వాటిలో చారిత్రకాంశాలు కొంతవరకు దొరికే అవకాశం ఉంటుంది. కాని సామెత జానపద సాహిత్య రూపాలన్నిటికంటె చిన్నది కావడం వల్ల దానిలో చారిత్రకాంశాలు దొరకడం దుర్లభం.

1. స్రవంతి — ఏప్రిల్ 1964,
'సామెతలు — నిర్వచనము' [వ్యాసం] పుట: 29
2. స్రవంతి — ఏప్రిల్ 1964.

గ్రంథస్థమైన సామెతల పుట్టుకను కవికాలాదులతో నిర్ణయించ వచ్చును. మౌఖిక ప్రచారంలో నశించిపోయిన సామెతల జాడలను తెలుసుకోవడానికి ఇతర భాషలలోని సామెతల్లో కనిపించే పోలికలు కొంతవరకు ఉపయోగపడతాయి.

"మానవ జీవితంలో ఎదురయ్యే ఒక సన్నివేశాన్నో, సంఘటననో, వ్యాఖ్యానించడానికో, విమర్శించడానికో, బలపరచడానికో, నిరసించడానికో, నిదర్శనంగా, దృష్టాంత పూర్వకంగానో ఒక భావాన్ని కుదిక గల మాటలతో సూత్రీకరణ పద్ధతిలో వాక్యంగా విన్యసించజేయడమే సామెత పుట్టుక" 'సామెతలు - పుట్టు పూర్వోత్తరాలు' అనే వ్యాసంలో అక్కిరాజు రమాపతిరావుగారన్నారు.[1]

"సామెతలు ప్రజల దీర్ఘానుభవం నుంచి, పురాణ చారిత్రక సన్నివేశాల నుంచి, జానపద కథలు - గేయాల నుంచి, వివిధ సన్నివేశాల నుంచి, పరిభాషా సామెతల నుంచి పుట్టి ఉండవచ్చు. సామెతలు తక్కిన జానపద సాహిత్య శాఖల వలె అజ్ఞాత కర్తృకాలు"[2] 'తెలుగు సామెతలు' అనే వ్యాసంలో డా॥ పి. నరసింహారెడ్డి గారన్నారు.

---

1. 'అభినందన' [తూమాటి దొణప్ప షష్టిపూర్తి సంచిక], పుట: 371
2. 'తెలుగు సారస్వత సమాఖ్య - న్యూఢిల్లీ ప్రత్యేక సంచిక
'తెలుగు సామెతలు' [వ్యాసం] పుట: 19

1. అనుభవాలు
2. పురాణ, చారిత్రక సన్నివేశాల నుంచి
3. జానపద కథలు – గేయాల నుంచి
4. వివిధ సన్నివేశాల నుంచి
5. పరభాషా సామెతల నుంచి

2.2.1. <u>అనుభవాలు</u>: సామెతలు ప్రజల జీవితానుభవాల నుండి అనువుగా ఉద్భవిస్తాయి. కాబట్టి సామెతకు జన్మనిచ్చినది అనుభవమే.

'పెద్దల మాట సద్దిమూట' అనే సామెత ఆ అనుభవాల బడి నుండి వచ్చినదే. 'అప్పు చేసి పప్పు కూడు' 'ఏ పాటు తప్పిన సాపాటు తప్పదు' 'పొంగిన పాలు పొయ్యిపాలు' 'పైసాలో పరమాత్ముడున్నాడు' వంటివి నిత్యానుభవాలే. 'అడుసు త్రొక్కనేల! కాలు కడుగనేల!' 'కలిమి లేములు కావడి కుండలు' 'చిన్న మిరపకు కారం హెచ్చు' 'నిజము నిలకడ మీద తెలుస్తుంది' 'పుణ్యం కొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డ' 'ఏనుగు తినే వానికి పేనుగులు పండాకూడు' ఈ సామెతలన్నీ అనుభవం నుండి వెలువడినవే.

2.2.2. పురాణ, చారిత్రక సన్నివేశాల నుంచి: పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రక సన్నివేశాలు కూడా సామెతలు పుట్టుకకు కారణమవుతాయి. ఉదా:- 'కట్టె, కొట్టె, తెచ్చె' అనేది రామాయణ కథను సూచించే సామెత. అలాగే,

'రామాయణమంతా విని రాముడికి సీతేం కావాలని అడిగినట్లు' 'రామాయణంలో పిడకల వేట', 'రామాయణం రంకు, భారతం బొంకు', 'వింటే భారతం వినాలి, తింటే గారెలే తినాలి' వంటి సామెతలు రామాయణ, భాగవతాల నుండి వచ్చినవి.

కొన్ని సామెతలను చారిత్రకాంశాన్ని బట్టి గుర్తించవచ్చు. సామెతలోని చారిత్రకాంశాన్ని బట్టి సామెత పుట్టుకను నిర్ణయించడానికి వీలవుతుంది. ఉదా: 'అశోకుని రాజ్యంలో పసుపైతే మాత్రమేమి?' ఈ సామెత చారిత్రక పురుషుడైన అశోకుని రాజ్య సుభిక్షాన్ని తెలుపుతుంది. 'అక్కన్న మాదన్న గారి అందలమెక్కితే, సాటికి సరసప్ప చెరువు కట్ట ఎక్కినాడట' అక్కన్న మాదన్నలు కంచెర్ల గోపన్నకు మేనమామలైన చారిత్రక పురుషులు. వీరు గోల్కొండ నవాబు తానీషా చక్రవర్తి కొలువులో మంత్రులుగా ఉండేవారు. కనుక ఈ సామెత తానీషా కాలం నాటిదని చెప్పవచ్చు. 'భోజుని వంటి రాజుంటే కాళిదాసు వంటి కవి ఉండనే ఉంటాడు' ఇది చారిత్రక పురుషుడైన భోజరాజు గొప్పదనాన్ని చాటే సామెత.

'మంగలి కొండోజి మేలు మంత్రుల కంటెన్'[1] ఇది చారిత్రక సామెత. ఈ కొండోజి శ్రీకృష్ణదేవరాయలకు క్షురకర్మ చేసే మంగలి. చల్లగా పనిచేసి రాయల మెప్పుపొంది ఆయన దండయాత్రలలో కూడ వెంట ఉండేవాడు.

1. 'తెలుగు సామెతలు, రవకూర్పు' పుట. 457.

రాయల ఆదరాభిమానాలకు పాత్రుడైన కొండోజి తనమాట చెల్లుబడితో దొరకి చెప్పి చాలా మందికి సాయం చేయించేవాడు. ఇతనికి రాయలిచ్చిన మాన్యాలు నెల్లూరు మండలంలో గూడూరు, ఉదయగిరి తాలూకాల్లో ఉన్నట్లు శాసనాధారాలున్నాయి.

'కాశికి పోయినవాడు, కాటికి పోయినవాడు ఒకటే' [పూర్వం] ఇది ప్రయాణ సౌకర్యాలు లేని కాలంలో వచ్చిన సామెత.

'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' ఈ సామెత నన్నయ సొంతగా కల్పించి భారతంలో ప్రయోగించినది. ఇవన్నీ ఒక ఎత్తు, వేమన పద్యాలే ఒక ఎత్తు. ప్రజాకవి వేమన పద్యాల్లోని మూడవ పాదాలన్నీ చాలావరకు సామెతలే. వాటిల్లో కొన్ని వేమన సొంతగా కల్పించినవి. మరికొన్ని వేమన కాలం నాటివిగాని, అంతకు ముందు కాలం నాటివిగాని అయి ఉంటాయి. అదే విధంగా పద కవితా పితామహుడైన తాళ్ళపాక అన్నమాచార్యులు కూడా తన శృంగార అధ్యాత్మ సంకీర్తనల్లో ఆనాటి సామెతలతోపాటు మరికొన్ని సామెతలను తాను కల్పించి ప్రజలకు జ్ఞానబోధ చెయ్యడానికి ప్రయోగించాడు. ఉదా:

'ఎద్దు దన్నినని గుఱ్ఱము, చాటున కేగి నట్టి చందము'
'ఏటి వంకలు దిద్ద వశమా' 'కలగన్న చోటికి గంప యెత్తిన యట్లు'
'కొక్కెరలు హంసల బోలీనా' 'ప్రాత వెళ్ల తుంగ తలకెక్కినట్లు'
'కూడు లేక యాకటికి కూర దిన్నట్లు' వంటి అనేక సామెతలు అన్నమయ్య సంకీర్తన సాహిత్యంలో అడుగడుగునా కనిపిస్తాయి.

2.2.3. జానపద కథలు-గేయాల నుంచి: శిష్ట దేశి కథల రచనల్లో దాగని సామెతలు జానపదుల మౌఖిక సాహిత్యంలో అసంఖ్యాకంగా కనిపిస్తాయనడంలో సందేహం లేదు. గేయాలలో కథాగేయాలలో, గద్య కథనాలలో చాలా దొరుకుతాయి. ప్రత్యేకించి కొన్ని సామెతలకు కథలే ఉన్నాయి.

ఉదా: 'అవ్వ కోడి కుంపటి లేకుంటే తెల్లవారదా ఊరికి నిప్పు దొరకదా?'[1]

ఒక ఊళ్ళో ఒక ముసలమ్మకు ఒక కోడిపుంజు ఉండేది. అది ప్రతి తెల్లవారుజామున కూసి అందరిని మేల్కొలిపేది. ఆ తర్వాత ఊళ్ళోని ఆడవాళ్ళంతా వచ్చి రాత్రంతా చలి కాచుకొంటున్న ముసలమ్మ కుంపటి నుండి నిప్పు తీసికొనిపోయి, ఇంటింట పొయ్యి రాజేసుకొనేవారు. ఒకనాడు ఆమె ఊరిమీద అలిగి తన కోడిని చంకబెట్టుకొని కుంపటిని ఎత్తుకొని అడవికి పోయింది. దీనితో ఆ ఊరిలో తెల్లవారదని నిప్పు దొరకదని అనుకొన్న ముసలమ్మ భంగపడి తిరిగి ఊరు చేరింది. ఇది ఈ సామెత పుట్టుకకు సంబంధించిన కథ.

కథను బట్టి వచ్చిన మరొక సామెత.

'మంచి చేసిన ముంగికి ముప్పు వచ్చినట్లు'[2]

బిడ్డ దగ్గరకు పాము వచ్చినప్పుడు ముంగిస దానిని చంపి బిడ్డను

1. 'తెలుగు సామెతలు' 3వ కూర్పు పుట: 81
2. 'తెలుగు సామెతలు' 3వ కూర్పు పుట: 459

కాపాడింది. తండ్రివచ్చి ముంగిస మూతి నెత్తురు మరకలు చూసి, తన బిడ్డను చంపిందని ముంగిసే చంపివేసాడు.

'అటునుండి నరుక్కు రమ్మన్నారు' అనే సామెతను అమరసింహునికి సంబంధించినదిగా చెబుతారు. అమరుడు బౌద్ధుడు. చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలంలో వైదికము సంస్కృతము పునర్వికాసాన్ని పొందినప్పుడు బౌద్ధులను హింసించి చంపేవారట. ఒకసారి కొందరిని బారుగా నిలబెట్టి తలలు నరకబోగా మొదట ఉన్న అమరుడు అటునుండి నరుక్కు రమ్మని కోరి అలా నరుక్కుంటూ వచ్చేలోపల అమరకోశం మొత్తం చెప్పాడట.[1] అంతేకాక ఇంతమందిని నరికినప్పుడు ఏ క్షణాన్నైనా కనికరం కలిగి వదలిపెట్టకపోతారా అనే ఆశతో ఆ మాట అన్నట్లు కూడా కథ ఉంది.

కొన్ని సామెతలు జానపద గేయాల నుండి ఉద్భవించాయి.

'అత్తలేని కోడలుత్తమురాలు, కోడలు లేనత్త గుణవంతురాలు' అనే ప్రసిద్ధమైన రోకటి పాట సామెతగా స్థిరపడిపోయింది.

'కడవంత గుమ్మడి కత్తి పీటకు లోకువ' [గాంధారి కథ]

'తెడ్డుడిగి వచ్చుడే కొయ్యుడిగినట్టు' [కాటమరాజు కథ]

'ముంజేయి కంకణమరయుటకున్నిట ముకురము కావలెనా' [దేసింగురాజు కథ]

'పాసిన కూట్లో కలిపోసితే పదనుకు వస్తుందా' [బొబ్బిలి కథ]

---

1. 'తెలుగు సామెతలు' 3వ కూర్పు పుట: 52

'తను గట్టుటకు త్రాళ్ళు తాదెచ్చుకొన్నట్లు' [నలచరిత్ర]

'కొండలు గుండ్లు కొన్నాళ్ళకైన కోనలు పడుచునుండి' [బొబ్బిలి పదము]

[బొబ్బిలి పడిపోయిన తరువాత విజయనగరము కూడ పడిపోక మానదని అర్థం]

'మసిపూసి నేరేడు మారేడు పండ్లు నమ్మాట' 'ముందు చెప్పకున్న వెనుక కొమ్ములు వాడి [సవతుల కయ్యము పాట]

'నుదుట వ్రాసిన వ్రాత నులిమితే చెడిపోదు- అనుభవింపక తీరదనుభవం బెల్ల' [గంగా వివాహము]

'ప్రాణముఉంటే బచ్చుకూర దిని బ్రతుక వచ్చు' [శ్రీవరాహావతార చరిత్రము]

'ఆడబోయిన తీర్థ మెదురైనట్లు, వెదుకబోయిన తీగ నడుగన గుచ్చినట్లు' [సీతాకల్యాణ రామాయణము] మొదలైన సామెతలు అనేక జానపద గేయాలలోను, కథల్లోను ఉన్నట్లు డా. బిరుదరాజు రామరాజుగారు పేర్కొన్నారు.[1]

2.4. <u>వివిధ సన్నివేశాల నుంచి</u>: ప్రజా జీవితంలో కుటుంబం పాత్ర విశిష్టమైనది. సామెతలు కుటుంబ సంబంధాలను అత్యంత మనోహరంగా చిత్రిస్తాయి. 'ఏనుగంత తండ్రి ఉండే కంటె, ఏకంత తల్లి ఉండేది మేలు' అనే సామెత బిడ్డకు తల్లి సంరక్షణ ఎంత అవసరమో చెబుతుంది. 'ఇంటి దొంగను ఈశ్వరుడయినా పట్టలేడు' 'రుబ్బాల చెబితే ఆడపిల్లలు పుడతారు' 'అంగట్లో అన్నీ ఉన్నవి అల్లుని నోట్లో

---

1. 'తెలుగు జానపదగేయ సాహిత్యం' పుట: 527-529.

గేని ఉన్నది' 'అల్లుడు అలిగితే కూతుర్ని తీసుకుపోతాడు' వంటివి కుటుంబ జీవితాలే. మన సమాజంలో అత్తా అల్లుళ్ళ మధ్య ఉన్న సఖ్యత అత్తా కోడళ్ళలో చూద్దామన్నా కనిపించదు. ఒకరు తూర్పు చూస్తే పడమర మరొకరు చూస్తారు. ఈ రెండు దిక్కుల మధ్య దిక్కుతోచని మగవాడు ప్రతిరోజు సూర్యుడిలా వచ్చి బతుకుతుంటాడు. కోడలు ఎక్కడ స్థానాన్ని సంపాదించుకుంటుందోనని అత్త, అత్త అధికారం నుండి తప్పుకోదేమని కోడలు ఇలా ఇద్దరూ సమవుజ్జీలుగా ఉండటానికి, కాని దానికి యుద్ధాలు, రాద్ధాంతాలు చేస్తుంటారు. ఈ విధంగా వచ్చిన సామెతలు చాలా ఉన్నాయి. 'అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లు' అత్త పెత్తనాన్ని సహించలేని కోడలు ఏం చెయ్యాలో దరితోచక తన కోపాన్ని కుండ మీద చూపిస్తుంది. 'అత్త మెత్తన కత్తి మెత్తన ఉండవు' 'అత్తవారింటి సుఖం మోచేతి దెబ్బ' అనుకొన్న కోడలు- 'అత్తకు నాకు ఆరంబేరం, అత్త నెత్తుకపో ముత్యాలమ్మా! అత్త నెత్తుక పోతే ఆరుగాళ్ళ జీవాన్ని అర్పిస్తాను' అని ముత్యాలమ్మకు మొక్కడంలో తమాషా ఉంది. ఇక్కడ ఆరుకాళ్ళ జీవమంటే ఈగ, అత్త చచ్చిపోయినా కాణీ ఖర్చు లేకుండా ఈగని బలిస్తానని మొక్కడంలో కోడలి ఉద్దేశం అత్తకిచ్చే విలువే. మరి... కోడలు మొక్కు విని అత్త ఊరుకుంటుందా 'కోడలు [illegible] మొయ్యాల కొడుకు బాగుండాల' అని కోరుకుంటుంది.

ఉమ్మడి కుటుంబాలలో బావా మరదళ్ళ మధ్య సరసాలు సర్వసాధారణమైనవి. "బావా! నీ భార్య ముండ మోసిందంటే, మొయ్యో అని ఏడ్చాడట" "బావా! బావా! నీ భార్య అత్తపాలు తాగావా! అంటే, అయ్యో! నేనెందుకు తాగాను! అన్నాడట"

"బావా! అని చూడబోతే, రావా! అని కొంగు పట్టుకున్నాడట" "బావా బావా అంటే పక్కలోకి వస్తున్నాడట" వంటి సామెతలు బావా మరదళ్ల మధ్య సరసాలకు ప్రతీకలు. ఈ సామెతలన్నీ అనేక సందర్భాల్లో కుటుంబంలోనుండి పుట్టినవే.

2.2.5. పరభాషా సామెతలనుంచి: భాషకు ఆదాన ప్రదానాలు సహజం. ఆదాన భాష అంటే అన్యదేశ్యాలను గ్రహించేది. ప్రదాన భాష అంటే ఇతర భాషలకిచ్చేది. ఏ భాష అయినా ఇతర భాషా ప్రభావానికి కాస్తో కూస్తో లోను కాకుండా ఉండదు. భాషల్లో ఆదాన ప్రదానాలు సాధారణంగా భౌగోళిక సాన్నిహిత్యం, రాజకీయ, వాణిజ్య, సాంస్కృతిక వలస కారణాల వల్ల సంభవిస్తుంటాయి. ఈ విధంగానే ఒక భాషలోని సామెతలు మరొక భాషలోకి ప్రవేశిస్తుంటాయి. ఒక భాషలోని సామెత మరొక భాషలోకి వచ్చినప్పుడు ఆ మాతృభాషలో ఉన్నంత అందంగా ఉండకపోవచ్చు. ఏ భాషలోని సామెతలు ఆ భాషకు సొదగని పగడాలు. మనిషికి మాటే అలంకారం' ఆ మాటకు సామెత అలంకారం.

ప్రపంచంలో అనేక భాషలు మాట్లాడే ప్రాంతాలున్నాయి. అందువల్ల ఒక భాషా మండలంలోని వర్ణాలు, ఉచ్చారణ, పదాలు, వాక్య నిర్మాణం వంటి భాషకు సంబంధించిన అంశాలు పరస్పర ప్రభావానికి లోనవుతాయి.

ఉదా: 'తానొకటి తలచిన దైవ మొకటి తలచును' [తెలుగు]

'Man proposes God disposes' [Eng]

'కుక్క కాటుకు చెప్పుదెబ్బ' [తెలుగు]

'Tit for tat' [Eng]

'ఏ పుట్టలో ఏ పాముందో' [తెలుగు]

ఎంద పుట్రిలె ఎందపాంబు ఇరుక్కిరదో [తమిళం]

'కోటి విద్యలు కూటి కొరకే' [తెలుగు]

కోటి విద్దైయుం కూళుక్కు [తమిళం]

'గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు' [తెలుగు]

కుమ్మడి కాయకళ్ళ అందరె హెగలు ముట్టి నోడిద హాగె [కన్నడం]

'పేదవాని కోపం పెదవికి చేటు' [తెలుగు]

బడవన కోప అవుడిగె మారి [కన్నడం]

'రాజెట్లో ప్రజలట్లే' [తెలుగు]

యథారాజా తథాప్రజా [సంస్కృతం]

'బ్రతికుంటే బలుసాకు తిని బ్రతకవచ్చు' [తెలుగు]

జీవన్ భద్రాణి పశ్యంతు [సంస్కృతం] గా మారాయి.[1] కొన్ని సూక్తులు, సుభాషితాలు కూడా సామెతలుగా పరిగణించబడుతున్నాయి. 'మానవ సేవే మాధవ సేవ' 'ఆరోగ్యమే మహా భాగ్యం' 'శుష్క ప్రియాలు, శూన్య హస్తాలు' మొదలైనవి.

మొత్తం మీద సామెతలు ఎప్పుడు, ఎక్కడ, ఎలా పుట్టాయో తేల్చి చెప్పడం సాధ్యం కాదు. బాబిలోనియా, ఈజిప్టు, ఇండియా దేశాల అత్యంత ప్రాచీన గ్రంథాల్లో, వేదాల్లో, ఉపనిషత్తులలో, బైబిల్ లో, ఖురానులో,

1. 'తెలుగు సామెతలు' 3వ కూర్పు పీఠిక- ప్రచు; డి.బి.ఆర్.

పురాణాలలో సామెతలు దర్శనమిస్తాయి. ప్రాచీన మానవుడు ఎప్పుడు పుట్టాడో, వాని జీవన సంస్కృతి అప్పుడే పుట్టింది. సామెతలు కూడా అప్పుడే పుట్టాయి. అనాదిగా కొనసాగుతున్న మానవుని జీవితానికి స్పష్ట నిదర్శనంగా నిలిచిన సామెతలు కూడా లౌకిక జీవన కళా ప్రక్రియే.

2.3. <u>స్వరూప స్వభావాలు</u>: సామెతలు జానపద విజ్ఞానంలోని మిగిలిన విభాగాలలాగే పరంపరానుగతమైనవి. వివేకవంతమై సంక్షిప్తంగా ఉండడం వీటి ప్రత్యేకత. వివేకవంతంగా ఉండడం సామెతల పుట్టుకకు సంబంధించినదైతే, సంక్షిప్తంగా ఉండడమనేది స్వరూపానికి సంబంధించినది. సంపూర్ణ జ్ఞానం నిండిన వివేకంగా వెలువడడం కూడ సామెత పుట్టుకకు సంబంధించినదే.[1] జానపద వచనసాహిత్య ప్రక్రియల్లో సామెతకు కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. అవి; పోలిక, ప్రాచుర్యం, సంక్షిప్తత, తీవ్రత, స్పష్టత, ధ్వని, శైలి మొదలైనవి.

ఆనియగ నిల్పి నిల్పి తానే మేపినట్లు [3-343]

పన్ని తాము చేసే పైరు పంట కెదురు చూడరా [26-329]

పన్ని మనసు రాకున్న బలుకెల్లా వెంగేలే [30-224]

పరగనానందము ప్రతిబింబించిన యట్టు [2-231]

పరము నిహము పంటవండిన యట్టు [2-231]

పరవశము గోరిన పచ్చి కారము దీపే [30-224]

పరిగె లేరేటి వాని బట్టపు రాజుగా —

నిరత భోగము లిచ్చి నిలిపినట్లు [1-282]

పరుసము గదిసిన లోహమె —

ప్రతి లేక ధరణి బసిడి యైనట్లు [3-307]

పరుసము చేత నుంటే బట్టిన దెల్లా బంగారే [30-224]

పరుసము చేత బట్టుక తిరిసేటి భ్రాంతుని వలె [3-85]

పరుస మొక్కటే కదా పయిడిగా జేసేది [1-373]

పలుమరు చీకటి చూడగ జూడగ బయటే వెలుగై తోచినయట్లు [2-137]

పసుర మడవి బడ్డ పసురము గలవాడు —

దెసలువెదకింటికి దెచ్చుకొన్నట్టు [3-437]

పాపకర్ముని దెచ్చి పరమియ్య దలచిన —

మేళ్లలకే పోక మెయి కానీనా [1-291]

పాముకు విష మెప్పుడు పండ్ల బెట్టు కుండేది —
భూమిలో సహజమే పారినెంత్తైనా [3-71]
పాలు నీరు నేకమైన గతిని [30-117]
పిమ్మట జేరు కొంటేనే ప్రేమ దనివైనట్టు [30-544]
పుట్టిన పూవ్వన పిందె పాడమ కుండీనా [30-184]
పుట్టిన మెకానకు బూరిమీయ నేరిపేరా [2-333]
పుడమిలో ముష్టి మాన బాడమైన నాక్షిగ -
బడి ముష్టి పండ్లై పండ కుండీనా [2-389]
పురుడు వెట్టుకో బోతే పోలికట రావ్వ [3-119]
పులుసు దీప్పను గలపి భుజియించినట్లు [2-423]
పువ్వగ బువ్వగ బూపలె కావా [28-45]
పువ్వుముదిరి గక్కున బిందె య్యినట్లు [2-518]
పూచే వనము కాయలుగాయ కుండునా [31-316]
పూలంకునేనీ మీద తమ్మ గమిగంటుం [15-518]
పూతకు బంత గోడ పుయ్యగ బుయ్యగ బోతే —
బాలపడి భూమెల్లా బట్టు నెంత్తైనాను [22-224]
పూని ఘనబిన విగులు ఘాపలగా కుండునా [27-463]
పూనిన దిక్కుల గాలి పొందగ నీడాడని —
మానీనా లోకమెల్లా మేలాయుగాక [2-168]

పూని పెద్ద కొండ దలపోయ గొండ్డె పొడచూపు, [2-141]

పూవు గట్టిన జవ్వాది పూసితే వాసనవోదు [22-293]

పూవు గుత్తి వాకిటే పూపటు వేరైనట్లు [30-206]

పూవులపై గాసీ బోరి ముండ్లపై గాసీని —

ఆవల వెన్నెల కేమి హాని వచ్చీనా [2-129]

పూసిన గందపు పూత పుప్పొడి బోటుతురా [29-271]

పెద్ద తెరువుండగాను పెడగంతలు దీసుక —

పొద్దువోక యడవుల బుంగడయ్యేరు [3-383]

పెను రాతిపై గడవపెట్టగా గుదురైనట్టు [2-140]

పేరపేరటాండ్లెల్లా పెండ్లి కూతురౌదురా [22-245]

పేదవాడు నిధిగని పెక్కువ బతికినట్టు [3-385]

పైపై నెదురు కట్ల బంచదార వుండగాను —

చేపట్టి యడిగి తెచ్చి చేదు దిన్నట్లు [2-103]

పొంచి వేయములోన బుట్టిన కీటము వెల్ల —

కొంచి వేయమే చవిగాన కుండీనా [2-389]

పొందుగ నంతటి మీద బూసిన పునుగు కాపు —

కందువ మాణిక్యముల గనియైనట్టు [2-50]

పొగడ పూవులలోన పొందుగ జూచిన తావి —

తగుగాక తామదము మానీనా [12-368]

పొగడు గలుగు తమ్మి పువ్వు లెన్ని ముడిచినా —
తగిన జాజుల వలె తావి యుంటేనా [29-88]
పాయి బాల వంటిది పూచిన తన మోహమెల్లా —
నయముల నెందాకా నాన బెట్ట వచ్చునే [27-323]
పొరి నితరో పోయాన బొరలుట —
గాజు బూస గరిమ మాణిక మంటా గట్టుకొనేం [3-169]
పొరిబొరి మధ్యాహ్నాన బొద్దు గుంకి నట్టాయ [27-445]
పొలసి వేడిలో బొరలి యాడుగా —
చలువల బొరలిన చవులవునా [22-100]
పోయ బోయ గాల మెల్ల పూట పూటకు —
రోయని రోతలు చూచి రుచి చూరబోయ [1-208]
ప్రియము చెప్పగబోతే బిగియక మానునా [32-31]
బందు బందు సేయబోతే పలుచనే కాదా [27-205]
బచ్చెన రాఫ్పులు పెక్కు పడెబ్బల వేసినట్లు [2-180]
బట్ట బయలు దలచ బయలై పొడచూప [2-141]
బడి దప్పి తిరిగేటి పశువుల తమ వారు —
తడయక తెచ్చుక ఆదరించినట్లు [2-5]
బలిమి నుమ్మ కాచితే పై పై రాపాడే కాక —
కలిగేనా అందులోనే కనకపు రజము [27-409]

బలుపగు పట్నము కడుజెడగా —

మాలవాడ ఘనమైనట్లాయ [1-72]

బలువుగ విష్ణుమాయ బ్రబలే సంసారమును —

బలమున దిద్దబోతే జిక్కనౌనా [3-263]

బలువుడు కసవు చేపట్టిన మేరువే [26-579]

బాలుల యిసుక గుళ్ల పసగట్టుకాడినట్టు [2-37]

బిగువు గూటికి వట్టి జీరమే తగవు [2-63]

బూరుగు మాకున బొందిన కీరము బందమున [1-194]

బొందితో విప్రుని దెచ్చి పూజించినట్టు వేరే —

పొందుగాని సునకము బూజించదగునా [2-170]

బొమ్మలాట నిజమంటా బూచి చూచి మెచ్చినట్టు [2-37]

భాగీరథి దరిబావుల నీ జలమే వూరిన యట్లు [2-393]

భారమైన వేపమాను పాలువోసి పెంచినాను —

తీరని చేదే కాక తియ్యనుండేనా [1-287]

భువి మీద బావు బరిమళము లెప్పుడు రెండవునా [30-111]

మంట మండే యగ్గి దెచ్చి మసిపాత మూటగట్టి —

యింటిలోన దాచుకొన్న నితవయ్యీనా [1-177]

మందలించబోతేను మతకమే కాదా [27-205]

మంగళంగాను తేమకము మనసు సంతసప్పుడు -

విందుల నమృతమైనా వెగటై తోచును [29-284]

మందు కొన్నంతనే వెలితయ్యీనా [25-384]

మందె వేళమైతే బ్రియాలు చెల్లునా [26-114]

మక్కువ జూచిన వెండ మావులెల్ల జేరువైతే —

నిక్కము వెదకబోతే నేలమిన్నే [32-87]

మగడు గాక సతులు మంచి ముత్తైదువలై —

యెగువవని తేర మాగ్గా నెలగనట్టు [3-54]

మద మత్తునకు దనమెఱపే మాట [2-63]

మదించి నేనుగులకు మట్టు మీఁగ వున్నదా [3-401]

మధుర మాటే మరుదు మధురమూ, చేదు —

మధుర మాటే మహిలో నరుడు గాక [1-22]

మనవి చేకొన్నవాడు మన్నించడా [22-43]

మనసున బాలుదాగి మదియించి వున్నట్టు [2-37]

మనసు రాని పని మర్మము నాటదు [22-400]

మన్నుదిని యేటి దూడ మాను మంటా మొత్తి మొత్తి —

కన్ని గట్టి యొందాక గాయవచ్చును [1-228]

మరుగుచు శ్రీహరి మాయలో జిక్కిన యట్టు [3-385]

మఱచి వూరకుండితే మనసే కలకుపడు [24-189]

మలయాద్రి మాకులను మహిమీది మాకులను —

చలమున నెంచి చూడ సరియౌనా [2-44]

మహిగన కాద్రికి మరి పైడి వలెనా [2-68]

మాగిన పండు బహౌను [25-376]

మాటలకు లోనైతే మర్మములు గరగును [29-324]

మాను దలచిన నట్టే మానై పొడచూపు [2-141]

మాయల నా దేహమిది మలినమే తలచక —

చాయలేదని యద్దమునారె దోమినట్లు [3-192]

మీసాల తేనె యీ వలపు [25-407]

ముంచిన మహిమ లెల్లా మూర్తి మంతమైనట్లు [2-231]

ముంచి ముంచి నీటిలోన మూల నాన బెట్టు కొన్నా —

మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యీనా [1-287]

ముంటికి వాడి వెట్టగ ముండే వోపము [26-593]

ముచ్చు గన్న తల్లి మూల కొదిగినట్టు [2-494, 1-240]

ముంతలోని నీట మునిగి లేచుట [1-71]

ముడిచి వేసిన పుష్ప పొందుగా వీది నుండితే —

సుగంధిజబకుండునా [27-341]

ముడిలేని వలలాయ మూగగన్న కలలాయ [27-473]

ముత్తెపు జిప్పలనీరు మున్నిటి వలెనుండునా [2-139]

ముద్దు దుమ్మిదలు మొరసినట్టాయ [29-116]

మూలలకు జేబాచి మొక్కనికనేలా [3-187]

మెండుగా మెరిచినందు మేఘము లేకుండునా [27-463]

మెఱిచిన నూలుమక మిన్నైన నుండుదట [30-84]

మెఱుగు మెరిచితేను మించదా దిక్కులను [27-341]

మొలసగు గొండల మీదట నల్లని —

బలుపగు మేఘముపై కొన్నట్లు [30-147]

మేదినికి గిందుపడి మిన్నందనేలా [1-140]

మేదిని దిరుగాడ మెట్లు వలెనా [2-68]

మేగతోడ గొండ మీద మేఘము వాలితేను —

చేరి చేరి మయూరాలు చెంగలించి ఆడుగా [30-423]

మేలుకు మేలే కాక మిక్కుట మేలా [24-107]

మొక్కి నందే మొక్కి మరి మొప్పగట్టు వలెనా [29-549]

మొక్కకు మొక్కగ బోతే ముగియ దెంతైనా [22-224]

మొగమాట గలిగితే ముచ్చట దీరు [29-324]

మొదలుండ గొనలకు మోచి నీళ్ళు వోయనేల [1-466, 2-406]

మొలచి రత్న దీపమే మొకమై తానుండినాను —

వెలుగు ఇంటిలోనెల్ల వెలయకుండీనా [30-184]

మొలచి సుజ్ఞానము మోసు వెత్తి యుండినట్టు [2-231]

మొల్లపు మన మాటలు ముద్దులకు నెక్కును [22-265]

మోనాన నాడిన మాట మోపులు గట్టెరా [26-572]

మోవి తీపె కడునైతే మొగచాటుగాకుండునా [28-23]

యింటి లోనే నవరత్నాలెన్ని యైనా నుండగాను –

కంటుగించి గాజు బూస గట్టు కొన్నట్లు [2-103]

యిల మీద తమసొమ్ము లెవ్వరి వద్ద నుండినా —

తలపిడి కొలపిడి తగిలినట్టు [2-5]

యీడకు విచ్చేసితేనే యెడవాయకుండినట్టు [30-544]

యెంచగ జుక్కల లెక్కె యీమరులు [25-407]

యెంచబోతే మంచము కిందింతానుయ్యే [25-515]

యెండమావి నీళ్లాయ యెదుటి సుక్కళ్లాయ [27-473]

యెండమావులు చూడ నేరులై పారుగాక —

అండకు బోవ దాహమణగీనా [1-220]

యెంత మాను రాచినాను ఎదుటు జూపరే కాక —

బంతినే గందము వలె బరిమళించీనా [27-409]

యెక్కిన వానికేమగ గుజ్జును మాట పొల్లవునా [28-33, 32-31, 32-39]

యెక్కే గుఱ్ఱము గోళిగె వెనసి పై కొంటే రౌతు —

తక్కక దాని జీకటి తప్పుగొన వచ్చునా [2-214]

యెచ్చరించి దగ్గరనే యేఁగువారు చూఁగాను —
కుచ్చితాన లోలో దప్పఁగొన దసునా [29-328]
యెన్నఁగ బంట్లనేలే యేలిక జీతాలు వెట్టి —
మన్నించి కాచుకొని మనిపిన యట్లు [2-343]
యెన్నఁగ సాణ్ణాటంక మింతటాను జెల్లినట్లు —
సన్నపు దోటు బిళ్లలు సరిగా జెల్లునా [2-170]
యెఱుక గల నాలిక నింతైనా జిడ్డంటునా —
యెఱుకలేని చేఁతనింత దొడ్డంటుగాక [2-445]
యెల్ల ధాన్యములు మా యింటిలో నుండఁగాను —
పొల్లి కట్టుదం చేమని బుద్ధి [3-190]
యేతలకు వాడి కత్తుతేల మింగేవే [27-89]
యేదెస వేసవి యైతే యెండలుగా యకుండునా [31-316]
యేనుగ చేతి చెఱకే యీ మోహము [25-407]
యేనుగ తోఁడ యేలాటు మున్నదా [26-114]
యేనుగ దలఁచితే యేనుగై పొడ చూపు [2-141]
యేనుగుతో బెనగుట యిల నిరాహారియై —
కానని పంచేంద్రియాల గట్టి బోవుట [2-49]
యేనుగుతో యేలాటాలు యెవ్వరికే లోయి [22-138]
యేయుండఁగా గాలువ బాగడేవు [22-422]

యేగు సుడిచి కొలువ యింత సొగసుదుగా [29-271]

యేలాటాలు యేమగతో నింత నేరగలమా [27-282]

యేలికె నమ్మిన బంటేలికి ప్రియము చెప్ప —
 కోలిబతి వాకిలి గాచుండిన యట్టు [3-54]

యేలిన వారు వెట్టగా నేపున దొత్తుల బంట్లు —
 ఆలకించి పరుల బోయడుగ నట్టు [3-390]

యేవల నగుపు లేక యెద్దేలాదున్ననా [2-130]

రతి తపము వంటిది [27-350]

రాజు పెండ్లాడిన యట్టి రమణి యేజాతైనా —
 ప్రాజితమై యిన్నిటాను భోగించినట్టు [3-449]

రాజు వద్ద నున్న బంటు రాజే తానౌనా [2-139]

రాజు సేసిన యాజ్ఞ రాజు కంటే నెక్కుడా [2-72]

లోగుల నిండేటను దెల్సివెల్లా బాత్రైనే —
 యేగతి భూమిలోనే మేమిగాదు [30-21]

లెక్కలేని యప్పునకు లేకు కలిమి [2-63]

వంక లొత్త బోతేను కొంకరలయ్యీని [27-289]

వండ వండ నాట్లాయ వావిగావి వాట్లాయ [27-473]

వంతలేక వనముల వసంతుడు పై కొంటే —
 గూడినే కోవిలంమ గూడుకగ నోవునా [30-423]

వంతుకు జూచితే నుప్పు వడిదెల్లనై యుండితే —

సంతతము కప్పురము సాటి వచ్చీనా [29-88]

వంతుల వెండయు వానయు నొక్కట —

దొంతుల గూడిన తోయములాయ [27-462]

వజ్రాయుధాన కోప్పినా పర్వతాలు [2-72]

వట్టిసటతే కాక వావిచెడ మందుగద్దా [32-174]

వడగండ్ల గుళ్లాయ వానతేని జల్లాయ [27-473]

వనము వెట్టినవాడు వాడకుండా నీరువోసి —

పెనచి కలుపుదీసి పెంచిన యట్లు [2-343]

వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు నిల్చునా [2-130]

వయసు వండిపోకకు బుట్టెడాయ [27-319]

వరుసకు రాకుంటే వావి దప్పేనా [26-283]

వరుస రాజు మన్నించే వారే దేవుళ్లు గాక [26-579]

వలపు చిందీ వాకటి ఇనుమడాయ [27-319]

వలపు జున్ను వంటిది [27-350]

వసుధ వైద్యుడైన వాడు మందు మాకులిచ్చి —

పొసగ దేహాధారుల బోషించినట్లు [2-343]

వాచవులు మరిగిన వలపులు మానేనా [27-86]

వాడితేనే చప్పతౌను వలపైనాను [27-463]

వావిరి భూమిపై వాన గురిసితే —

భావించి పంటలు పండినట్టాయ [29-116]

వాసికి నెంత లిగినా వలపేల తక్కువౌను [27-404]

వింతగ గస్తూరి వీణల లోపల —

కాంతుల గప్పురము గలసిన యట్లు [30-147]

విందారగించేటి వారు వేడయిన నోర్వరా [26-332]

విరిగిన బండి వారే వెఱ్ఱులన్న మాట [28-33]

విరులకు దుమ్మిదలు మ్రోయుగాక —

చిగురుల మూకలకు మ్రోసునా [28-100]

విషము మింగితే తలకెక్క మునుగునా [3-273]

వీపుగాన రాగా దాగే విధము [24-474, 2-333, 28-420, 29-593]

వుడికి నందు మీదట వుప్పులు చల్లినట్టాయ [27-88]

వున్నతి దీపము పట్టి వాగి నూతబడనేల [3-413]

వుప్పటిల్లు మదనాగ్ని వాడల రేగినప్పుడు —

అప్పటి పన్నీరు వుడుకై తోచును [29-284]

వుమిసిన తమ్మలో నాక కొంత కప్రము —

సమకూర్చి చవిగొని చప్పరించనేల [2-494]

వెట్టి జెఱకు పోలికి వెదురు నమిలినట్టు [3-440]

వెన్నను బండ్లు వచ్చిన యట్లాయ [1-72]

వెన్న దిన్న నోటనే వేడిపాలు దాగినట్టు [26-31]

వెన్నెలల నేలవి నంటినది వేసవి [25-148]

వెన్నెలకు జకోరము వేడుక పడెగాక —

వన్నెల యెండగా యగ వచ్చి తల యెత్తెనా [28-100]

వెన్నెల గాదె చూసినే వెళ్లాన కమ్మగాదు [22-293]

వెలలేని వెన్నెలలు వేగినంతా గాయగాను —

వేరె నుండే యెవ్వరికి వెట్టబడదగునా [29-358]

వెలసిన చీకటి వెలుగును నొక్కట —

కలిగిన భావము కలగై నిలిచెనె [27-462]

వెలుపలి వెలుగే చూడగ లోపలి వెడ చీకటిగాననియట్లు [2-137]

వేడి చూపితే వెన్న వేవేగ గరగదా [32-432]

వేడుక కాదు చిల్కకు వింత మాటలెల్లా నేర్పి —

ఆడినట్టే యాడి తేను అదలించ వచ్చునా [2-214]

వేడుక చంద్రోదయము వెన్నెల లేకుండునా [27-463]

వేడుకతో చందురుడు వెన్నెలలు గాసితేను —

జోడుగా గలువలు మెచ్చుగ వికసించవా [30-423]

వేప మాసికిని చేదు విడువక వుండేది —

యే పొద్దు సహజమే యెంతైనాను [3-71]

వేమారు వెన్నెలే కాదా వేసవయ్యేది [27-311]

వేల ముద్దుటుంగరము వేడుకనడే ప్రధాని —
  కేల నెత్తి యిందరిచే మొక్కించు కొన్నట్లు [3-449]
వేళ జంద్రోదయమైతే వెన్నెలగాయ కుండునా [21-216]
వేళ వచ్చిన గాని మొగ్గ విరియక మానునా [30-184]
వాక్రుటంటే రెండనక వుండుదురా యెవ్వరైనా [30-84]
వాగరుగాలపు విడె ముట్టించి నట్లు [2-423]
వాట్టు కొకరి సొమ్ము వేరొకరికి దక్కునా [28-481]
వాడలు మూసిన వాని నాసగు జుట్టినను వెల్ల -
  గాడిగాడినే వుండి పొసిన గుట్టు [1-240]
వొత్తిన గోళ్లు వాళ్లనే వుండగ —
  వొత్తిన కాగిలి అనువానా [27-321]
వాడికైన నా కంచవు కన్నవారెల్లా దొత్తు గలయక వుందురా [27-341]
వాలసి నాళ్లములకు వారయు జోటేది [26-568]
వాలిసి చంద్రుడు వుదయించితేను —
  కలువలు చెలగే గతులాయను [29-116]
వాలిసి యుద్ధములోన నాకరూపే రెండై తెలిసినట్లు [30-206]
సంపెంగ పూవులలోన సారెకు జూచిన తన —
  కంపే కాక తన కాక మానీనా [12-368]
సతి లేని వానికి జాగిన దీయాలు [2-63]

సముద్రము చొచ్చితే లోబడ కుండునా [3-273]

సరి రోగికి బత్యము చవిగానట్టు [3-53]

సారెకు దిక్కులను బచ్చనిదెల్లా బైడైతే —

కోరి యవి యెంత సేసు కొన రాదు [30-21]

సిగ్గువడి వున్న చోట చెప్ప జోటేది [26-568]

సిరులు జింతామణాటు చేతిలో నుండగా —

సిగుగంజు బూపు మొచ్చగనగేమిటికి [3-187]

సుఖము గలిగినను గర్వము నిలువక మానునా [2-22]

సురల భాగ్యము పొడచూపినట్టు [2-231]

సూడిగె వట్టిన నాగి సొమ్ముల నిగిడిన గట్టు [26-31]

సూర్యుని కాంతి ప్రతి సూర్యుడౌనా [2-139]

సూర్యునికి నంధకారమెదురా [2-72]

సేయ నేల లక్క పూసకప్పులు [32-39]

సొమ్ము గలవాడు తన సొమ్ము చెడనిచ్చునా [3-437]

సోమరి కర్మమంటితే జుంటేగ కతవ్వను [2-29]

హేయము దొక్కకుమన్న యేటి తినే నవే వాడు —

చాయకు గాకున్న నేమి సేయు వొచ్చును [1-228]

అన్నమయ్య ప్రయోగించిన లోక వ్యవహారంలోని సామెతలు పూర్వోత్తర కవుల రచనల్లో కూడా అక్కడక్కడా కనిపిస్తాయి. అన్నమయ్య [illegible] నుండి జన బాహుళ్యంలో ప్రచారం పొందుతున్న సామెతలను, లోక వ్యవహారంలో ప్రసిద్ధమైన సామెతలకు ప్రతి బింబాలుగా ఉన్న సామెతలను, తద్భిన్నమైన సామెతలను కూడా ప్రవేశపెట్టాడు.

పాక్క్యవ కౌశలం పాఠ —

— మేలు — అన్నమయ్య — మేలు

[illegible]

లోకవ్యవహార సామెతలు - అన్నమయ్య సామెతలు - భేదసాదృశ్యాలు

అన్నమయ్య సంకీర్తనకు లక్షణాలను నిర్దేశిస్తూ సంకీర్తన లక్షణ గ్రంథాన్ని సంస్కృతంలో రచించాడు. దానిని ఆయన మనుమడు చినతిరుమలాచార్యుడు తెలుగులోకి అనువాదం చేసాడు. అందులో యతులు, ప్రాసలు, మాత్రాగణాలు, మార్గదేశి తాళాలు, ముద్ర అనే ప్రధానాంగాలు చెప్పబడ్డాయి. ఈ ఐదు ప్రధానాంగాలతో, రెండు పాదాల పల్లవి, నాలుగు పాదాల మూడు చరణాలతో అన్నమయ్య సంకీర్తనలు రచించాడు. ఈ సంకీర్తనల్లో అన్నమయ్య ఆనాటి జానపదుల వ్యవహారంలోని సామెతలను పొందుపరచాడు. అయితే అన్నమయ్య లక్షణబద్ధంగా సంకీర్తనలను రచించడం వల్ల లోకవ్యవహారంలో ఉన్న సామెతల్లో కనిపించని అడరి, అకడ, అతల, గదిసి, గటుక, జమళి, తెమలి, తాడరి, దీసము, మొగి, యేచి, వావాత్రా వాగి, సడి వంటి అనేక పదాలు యతి, ప్రాస నియమం కోసం అన్నమయ్య

ప్రయోగించిన సామెతల్లో చోటు చేసుకొన్నాయి. అలాగే లోకంలో వున్న సామెతలను యథాతథంగా వాడకుండా విలక్షణంగా ప్రయోగించడం వల్ల కూడా కొన్ని భేదాలు ప్రవేశించాయి. లోక వ్యవహారంలోని సామెతలు ప్రజానుభవంతో, ఆశువుగా, లక్షణ రహితంగా పుట్టినవి కాబట్టి వీటికీ అన్నమయ్య సామెతలకు భేద సాదృశ్యాలు కనిపిస్తాయి. కాబట్టి ఈ అధ్యాయంలో లోక వ్యవహారంలోని సామెతలకు, అన్నమయ్య సామెతలకు వున్న భేద సాదృశ్యాలను స్థూలంగా పరిశీలించడం జరిగింది.

అంగడి మీద చేతులు, అత్త మీద కన్ను [లోకంలో వున్న సామెత]

చేతు లొకటి మీదట, చిత్త మొకయందు [అన్నమయ్య సామెత] [2-92]

ఇందులో 'చేతు లొకటి మీదట' అనేది పోలికకు సంబంధించింది. 'చిత్త మొకయందు' అనేది భేదానికి సంబంధించింది. అలాగే సామెత రెండు విభాగాలుగా వుండటం కూడా పోలికకు సంబంధించిందిగా చెప్పవచ్చు. ఈ రెండు సామెతల్లో యతి నియమం సరిపోవటం కూడా పోలికగా చెప్పవచ్చు. అన్నమయ్య సామెతలో ప్రాస స్థానం కూడా సరిపోయింది కనుక దీనిని పోలికగా చెప్పవచ్చు.

అమ్మే దొకటి అసిమిలో దొకటి [లో.సా]

దేహమునొకటి దేహములో నొకటి [అ.సా]

[1-452]

అన్నమయ్య ప్రయోగించిన ఈ సామెత భావంలో 'మనసులో ఒకటి పైకొకటి' అనే సామెతను, రూపంలో 'అమ్మే దొకటి అసిమిలో దొకటి' అనే సామెతను పోలివుంది. 'దేహము' 'ఆతుమ' అనేవి భేదానికి సంబంధించినవి.

ఏనుగు మింగిన వెలగ పండు వలె [లో.సా.]

ఏనుగు చిన్న వెలగ సంగతి చేసము [అ.సా.]

[2-140]

ఇందులో 'చిన్న' 'చేసము' అనే రెండు పదాలు భేదాన్ని సంబంధించినవి. 'ఏనుగు వెలగ పండు' పోలికను చూపేవి. 'వలె' అనే పదానికి బదులుగా అన్నమయ్య 'చేసము' అని ప్రయోగించాడు. ఇలాంటి భేదాలు కనిపించటానికి కారణం అన్నమయ్య సంకీర్తనల్ని లక్షణబద్ధంగా వ్రాయుడమే 'కరి మ్రింగిన వెలగపండు కరణిని' అని సుమతి శతక కారుని ప్రయోగం. పై రెండు సామెతల్లో యతి, ప్రాస రెండు సరిపోవటం కూడా పోలికగా చెప్పవచ్చు.

కంచె చేను మేసినట్లు [లో.సా.]

కొండల మొయిలు మేసినట్లాయ [అ.సా.]

[25-559]

ఇందులో 'మేసినట్లు' అనేది పోలికకు సంబంధించింది.

లోక వ్యవహారంలోని 'కంచె చేను' అనే పదాలకు ప్రతి బింబంగా అన్నమయ్య 'కొండల మొయిలు' అని ప్రయోగించాడు. ఇది భేదానికి సంబంధించిందిగా చెప్పవచ్చు.

కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లు [లో.సా]
వెంటిక పట్టుకపోయి వెసగొండ పాకుట [అ.సా]
[2-49]

లోక వ్యవహారంలోని 'కుక్కతోక' అనే పద బంధానికి ప్రతి బింబంగా అన్నమయ్య 'వెంటిక' అని ప్రయోగించాడు. అలాగే 'గోదావరి'కి కొండ 'ఈది నట్లు' అనే పదానికి 'పాకుట' అనేవి ప్రతి బింబాలుగా చెప్పవచ్చు. ఇవి భేదానికి సంబంధించినవి. 'పట్టుకొని' అనేది పోలికకు సంబంధించింది. ఈ రెండు సామెతల్లో యత్త్యక్షరం సరిపోవటం కూడా పోలికగా చెప్పవచ్చు. అలాగే ఈ సామెతల్లో భావ సామ్యం వుంది.

కొత్త నీరు వచ్చి పాత నీరు కొట్టుకపోయినట్లు [లో.సా]
పాత చీర మాని కొత్త చీర గట్టినట్టు [అ.సా]
[2-412]

లోక వ్యవహారంలోని 'కొత్త,' 'పాత' అనే పదాల క్రమం అన్నమయ్య ప్రయోగంలో 'పాత,' 'కొత్త'గా తారుమారు అయింది. 'నీరువచ్చి' అనే

పదానికి 'చీరమాని' 'కొట్టుకపోయినట్టు' అనే పదబంధానికి 'కట్టినట్టు' అనేవి ప్రతిబింబాలు. ఇవి భేదానికి సంబంధించిన అంశాలుగా చెప్పవచ్చు. ఈ సామెతల్లో భావసామ్యం వుంది. దీనిని పోలికగా చెప్పవచ్చు. ప్రాస సరిపోవటం కూడా పోలికకు సంబంధించింది.

గొర్రెల మందలో తోడేలు పడ్డట్లు [లో.సా]
గొరియల లోన పులి చొచ్చినట్లు [అ.సా]
[1-64]

అన్నమయ్య సామెతలోని 'పులి' అనే పదం భేదానికి చెందింది. తక్కిన సామెత భాగంలో పోలిక వుంది. లోకవ్యవహారంలో 'తోడేలు' అని వుండగా అన్నమయ్య దానికి ప్రతిబింబంగా 'పులి' అనే పదాన్ని ప్రయోగించాడు.

గోచితో పోయే పనికి గొడ్డ వెందుకు [లో.సా]
చేసన్న వచ్చే పనికి చెట్టు యేటికి [అ.సా]
[29-271]

ఈ సామెతల్లో రూపసామ్యం, భావసామ్యం రెండూ కనిపిస్తాయి. లోకవ్యవహారంలోని 'గోచితో' అనే పదానికి 'చేసన్న' 'పోయే' అనే పదానికి 'వచ్చే' 'గొడ్డ వెందుకు' అనేదానికి 'చెట్టు యేటికి' అనేవి అన్నమయ్య ప్రయోగంలో ప్రతిబింబాలుగా వచ్చాయి. ఇవి భేదానికి సంబంధించినవిగా

చెప్పవచ్చు. ఈ సామెతల్లో యతిమైత్రి సరిపోవటం కూడా ఒక పోలికగా చెప్పవచ్చు.

గ్రామంబంత గజెంబును మావటి వాడెక్కినట్లు [లో.సా]
మదించిన యేనుగను మావటీడు దిద్దినట్టు [అ.సా]
[3-107]

లోక వ్యవహారంలోని 'గ్రామంబంత' అనే పదం అన్నమయ్య ప్రయోగంలో 'మదించిన' అనే పదంగా, 'ఎక్కినట్లు' అనేది 'దిద్దినట్టు'గా మార్పు చెందాయి. ఏనుగు, మావటీడు అనే పదాలు పోలికకు సంబంధించినవి.

తానొకటి తలచిన దైవమొకటి తలచినట్లు [లో.సా]
నేనొకటి సేయబోతే నేరుపు వేరొకటాయ [అ.సా]
[25-458]

ఈ సామెతల్లో రూపసామ్యం, భావసామ్యం రెండూ కనిపిస్తున్నాయి. లోక వ్యవహారంలోని 'తానొకటి' అనేది అన్నమయ్య ప్రయోగంలో 'నేనొకటి' అయింది. 'తలచిన' అనే పదానికి 'సేయబోతే' 'దైవమొకటి తలచినట్లు' అనే దానికి 'నేరుపు వేరొకటాయ' అనేవి ప్రతిబింబాలు. ఇవి భేదానికి సంబంధించినవిగా చెప్పవచ్చు. ఈ రెండు సామెతల్లో యతిమైత్రి కనిపించడం కూడా పోలికకు చెందిందిగా చెప్పవచ్చు.

డిల్లికి డిల్లీ పల్లికి పల్లీ [లో.సా]

జాజు జాజేగాక దిరిసెపు పువ్వౌనా [అ.సా]

[12-368]

ఈ సామెతల్లో దేనికి అదేగానీ, అది ఇది కాదు, అది ఇది కాదనే ప్రత్యేక స్థితిని చెప్పే భావ సామ్యం తప్ప మరింకే సామ్యం కనబడదు. లోకవ్యవహారం లోని 'ఢిల్లికి ఢిల్లీ' అనే పదబంధానికి ప్రతిబింబంగా అన్నమయ్య 'జాజు జాజే' అని ప్రయోగించాడు. ఇది భేదానికి సంబంధించినదని చెప్పవచ్చు. 'దిరిసెన పువ్వుకాదని' చెప్పడం కూడా భేదంగా చెప్పవచ్చు. దిరిసెన పువ్వు మంచి పరిమళాలనిస్తుంది. ఇది అర్థరాత్రి వేళ విరబూస్తుంది. దిరిసెన పువ్వు అర్థ రాత్రి విచ్చుకునే విషయం అన్నమయ్య చెప్పిన క్రొత్త ప్రకృతి రహస్యం.[1]

నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు —
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల [లో.సా]

సూర్యుడొక్కడు మిక్కిలిని వెలుగగా —
వెలలేని దీపములు వేయునేమిటికి [అ.సా]

[3-187]

---

1. 'శృంగార సంకీర్తనలు, సం. 32' పుట: 66
వ్యాఖ్యాత — కామిశెట్టి శ్రీనివాసులు

ఈ సామెతల్లో రూప సామ్యం కన్నా భావ సామ్యం ఎక్కువగా కనిపిస్తుంది. లోకవ్యవహారంలోని 'నిక్కమైన మంచినీల మొక్కటి' అనేది అన్నమయ్య ప్రయోగంలో 'సూర్యుడొక్కడు' అనే ప్రతిబింబంగా మారింది. అలాగే 'తళుకు బెళుకు రాళ్ళు' 'వెలలేని దీపములు' గా 'తట్టెడేల' అనేది 'వేయునేమిటికి' అనే ప్రతిబింబాలుగా మార్పు చెందాయని చెప్పవచ్చు.

ముయ్యి తియ్యబోతే, దయ్యం బయటపడినట్లు [లో.సా.]
మూతలు దవ్వగ బోతే, బేతాలములు పుట్టె [అ.సా.]
[2-8]

ఈ సామెతల్లో రూప సామ్యం, భావ సామ్యం రెండూ వున్నాయి. లోకవ్యవహారంలోని 'ముయ్యి' అనే ఏకవచనాన్ని అన్నమయ్య 'మూతలు' అని బహువచనంగా ప్రయోగించాడు. అలాగే 'దయ్యం' అనే పదానికి బదులుగా 'బేతాలములు' [పిశాచములు] అని బహువచనం ఉపయోగించాడు. తక్కిన సామెత భాగాన్ని పోలికకు సంబంధించిందిగా చెప్పవచ్చు. అలాగే సామెత రెండు విభాగాలుగా వుండటం కూడా పోలికగా చెప్పవచ్చు. అలాగే ఈ రెండు సామెతల్లో ప్రాస సరిపోవడం కూడా పోలికకు సంబంధించింది.

పూలతో కూడ నార తలకెక్కినట్లు [లో.సా.]
పూవుల వల్ల తుంగ తలకెక్కినట్లు [అ.సా.]
[3-440]

అన్నమయ్య సామెతలో తుంగ [గడ్డి] అనే ఒక్క పదమే భేదానికి సంబంధించింది. తక్కిన సామెత భాగమంతా పోలికకు సంబంధించినదిగా చెప్పవచ్చు. లోక వ్యవహారంలోని 'నార' అనే పదం అన్నమయ్య ప్రయోగంలో తృణ విశేషమైన 'తుంగ' అనే ప్రతిబింబంగా మారింది.

పూవులమ్మిన అంగడిలోనే కట్టెలు అమ్మినట్లు [లో.సా]
పూవులు ముడిచిన సిరసున కట్టెలు మోచుట [అ.సా]
[3-456]

ఇందులో 'పూవులు' 'కట్టెలు' అనే వస్తువుల్లో, అలాగే భావంలో పోలిక కనిపిస్తుంది. లోక వ్యవహారంలో 'అమ్మిన' అని వున్నచోట అన్నమయ్య 'ముడిచిన' అని 'అంగడిలో' అనే చోట 'సిరసున' అని 'అమ్మినట్లు' అనే పదానికి ప్రతిబింబంగా 'మోచుట' అనే పదాలను భేదంలో ప్రయోగించాడు.

పెరటి చెట్టు మందుకు రాదు [లో.సా]
యింటి చెట్టు మందుగాదు [అ.సా]
[32-163]

లోక వ్యవహారంలోని 'పెరటి చెట్టు' అనేది అన్నమయ్య ప్రయోగంలో 'యింటి చెట్టు' అనే ప్రతిబింబంగా మారింది. అలాగే 'రాదు' అనేది 'కాదు' గా మారింది. ఇవి భేదాలుగా చెప్పవచ్చు. 'మందు' అనేది పోలికకు

సంబంధించిన పదం. అలాగే వాక్య నిర్మాణంలోను, భావంలోను పోలికవుంది.

ముందు నుయ్యి వెనక గొయ్యి [లో.సా]

వెనుక నుయ్యి తెగరు ముందట [అ.సా]

[1-310]

లోక వ్యవహారంలోని 'ముందు' 'వెనక' అనే పదాలు అన్నమయ్య ప్రయోగంలో 'వెనుక' 'ముందట' గా తారుమారు అయ్యాయి. అన్నమయ్య ఉపయోగించిన 'తెగరు' [పొట్టేలు] లోక వ్యవహారంలో కనిపించదు. అన్నమయ్యకు 'వెనుక నుయ్యి ముందు కొండ' అనే అలవాటు. కాని ఇక్కడ 'తెగరు' వచ్చింది. ఇది భేదానికి చెందిందిగా చెప్పవచ్చు. లోక వ్యవహారంలోని 'గొయ్యి' అనే పదం అన్నమయ్య ప్రయోగంలో మృగ్యం. 'వెనుక, ముందు, నుయ్యి' అనే పదాల్లో పోలిక వుంది.

మేక పిల్లను చంకలో బెట్టుకొని ఊరంతా వెతికినట్లు [లో.సా]

ముడుపు కొంగున గట్టి మూల మూలల వెదకే [అ.సా]

[1-19]

ఈ సామెతలో 'ముడుపు', 'కొంగున', 'గట్టి', 'మూలమూలల' అనే నాలుగు పదాలు భేదానికి సంబంధించినవిగా చెప్పవచ్చు. 'వెదకడం' అనేది పోలికకు సంబంధించింది. లోక వ్యవహారంలోని 'మేక పిల్ల' అనేది అన్నమయ్య

ప్రయోగంలో 'ముడుపు' అనే ప్రతిబింబంగా మారింది. ఇలాగే 'జంకలో' అనేది 'కొంగున'గా 'పెట్టుకొని' అనేది 'గట్టి'గా, ఊరంతా అనేది 'పసుల మూలలు' అనే ప్రతిబింబాలుగా మారాయి.

మేడిపండు చూడ మేలిమై యుండును-
పొట్ట విప్పి చూడ పురుగులుండు [లో.సా]
మేడిపంటి బోసమింతే మేలు విచ్చి చెప్పబోతే [అ.సా]
[28-45]

ఇందులో 'బోసమింతే' వంటి పదాల్లో భేదం కనబడుతుంది. లక్షణ సహితాలైన అన్నమయ్య సంకీర్తనల్లోని సామెతలలో ఇలాంటి పదాలు సంకీర్తనా నిబద్ధత వల్ల ప్రవేశించాయి. 'మేడిపండు' పోలికకు సంబంధించింది. 'మేలు విచ్చి' అనేది 'పొట్ట విప్పి' అనేదానికి ప్రతిబింబంగా చెప్పవచ్చు.

వెన్న చేతబట్టుకొని నేయి వెదకనేల [లో.సా]
చేనద్దము పట్టి నీట జేరి నీడ జూచేవు [అ.సా]
[22-422]

ఈ సామెతల్లో 'కావలసిన వస్తువును చేతిలో పట్టుకొని వేరొక చోట వెదకటం' అనే భావ సామ్యం కనిపిస్తుంది. లోక వ్యవహారంలోని 'వెన్న చేతబట్టుకొని' అనే పదబంధం అన్నమయ్య ప్రయోగంలో 'చేనద్దము పట్టి'

అనే పదబద్ధంగా మారింది. అలాగే 'నేయి' అనే పదం '[illegible]'గం, '[illegible]' అనేది 'చూచేవు'గా మారాయి.

వెన్నను సన్నగా నూరినట్లు [లో.సా.]

వెన్న నున్నగా నూరవెస నుక్కు గుండ్లేల [అ.సా.]

[22-124]

ఇందులో 'నున్నగా' 'ఉక్కు గుండ్లేల' అనే పదాలు భేదానికి సంబంధించినవిగా చెప్పవచ్చు. 'వెన్న' నూరటం వంటి పదాల్లో పోలిక వుంది. లోక వ్యవహారంలోని 'సన్నగా' అనేది అన్నమయ్య ప్రయోగంలో 'నున్నగా' అనే ప్రతిబింబంగా మారిందని చెప్పవచ్చు.

ఈ విధంగా లోకవ్యవహారంలోని సామెతలకు, అన్నమయ్య సామెతలకు రూపంలోను, భావంలోను భేద సాదృశ్యాల్ని విశ్లేషించి చూపడం జరిగింది.

అన్నమయ్య సంకీర్తనల్లో

సామెతలు — సందేశం

అన్నమయ్య సంకీర్తనల్లో — మెలటు — సమన్వయం ౧౦

తెలుగు సాహిత్య చరిత్రలో క్రీ.శ. 15వ శతాబ్దం అష్టాదశవర్ణనలతో, కవితా చమత్కృతులతో, రసాలంకారాది విశేషాలతో, వ్యంగ్య వైభవాలతో నిండిన కావ్య ప్రబంధాలు వెలువడుతున్న కాలం. రాజకీయంగా చూస్తే మహమ్మదీయుల దండయాత్రలతో చెల్లా చెదురైన మత వ్యవస్థ. అలాంటి సమయంలో వైష్ణవ మత ప్రాశస్త్యాన్ని అన్ని రకాల ప్రజలందరికి చాటి చెప్పే సాహిత్యాన్ని సృష్టించడానికి అన్నమయ్య పద ప్రక్రియను చేపట్టినట్లు తెలుస్తుంది. అన్నమయ్య కాలం నాటికి కృష్ణమాచార్యుల సింహగిరి నరహరి వచన సంకీర్తనలు ప్రచారంలో ఉండటం, ౧౨వ శతాబ్దంలో శివకవులు దేశి కవితను ప్రజలకు అతి సన్నిహితం చేయడం, కన్నడ వాగ్గేయకారులు జానపద గేయ రీతుల్ని తమ కవితా వాహికగా చేసుకోవడం, ఆనాడు విష్ణ్వాలయాల్లో జరిగే నాలాయిర దివ్య ప్రబంధ పఠనానికి ఆకర్షింపబడి

స్వభాషలో కూడా నాటికి దీటుగా సంకీర్తనల ప్రాచుర్యాన్ని దృఢ పరిచాడు. జయదేవుని గీత గోవింద ప్రభావం అనే ఈ అంశాలను అన్నమయ్య సంకీర్తన రచనకు నేపథ్యంగా చెప్పవచ్చు.

అన్నమయ్య సంకీర్తనా లక్షణాలను తెలియజేసే సంకీర్తన లక్షణ గ్రంథాన్ని రచించి తదనుగుణంగా గ్రాంథిక భాషలో, శిష్ట వ్యావహారిక భాషలో, జానపద భాషలో సంకీర్తనలు రచించాడు. సంస్కృత పండితుల్ని మెప్పించడానికి సంస్కృత భాషలో కూడా కొన్ని వందల సంకీర్తనలను రచించాడు. అన్నమయ్య కాలం నాటికి పదం, సంకీర్తన అనేవి పర్యాయ పదాలుగా పరిగణింపబడేవి. సామాన్య ప్రజల వాడుకలో పదమంటే పాట. అన్నమయ్య జానపద వాతావరణంలో పుట్టి పెరిగినందువల్ల ఆనాటి జానపదుల మౌఖిక సాహిత్యమంతా అతనికి వెన్నతో పెట్టిన విద్య. ఆనాటి జనుల వ్యవహారంలోని జానపద గేయాలను ఆధారంగా తీసుకొని ఆ బాణీలలో అనేక రకాలైన గేయాలను రచించాడు. అన్ని గేయాలలోను వైష్ణవ భక్తి ప్రబోధం, వేదాలు, పురాణాలు, రామాయణ, భారత, భాగవత అంశాలే చోటు చేసికొని ఉన్నాయి. ఆ గేయాలతో పాటు జానపదుల వ్యవహారంలోని పొడుపు కథలు, నుడికారాలు, సామెతలను కూడా తన సంకీర్తనల్లో పొందు పరచాడు. చెప్పదలచిన విషయాన్ని నేరుగా చెప్పకుండా సామెత ద్వారా వ్యంగ్య విలసితంగా చెబితే దాని ప్రభావం ప్రజల మనసుల్లో బలంగా పడుతుంది. అందువల్ల అన్నమయ్య వైష్ణవ భక్తి ప్రబోధాన్ని సర్వ మానవాళికి సుబోధం చేయడానికి ప్రత్యేకమైన సామెతల్ని సంకీర్తనల్లో ప్రయోగించాడు.

వాటిని అన్నమయ్య ఏయే సందర్భాల్లో ప్రయోగించాడో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. కాబట్టి ఈ అధ్యాయంలో కొన్ని సామెతలను సంకీర్తనలతో సమన్వయం చేసి చూపించడం జరిగింది.

5.1. అన్నమయ్యలోక ప్రసిద్ధమైన సామెతలు—సమన్వయం

అందని మాని పలుకులు :— ఈ సామెత జన వ్యవహారంలో బాలా ప్రసిద్ధ మయింది. ఇలాంటి సామెతను తిక్కన భారతానువాదంలో ప్రయోగించాడు. విరాటపర్వం కీచక వధ ఘట్టంలో కీచకుడు ద్రౌపదిని మోహించి వెంటపడుతున్న నప్పుడు ద్రౌపది అతనిని వారిస్తూ —

'చను జనదని చూడక యం
దని మాకుల పండ్లు కోయం దలచుట పాతవె
మును చెడిన రావణాదుల
విని యెరుగవె యెన్నడును వివేక విహీనా'

అని త్రేతాయుగంలో రావణాసురుడు పరస్త్రీ వ్యామోహంతో పతనమవ్వడం తెలియదా, అందని మాకుల పండ్ల వంటి మాలాంటి వారితో ఇలాంటి వ్యర్థప్ర పను లెందుకని బుద్ధి చెప్పే సందర్భంలో కనిపిస్తుంది.

అన్నమయ్య ఈ సామెతను భగవత్పరంగాని పనులు వ్యర్థమని చెబుతూ— శ్రీహరికి చెయ్యని పూజలు అడవిలో కాసిన వెన్నెలవలె వృథా అని, అచ్యుతుని గూర్చి తెలుపని కథలను వినడం ఏనుగు స్నానం లాగా నిరర్థకమని,

పురుషోత్తముని గూర్చి చెయ్యని తపస్సులు పాతాళలోకంలోని నిధుల వంటి నిరుపయోగమైనవని, మాధవుని మరచి ఇతరులకు చేసే పూలపూజలు, పురస్కారాలు విధవ చేసుకొన్న అలంకారాల వంటి నిందమోసేవని, వైకుంఠుని పొగడని మాటలు సముద్రంలో కురిసిన వాన వంటి నిష్ఫలమని, శ్రీపతికి గాని భక్తి ప్రపత్తులు చెంబుపైన పూసిన పసిడి పూతలాగా విలువకు రానివని, పద్మనాభుడైన శ్రీ మహావిష్ణువుని తెలుసుకోలేని జ్ఞానం పెద్దయేటి మధ్యలో వేసిన పైరులాగా వృథా ప్రయాసతో కూడినదని, గోవిందునికి మొక్కని మొక్కులు గోడ ఆధారం లేని బొమ్మలవంటివని, సిరివరుని కోరక ఇతరులను కోరడం అందని మాని పండ్లకు అర్రులు సాచడం వంటిదని చెప్పే సందర్భంలో___

'వైకుంఠుని నుతియించని వినుతులు వననిధిఁ గురిసిన వానలు
ఆకమలోదరుఁ గోరని కోరికె లందని మాని ఫలంబులు
శ్రీకాంతునిపైఁ జేయని భక్తులు చెంబుమీఁది కనకపుఁ బూఁత
దాకొని విష్ణుని తెలియని తెలివులు తగనేటి నడిమి పైరులు'

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. [2-235]

అడవి గాచిన వెన్నెల:— మానవుడు అజ్ఞానంగా సంసార సాగరంలో పడి తన కష్టనష్టాలకు ఇతరులు కారణమని భావించి కన్నవాళ్ళను కొంతకాలం, కలిసిరాని కాలాన్ని కొంతకాలం, ఓర్పు లేనప్పుడు అదంతా తన కర్మ అని, స్వయం కృతాపరాధమని తనను తాను తిట్టుకొంటూ జీవితమంతా వృథాగా

గడిపి, చివరికి తనను కాపాడే వాడెవడని బాధపడుతాడు. ఈ విషయాన్ని అన్నమయ్య —

'ఇంతగాల మాయను యేడ నున్నారో వీరు
వింతలై యడవిఁగాసె వెన్నెలాయ బ్రదుకు' [3-344]

అని మానవుడు ముందే వేంకటేశ్వరుని తెలుసుకొని జీవితాన్ని సార్థకం చేసుకోవాలని జ్ఞానబోధ చేస్తూ ఈ ప్రసిద్ధమైన సామెతను ప్రయోగించాడు.

<u>అడుసు చొరనేల కాళ్ళు గడుగనేల</u> :- అడుసు త్రొక్కినవాడు కాళ్ళు కడుక్కోవలసి వస్తుంది. అలాగే ఎన్నో కర్మలు చేస్తూ భగవంతుని గూర్చి చింతించనివాడు కూడా ఎన్నో జన్మలు ఎత్తి మళ్ళీ భవ బంధాల్లో బందీ కావలసి వస్తుంది. కర్మలు చేయనేల మళ్ళీ జన్మ ధరించి భవ సాగరంలో ఈదనేల అని హెచ్చరించడానికి అన్నమయ్య ఈ సామెతను ఉపయోగించాడు. అడుసులో త్రొక్కడం, కాళ్ళు కడుగుకోవడం రెండూ వృథా పనులే. ఒక వ్యక్తి అజ్ఞానంగా నిరుపయోగమైన పని చేసి దానివల్ల కలిగిన కష్టాన్ని పోగొట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు ఈ సామెతను వాడడం పరిపాటి. అలాగే అన్నమయ్య —

'కడు నడుసు చొరనేల కాళ్ళు గడుగగనేల
కడలేని జన్మ సాగర మీదనేల' [1-251]

అని లోకానికి జ్ఞాన బోధ చేశాడు. సముద్రానికి ఒక హద్దు ఉంది. కానీ పుట్టుక అనే సముద్రానికి హద్దు లేదు. ఇలాంటి హద్దులేని సముద్రాన్ని అధిగమించాలంటే

జ్ఞానం అవసరం. మోక్షమంటే పునర్జన్మ రాహిత్యం. జనన మరణ ప్రవాహాన్ని దాటడం. ఆ మోక్షానికి హేతువు భక్తి. భక్తి అంటే భగవంతునిపై నిరుపమ ప్రేమ. ఇది తెలుసుకోలేక మానవుడు అజ్ఞానియై సంసార సాగరంలోని అనేక కష్టనష్టాలకు గురియై విలపిస్తున్నాడు. అందువల్ల అజ్ఞానంగా సంసారంలో పడటమెందుకు, ఆవేదన చెందడమెందుకు అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయడానికి అన్నమయ్య ఈ సామెతను సమన్వయించి చెప్పాడు.

ఎద్దు దన్నీనని గుఱ్ఱము చాటుకేగిన యట్టి చందమాయె:- అనే ఈ సామెతలో సంసారంలోని కష్టాలను గూర్చి చెబుతూ ఎద్దు తన్నిందని గుర్రం చాటుకెళితే ఏమవుతుందో, పొగబాధకు ఓర్చుకోలేక సెగవైపుకెళితే ఎలా వుంటుందో సంసారపు బ్రతుకు అలా వుంటుందని తెలియజేస్తూ ——

'బూటకముల నెల్లఁ బొరలి సంసారంపు
పాటు దెచ్చిన యీ బ్రదుకు
నీటుగ నెద్దు దన్నీనని గుఱ్ఱము
చాటుకేఁగిన యట్టి చందమాయె' [1-205]

అన్నమయ్య ఈ సామెతను తన సంకీర్తనలో ప్రయోగించాడు.

ఓడలు బండ్లవచ్చు నొక్కవేళ దానికేమి:- ఇలాంటి సామెతను సుమతీ శతక కర్త బద్దెన - ఓడలమీద బండ్లు, బండ్లమీద ఓడలు వచ్చినట్లు ఐశ్వర్యం వెంట

దారిద్ర్యం, దారిద్ర్యం వెంట ఐశ్వర్యం వస్తాయని చెబుతూ —

కం॥ ఓడలఁ బండ్లను వచ్చును
ఓడలునా బండ్ల మీఁద నొప్పుగ వచ్చునె
ఓడలు బండును వలెనే
వాడంబడుఁ గలిమి లేమి వసుధను సుమతీ!

ఉపయోగించాడు.

అలాగే మారద వెంకయ్యగారు తన భాస్కర శతకంలో —

ఒక్కోసారి నీటిలో పడవల మీద బండ్లు, మెరక భూమిపై బండ్ల మీద పడవలు రావడం కద్దు. అలాగే అవసరాన్ని బట్టి బంధువులు ఒకరికొకరు సహాకరించు కోవడం మంచిది. ఇది బంధుత్వ ఫలమని చెబుతూ —

ఉ॥ అక్కరలిపాటు వచ్చు సమయంబునఁ జుట్టములొక్క రొక్క
న్మక్కువనుద్ధరించుటలు మైత్రికి జూడగ యుక్తమేసుమీ
యొక్కట నీటిలో మెరకనోడల బండ్లును బండ్లనోడలన్
దక్కక వచ్చుచుండుట నిదానముగాదె తలంప భాస్కరా!

ఈ సామెతను ఉపయోగించాడు. కాని అన్నమయ్య ఈ సామెతను ప్రయోగించిన సందర్భం వేరు. శృంగార నాయిక అయిన పద్మావతి ప్రియుడైన శ్రీనివాసుడు తన చెంత చేరే వరకు ప్రియాలు పలికి, చేరిన మీదట అతనితో సేవలు చేయించుకొంటున్న దృశ్యాన్ని చూసిన అన్నమయ్య శ్రీనివాసునిపై జాలిపడి —

'ఓడలు బండ్లవచ్చు నాక్కవేళ దానికేమి
కూడిన మీరధంబు గాని కూడనిలేదు

నీవు విచ్చేసిన దాఁకా నెలఁత ప్రియము చెప్పే
సేవలు నీవాకెకిఁకఁ జేయవలసె
తావులఁ దగులయిన దాఁకానేపో యెవ్వరికి
యేవలఁ జొరకలోఁ తెలియఁగ రాదు' [30-101]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. ఈ సామెతలోని భౌతికార్థం ఇదే అయినా తాత్త్వికంగా చూస్తే - జీవితనౌక సక్రమంగా సాగితే అదృష్టం ఫలించి సామాన్యుడు కూడా ధనవంతుడయిపోతాడు. లేదా జీవననౌక సంసార సముద్రంలో మునిగిపోతే ఎంత ధనవంతుడైనా సామాన్యుడైపోతాడని తెలియ జేస్తుంది.

<u>కలగన్న చోటికి గంప యెత్తిన యట్లు</u> :- కలలో కనబడిన వస్తువు వుండే స్థలానికి గంపతో సంసారాన్ని ఎత్తుకొనిపోవడం అంటే అసంభావ్యమైన దానికి ఆశపడటం అని అర్థం.

మనం నిద్రపోతున్నప్పుడు కల నిజమే అనిపిస్తుంది. నిద్రనుంచి మేల్కొన గానే ఆ కల వట్టి కల్ల. సాధారణంగా అంతా బూటకం అని చెప్పడానికి, గతంలోని క్లిష్ట సమస్యల్ని, మరచిపొమ్మని చెప్పడానికి 'అంతా ఒక కలగా భావించుకోండి' అని చెబుతుంటారు. అన్నమయ్య లోకవ్యవహారంలోని ఈ ప్రసిద్ధమైన సామెతను

తన సంకీర్తనలో సందర్భానుసారంగా ప్రయోగించి రక్తి కట్టించాడు. ఒక స్త్రీ తనను ఒక పురుషుడు ఎప్పుడో, ఎక్కడో ఒకనాడు ప్రేమతో క్రీగంట చూశాడట. అది ఇప్పుడు తెలుసుకొని ఆ స్త్రీ మన్మథవేదనలతో అలసిపోతున్నది. ఇది ఎలా ఉందంటే అవాస్తవమైన కలలో కనిపించిన తనకు నచ్చిన బోటికి తట్టతో సంసారాన్ని తరలించినట్లుగా ఉందని అన్నమయ్య భావించి ఆ సన్నివేశాన్ని గూర్చి చెబుతూ —

కలగన్న బోటికిని గంప యెత్తిన యట్లు
అలపు మీఱిన దెట్లనమ్మా

ఎలయింపు గడకంట నెన్నడో వొకనాడు
చెలఁగి తను నతఁడు చూచిన వాఁడట
పొలఁతి యది దలఁచి యుప్పగు మదన వేదనల
నలసీ నికనెట్లనమ్మా [12-64]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

'కలగన్న బోటికి గంపఁ గొంపోవ
ఫలసిద్ధి యగుటెల్ల భాగ్యంబు గాదె'

అన్నది పాల్కురికి సోమనాథుని [కన్నప్ప కథలో] ప్రయోగం.

<u>కాలిన పుండ్లలో ఉప్పులు చల్లుట</u>:— మానవుడు శరీరంపై కాలిన పుండ్ల బాధకే తట్టుకోలేక విలపిస్తుంటే అందులో ఉప్పులు చల్లితే బాధ ఎంత తీవ్రతరంగా

ఫ్రంటుందో ఊహించవచ్చు. ఒక కష్టానికి ఇంకొక కష్టం తోడై. మనిషి సగ మతం అవుతున్నప్పుడు ఆ పరిస్థితిని వ్యక్తం చేయడానికి ఈ సామెతను వాడుతుంటారు.

అన్నమయ్య శృంగార సంకీర్తనల్లోని నాయిక అలమేల్మంగ. నాయకుడైన శ్రీనివాసుడు శృంగార ప్రియుడు. ఒక్క నాయికతోనే కాక అనేక మంది స్త్రీలతో సరసాంగత్యాలు చేసే దక్షిణ నాయకుడు. నాయిక అసలే తన ప్రియుడు తన దగ్గరకు రాలేదని బాధపడుతుంటే సిగుగుపోగుగు చెలికత్తెలందరూ తన చుట్టూచేరి తన ప్రియుడు చేసిన పరస్త్రీ సరససల్లాపాలను, చేష్టలను గూర్చి చెబుతుంటారు. అప్పుడు నాయిక ఈ సామెత ద్వారా తన మానసిక వ్యధను వ్యక్తం చేసి ఇలాంటివి చెప్పకుండా తొలగిపొమ్మని మందలించే సందర్భంలో అన్నమయ్య —

చెప్పకు చెప్పకు నాకు సిగ్గయ్యీనిఁక నేల
నొప్పి సేసె నాతఁడింత నొచ్చితి నేను
కప్పిన బోవ్రసేఁతలు కాలిన పుండ్ల లోన
నుప్పులు చల్లక తలరోసేతులు [12-33]

అనే సంకీర్తనలో ఈ లోక ప్రసిద్ధమైన సామెతను సమన్వయించి చెప్పాడు.

<u>కుమ్మరికి</u> నొక యేఁడు గుదియ కొక నాడున్నను :— అన్నమయ్య భగవన్నామ మహిమను ప్రశంసిస్తూ — ఎవరు ఎన్ని దారుణమైన పాపాలు చేసినప్పటికీని భగవంతుని పేరు పలికితే చాలు ఆ పాపాలన్నీ 'కుమ్మరికి ఒక యేడు గుదియ

కొక్కు రాజు' వలె బద్దలౌతాయి. అంటే కుమ్మరి ఒక సంవత్సర కాలం కష్టపడి తయారు చేసిన కుండల్ని కర్రతో కొన్ని నిముషాల్లో పగలగొట్టవచ్చు. అలాగే మానవుడు యేళ్ల తరబడి చేసిన పాపాలు విష్ణునామస్మరణ చేత పటాపంచలౌతాయని చెప్పే సందర్భంలో —

'ఇమ్మయిన పాపంబులెన్ని వలసిన బ్రాణి
సమ్మతంబున జేయ జాలంగా కేమి
కుమ్మరికి నొక యేడు గుదియ కొక నాడన్నను
నమ్మి తలంచిన విష్ణునామంబు చేత' [1-64]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

'గతము చేసినట్టి కర్మ బంధములన్ని
పరిసిపోవు సత్య గురుని వలన
కుమ్మరి కొక యేడు గుదియకు నొక నాడు'

అని వేమన ప్రయోగం.

కూరవండి కసవేర గూడదు:— కూర వండక ముందు కసవేరడం తగిన పని. వండిన తర్వాత కుదరని పని. ఇది ఈ సామెతలోని సామాన్యార్థం. కానీ ఇక్కడ ఈ సామెతకు అర్థం అదికాదు. శృంగార ప్రియుడైన శ్రీనివాసుని చేష్టలకు విసిగిపోయి నాయిక నాయకునికి బుద్ధి చెప్పడానికి ప్రయత్నిస్తున్నది. కాని ప్రియుడు తన సరసన చేరేసరికి నాయిక సగం కరిగిపోయి— 'ఇంక నిన్ను తప్పుపట్టడం ఏముందిలే' అంటుంది. ఈ సందర్భంలో అన్నమయ్య —

'కూరవండి కసవేరం గూడదు నాకు నయితే
యేరా నిన్ను గూడి యింకాం సెగ్గ పట్టేనా
నీరు వంక తుంగ వంటిని మనసెందుండినాను
ఆరయుగ నేనింత నడ్డ పెట్టేనా' [25-427]

అనే ప్రసిద్ధమైన సామెత ద్వారా ఆ భావాన్ని స్ఫురింపజేసాడు.

<u>కొండ దవ్వటు యెలుక కొరకా:</u>— లోక వ్యవహారంలో 'కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు' అని అంటుంటారు. అధిక శ్రమ చేసి అల్ప ఫలితాన్ని పొందినప్పుడు ఈ సామెతను వాడుతారు. అంత ఎత్తైన కొండను త్రవ్వితే అందులో నిధులు కనిపించాలి గాని పాడుబడిన గోడల కలుగుల్లో కనిపించే ఎలుక కనిపించడం దురదృష్టకరం. మానవునికి ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదురౌతుంటాయి. మానవుడు వాటిని అధిగమించలేక తపిస్తూ జీవితాన్ని వృథా చేసుకుంటూ ఉంటాడు. దైవాన్ని నమ్మి అతన్ని ధ్యానించి కష్టాలు పోగొట్టుకోవాలని ఆలోచించడు. అందువల్ల అన్నమయ్య అలాంటి మానవులకు శ్రీ వేంకటేశ్వరుని సేవించి ఆపదల నుంచి తప్పించుకోవాలని జ్ఞానబోధ చేయడానికి ఈ సామెతను ప్రయోగిస్తూ—

'కొండ దవ్వటు యెలుక కొరకా తాం
గొండ యెక్కుటు దిగుట కొరకా
కొండల కోనేటి పతిం గొలిచి తనదు
నిండి వాపద లెల్ల నీంగవలెంగాక' [1-115]

అనే సంకీర్తన రచించాడు.

కొలిమి గూటిలో సూదులమ్మటః— సూదులు తయారు చేసే కొలిమి గూటిలోనే సూదులమ్మబోవడం. అంటే పనిగాని పని, వృథా ప్రయాస అని భావం. దక్షిణ నాయకుడైన స్వామి ఎక్కడెక్కడో తిరిగివచ్చి ఏవో కుంటిసాకులు చెప్పే సందర్భంలో నాయిక తన వద్ద ఈ సాకులు సాగవని నాయకుని ఉద్దేశించి చెలికత్తెలతో పలికే ఘట్టంలో అన్నమయ్య —

'కొమ్మ చూడవే కొలిమి గూటిలో
నమ్మేడి సూదులె యదేవీడు
ఎమ్మెలు నెరపుచు నెక్కడ దిరిగో
నమ్మిక బొంకుల నను సొలసీని' [12-124]

ఈ లోక ప్రసిద్ధమైన సామెతను ప్రయోగించాడు.

గాలప్పుడు తూర్పెత్తక తాను విడిచి మఱచిన వెనక వెదకితే గలదాః— మన పెద్దలు మనకు ఎప్పటికప్పుడు ఆయా సమయాల్లోనే పనులు చక్కబెట్టుకోవాలని, ఆలస్యం అమృతం విషమని, దీపం వుండగనే ఇల్లు చక్కదిద్దుకోవాలని అనేక సామెతల ద్వారా చెబుతుంటారు. అలాగే అన్నమయ్య కూడా మానవుడు అహంకారి కాకముందే, జ్ఞానిగా వున్నప్పుడే హరిని తెలుసుకోవాలని, గాలి వున్నప్పుడే తూర్పార పట్టాలని, గాలి ఆగిపోతే అది సాధ్యం కాదనే పోలికతో మూఢునికి

సంసార లంపటం సహజంగా వుండేదే అయినా శరీరం వుండగానే ఇహలోక బాధలు అనుభవిస్తూ సంసార జీవితంలోనే పరలోక సౌఖ్యాన్ని కూడా సాధించాలని చెబుతున్నారు. సంసారంలో పడినవాడు పాప కృత్యాలు చెయ్యడం తప్పనిసరి. అయినప్పటికీనీ తెలివి కలిగి పుణ్యాలే చెయ్యడం మంచిది. వెన్నెల బాగా వున్నప్పుడే అల్లో నేరేళ్ళు పాడుకోవాలని, గడచిపోయిన నిన్నటి రోజు ఈ రోజు రాదని, వదల్లేని ఇంద్రియాల పెనుగులాట ఈ ప్రాణికి ఎప్పుడూ ఉండేదేనని, శరీరంలోని సత్తువ పోయిన తర్వాత భక్తిని సాధించడం సాధ్యం కాదని, అందువల్ల ముందే మోక్షాన్ని దాసకోటి ద్వారా సంసార తరుణోపాయాన్ని తెలుసుకోవాలని, ఉపేక్షిస్తే ఉత్తమ గతి లభించదని చెప్పే సందర్భంలో —

'చదువులోనే హరిని జట్టి గొనవలె, గాక
మదము గప్పిన మీద మగుడనది గలదా

జడమతికి సహజమే సంసార యాతన యిది.
కడు నిందులో బగము గడియించవలె, గాక
తొడగి గొంప్పుడు తూగ్యెత్తక తాను
విడిచి మరచిన వెనక వెదకితే, గలదా' [1-449]

అనే సంకీర్తనలో అన్నమయ్య ఈ సామెతను ప్రయోగించాడు.

<u>గోరు చుట్టుపై</u> రోకటి పోటు:- తగిలిన గాయంపైనే మరొక దెబ్బ తగలడం అని అర్థం. ఏదైనా కష్టం వచ్చి అదిపోకముందే మరొక కష్టం వచ్చి పడినప్పుడు

ఈ సామెతను వాడుతారు. గోరుచుట్టు బాధ భరించటం చాలా కష్టం. అలాంటి గోరుచుట్టుతో బాధపడుతుంటే అదే వేలి మీద రోకటిపోటు పడితే ఇక ఆ తీవ్రమైన బాధ చెప్పనలవి కాదు.

నాయిక విరహతాపాన్ని వర్ణించే సందర్భంలో అన్నమయ్య ఈ సామెతను ఉపయోగించాడు. నాయిక అసలే కోమలి. దానికి తోడు విరహతాపం పెరిగింది. చను గుబ్బల భారమే మోయలేక పోతుంటే వాటిపైన పోకలంతేసి ముత్యాల సరాలు తాపాన్ని పెంచుతున్నాయి. ఆ పరిస్థితిని అన్నమయ్య —

పోఁకలంగనేసి ముత్యపుఁసరులు కంటసరులవి
వేఁకపు గుబ్బల మీఁద వేఁగుఁ గాక మానునా
కాఁకల నడుము చిక్కెఁగదె గోరుచుట్టుపై
రోఁకటిపోటాయ నమ్మరో తరుణి [12-238]

అనే ఈ సామెత ద్వారా ఆ భావాన్ని స్ఫురింపజేసాడు.

<u>తినదిన వేమైన తీపగును</u>:— 'అనగనగ రాగమతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు'

అని వేమన చెప్పిన పద్యం ప్రసిద్ధమయింది. పాడగా పాడగా రాగం ఇంపుగా ఉంటుందని, తినగా తినగా వేపాకు తియ్యగా ఉంటుందని ఈ పద్య భావం. భవ బంధాలనే అజ్ఞానాంధకారంలో ఉన్న మానవుడు ఈ లౌకిక బంధాలే శాశ్వతమను కుంటాడు. ఒక వేళ అశాశ్వతమని తెలిసినా వాటినుండి బయటపడలేడు.

అయినా ప్రయత్నించి శ్రీహరి దాస్యంతో అజ్ఞానాంధకారాన్ని పోగొట్టుకోవచ్చు. దీనికి మానవుడికి మనసు రాదు. మనసు రానప్పటికీ హరిసేవకు అలవాటుపడితే క్రమేణా అందులోని సుఖం తెలిసివస్తుంది. ఆ సుఖం క్షణికమయింది కాదు. శాశ్వతమయింది. ఈ విషయాన్ని అన్నమయ్య —

'మనసు రానివైన మంచివి చేసుకొంటే -
తినఁదిన వేమైన తీపవును
తనిసి శ్రీ వేంకటేశు దాసాన దాసుఁడైతే
యెనయుచునే పని కెదురేలేదు' [1-417]

అనే లోక ప్రసిద్ధమైన సామెత ద్వారా తెలియజేశాడు.

దేవుడిచ్చినా పూజారి వరమీడు :- అన్నమయ్య మహిమాన్వితుడు. అతని నోటి వెంట వచ్చిన మాట అక్షరాల జరిగేది. ఈ మాహాత్మ్యం ఆ నోట ఈ నోట ప్రాకినది. అన్నమయ్య మహిమలను విన్న ప్రజలు తండోపతండాలుగా వచ్చి వారి వారి కోర్కెలను తీర్చమని వెంటబడి ప్రార్థించేవారు. దానితో అతని సంకీర్తన యాగానికి ఆటంకం ఏర్పడేది. తన చుట్టూ చేరి కోరికలను అడుగుతున్న ప్రజలతో విసిగి వేసారిన అన్నమయ్య —

'పొసఁగ దేవుఁడిచ్చినా పూజారి వరమీఁడు
విసిగి నీవిడిచినా విడువరు లోకులు
కొసరేరు ముసరేరు కోరిక దీర్చుమనేరు
మసలేరి [illegible] [1-220]

అని తాను బంధాలు తెంచుకున్నా లోకులు తనను వదులటం లేదని తన బాధను ఈ ప్రసిద్ధమైన సామెత ద్వారా స్పష్టం చేసాడు.

నీటికొలదే తామర:— తామర నీరు ఎంతెంత ఎక్కువగా ఉంటే అంత ఎదుగుతుంది. నీరు బట్టి తామర వ్యాప్తి చెందుతుంది.

దివ్య నాయిక అయిన అలమేలుమంగ శృంగారమూర్తి అయిన శ్రీనివాసుని ఉద్దేశించి ప్రణయకోపాన్ని చూపిస్తూ—

'నీటి కొలఁదీ తామెర నీ వేఁమన్నా దిట్టవే
మాటనీ వాడినంతే మామాఁగు మాటు
గాఁటమై నే నూరఁగల కతలు నీతో వాడితే
యేఁటికి మాతో నిది యేల సేసేనవా' [22-256]

నీ మాటలను బట్టే నా మాటలు అని పలికే సందర్భాన్ని అన్నమయ్య ఈ లోక ప్రసిద్ధమైన సామెత ద్వారా తెలియజేసాడు.

పండిన పండ్లు తొడిమ బాసి ఘోడిన యట్లు:— తొడిమ నుండి ఊడి నేల రాలిన పండ్ల మాదిరిగా ప్రతి వారికి మరణం తథ్యం అంటూ—

'పండిన పండ్లు తొడిమఁ బాసి ఘోడిన యట్టు
అండనే మరణము అందరికి పరిరే' [2-140]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పరుసము సోకక పసిడౌనా :— పరుసము అంటే బంగారాన్ని పరీక్షించే రాయి. పరుస వేదిని సోకితేనే బంగారం ప్రకాశించేది, బంగారంగా పరిగణింపబడేది. కాబట్టి మానవుడు పరుస వేది వంటి పురుషోత్తముని [illegible] నపుడే అజ్ఞానంలో పడక బుద్ధి గలిగి మేలిమి బంగారంలా ప్రకాశించేది. అనే విషయాన్ని తెలియజేయడానికి అన్నమయ్య —

'పరుసము సోకక పసిడౌనా
పురుషోత్తముడే బుద్ధిచ్చు గాక' [3-75]

అనే సామెతను ఈ సంకీర్తనలో ప్రయోగించాడు.

పాలు పాలే నీరు నీరే :— ఈ సామెత లోక వ్యవహారంలో బాలా ప్రసిద్ధమయింది. పాలు విలువైన పోషక పదార్థం. నీరు ఎక్కడైనా లభించే సాధారణ పదార్థం. ఈ రెండూ సమానం కావని ఈ సామెతకు అర్థం. అన్నమయ్య పద్మావతిని పాలతో పోల్చి, సవతుల్ని నీళ్లతో పోల్చాడు. కాబట్టి పాలవంటి పద్మావతితో నీళ్లవంటి సవతులు సాటి రారని భావం. చెలికత్తెలు శ్రీనివాసుని మందలిస్తూ పట్టపుదేవి అయిన పద్మావతితో సవతులు సరితూగ గలరా! అని పలికే సందర్భంలో —

'ఏల మీకులు సేసేవు వొందరి జూపి మమ్ము
పాలుపాలే నీరు నీరే పలుకులేమిటికి' [27-214]

ఈ ప్రసిద్ధమైన సామెత ద్వారా ఆ భావాన్ని స్ఫురింపజేసాడు.

<u>పిండెంత నిప్పటినంతే</u> :— ఈ సామెత కూడా లోకవ్యవహారంలో బాగా ప్రసిద్ధి మైనదే. మనం ఎంత కష్టపడతామో అంతే ఫలితం వస్తుంది అనటానికి సాధారణంగా ఈ సామెతను చెబుతుంటారు. మనం ఎంత పని చేస్తామో అంతే కూలీ వస్తుందని, తాను భగవంతుని ఎంతగా ప్రార్థిస్తే అంతగా సుఖపడతాడని చెప్పడానికి అన్నమయ్య ఈ సామెతను —

'తలపులో హరి నెంత దలచె నేఁడే వాని —
కలిమియు సుఖమును గలదంతే
తులదూచ బైఁడెంత తూకము నంతే
నెంజొన్న పిండెంత నిప్పటి నంతే' [1-313]

అనే సంకీర్తనలో ప్రయోగించాడు. (వరి పిండి పాకంతో చేసిన అరిసెలను రాయలసీమ ప్రాంతంలో నిప్పటి అంటారు)

"దయజూడుండని గొందరాడుదురు; నిత్యంబు నిమ్మం గొల్చుచున్
నియమంబెంతో ఫలంబు నంతియె గదా! నీ వీయ పిండెంతో అం
తియ కానిప్పట్టి కిం దలం బనన బుద్ధిం జూడ నేలబ్బు, స
త్క్రియలన్నిన్ను భజింప నిష్ట సుఖముల్ శ్రీకాళహస్తీశ్వరా!"

అనే పద్యంలో మహాకవి ధూర్జటి ఈ సామెతను ప్రయోగించాడు.

<u>పిచ్చుకపై బ్రహ్మాస్త్రము</u> :— పిచ్చుకను చంపడానికి చిన్న వడిసెల రాయి చాలు. అలాంటి దాని కోసం బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించవలసిన అవసరం లేదు.

బలహీనుడి మీద బలమైన ఆయుధాన్ని ప్రయోగించేటప్పుడు లోకంలో ఈ సామెతను వాడటం పరిపాటి. కాబట్టి 'హరీ' అని నోరారా ఒక్కసారి అంటేనే చాలు సర్వపాపాలు హరించుకు పోతాయి. దానికోసం ఐశ్వర్యాన్ని అర్పించి స్తుతించవలసిన శ్రమ అవసరం లేదని చెబుతూ అన్నమయ్య —

'హరి యను నొడిగిన నరునే గెలిచి పాపము
సిరుల నేమతి సేయఁగఁ గలవా
పరగిన పిచ్చుకపై బ్రహ్మాస్త్రము
దొరకని పోరకే తొడిగిన యట్లు' [3-574]

అని సూక్ష్మంలో వున్న మోక్షాన్ని ఈ సామెత ద్వారా స్పష్టం చేసాడు.

<u>వెన్న వట్టుక నెయ్యి వెదకేరు</u>:— వెన్నను అరచేతిలో పెట్టుకొని నెయ్యికోసం వెదకినట్లు కొందరు శ్రీహరిని తమ చెంతనే పెట్టుకొని ఎక్కడెక్కడో వెతుకుతుంటారని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'అయ్యో వారి భాగ్యమింతే కాక
నెయ్యపు వెన్న వట్టుక నెయ్యి వెదకేరు' [2-33]

ఈ సామెతను తన సంకీర్తనలో ప్రయోగించాడు. అలాగే వేమన కూడా ఈ సామెతను —

'కరములందు తమరు గంగాధరుని బట్టి
తీర్థములకు బోయి తిరుగు చుండ్రు
వెన్నబట్టి నెయ్యి వెదకిన చందంబు'

'వెన్న చేత బట్టి వివరంబు దెలియక
ఘృతము గోరునట్టి యతని భంగి
తాను దైవమయ్యు దైవంబు దలచును'

అనే పద్యాల్లో ఉపయోగించాడు.

శిరసుండగా మోకాల సేస వెట్ట వచ్చునా :- అన్నమయ్య అలమేల్మంగా శ్రీనివాసుల దివ్య శృంగారాన్ని అనేక సంకీర్తనల్లో వర్ణించాడు. దక్షిణ నాయకుడైన శ్రీనివాసుడు చెలికత్తెలతో సరసాలాడేటప్పుడు చెలికత్తె నాయకుని సోద్యంగా మందలిస్తూ – 'నీకు మాతో సరసాలెందుకయ్యా నీ భార్య పద్మావతి తోనే సరసాలాడవచ్చు కదా!' అని చెప్పే సందర్భంలో అన్నమయ్య ఈ సామెతను –

'శిరసుండ మోకాల సేస యేటికి
సరసము లాకె పైనే చల్లరాదా నీవు' [25-441]

అనే సంకీర్తనలో ప్రయోగించాడు. శరీర అవయవాల్లో ప్రధానమయింది పూజార్హమయింది శిరస్సు. అలాంటి శిరస్సు మీద కాకుండా మోకాలిపై అక్షతలు చల్లి నమస్కరించడం అజ్ఞానమని సామాన్యులకు బోధపడేలా చెప్పాడు.

5.2. బింబ ప్రతి బింబాలకు సమన్వయం

అంగడి మీద చేతులు, అత్త మీద కన్ను [లోకంలో వున్న సామెత]

చేతులాకటి మీదట చిత్త మొకయందు [అన్నమయ్య సామెత]

మానవుడికి తినగా తినగా గారెలు చేదు అయినట్లు శ్రీ వేంకటేశ్వరుని సేవ చెయ్యగా చెయ్యగా కొన్నాళ్ళకు సంసారమంత రుచించదని, కాని ఏది మంచి అనేది అందరికీ తెలిసిందేనని, అయినా సరే మానవుడు దేవుడి దగ్గర వున్నా మనసు సంసారంపైనే ఉంటుందని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'నీతితో శ్రీ వేంకటేశు నిత్య సేవ కొన్నాళ్లు-
కీతల సంసారమంత యితవుగాదు
ఆతఁడెట్టు యివి యెట్టు అందరూ నెఱఁగినదే
చేతులొకటి మీఁదట చిత్తమొక యందు' [2-92]

ఈ సామెతను సంకీర్తనలో ప్రయోగించాడు.

అమ్మే దొకటి అసిమిలో దొకటి [లో.సా.]

దేహమందొకటి అతుమలో నాకటి [అ.సా.]

పగలు, రాత్రి అనే రెండు మూలికలు ఒకటి మనసులో రెండోది శరీరంలో వున్నాయి. మనసులో ఉన్న వెలుగు శ్రీహరి, దేహంలో వున్న చీకటి యింద్రియాలని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'రెండు మూలికలు రేయిఁబగలు నున్నవి
అండ దేహమందొకటి అతుమలో నాకటి' [1-452]

అనే సంకీర్తనలో ఈ సామెత ప్రయోగించాడు.

ఏనుగు మింగిన వెలగపండు వలె [లో.సా.]

ఏనుగు తిన్న వెలగపంటి చేసము [అ.సా.] కొబ్బరికాయలోనికి నీరు వచ్చి చేరిన

విధంగా రాగలమేలు తనంతట తానే వచ్చి చేరుతుందని, పోవలసిన కాలం దాపురించి నప్పుడు సంపద తనంతట తానే ఏనుగు మింగిన వెలగపండులోని గుజ్జు మాయమైన విధంగా పోతుందని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'అలనారి కడుపుఁ గాయకు నీరు వచ్చిన యట్టు
తలఁచి రాఁగలమేలు తన్నుఁ దానే వచ్చురే
అలినేనుగు దిన్న వెలఁగ పంటి బేసము
వలెనే పోఁగల వెల్లవడిఁ దానే పోవురే' [2-140]

అనే సంకీర్తనలో ఈ సామెత ప్రయోగించాడు. ఇదే సామెతను, ఇదే భావాన్ని సుమతి శతక కర్త —

'సిరిదా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరిదాఁ బోయినఁ బోవును
కరిమ్రింగిన వెలగపండు కరణిని సుమతీ'

అనే పద్యంలో చెప్పాడు.

కంచే చేనుమేసినట్లు [లో.సా]

కొరడల మొయిలు మేసినట్లాయె [అ.సా] అలమేలు మంగ పూర్వ మీద నిలుచున్న పదహారేండ్ల యువతి. ఆమె అందచందాలు చెప్పనలవికావు. అవి అందరికి ఆకర్షణలై నిలిచాయి. ఆమె వక్ష స్థలంపైన వున్న తెల్లని పెద్ద పైట ఎలా వుందంటే—

కుంకుమతో బుగ్గను కడిగేటప్పుడు కురిసిన చెమటలు కొండకు కొంగులను మేఘాలు మేసినట్లుందని వర్ణించే సందర్భంలో అన్నమయ్య —

'చెప్పఁ గొలఁదులు గావు చెలియ సింగారము
చొప్పుగా నిందరికి సూచనై నిలిచె

వెలఁది పూవుల మీఁది వెలిపెంపు పన్నీటివిడె
యెలమిఁ బూసిరి యెట్టున్నది
కురిసి పతిఁ గరఁగఁగాఁ గురిగా స్వేదమెల్లా జారీ
మెలఁగి కొండల మొయిలు మేసినట్లాయ' [25-559]

అనే సంకీర్తనలో ఈ సామెతను ఉపయోగించాడు.

కంబళ్ళలో అన్నం తింటూ వెంట్రుక లేరనేల [లో.సా]

గట్టి రాళ్ళలో మరి గండ్లేరనేల [అ.సా] గట్టి రాళ్ళలో మరికాస్త గట్టిగా వున్న పెద్ద రాళ్ళను వెదకినట్లు అన్నింటా అపరాధినైన నాలో మళ్ళీ తప్పులు వెదకటం ఎందుకు. నన్ను చూసి ఏ విధంగానైనా కాపాడక పోతే మరి నిన్ను ఘనుడిగా చెప్పడం వల్ల ప్రయోజనమేమున్నదని శ్రీవేంకటేశ్వరుని ఉద్దేశించి పలికే సందర్భంలో అన్నమయ్య —

'అట్టే సర్వాపరాధి నపరాధా వెంచనేల
గట్టి రాళ్ళలో మరి గండ్లేరనేల

నెట్టన శ్రీ వేంకటేశ నన్నుఁ జూచి కావుమంటే
ఇట్టే నిన్నుఁ గొలుచుటెందు కటవయ్యా [2-454]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదినట్లు [లో.సా]

వెంటిక వట్టుక పోయి వెసగొండ వాకుట [అ.సా] ముక్కు మూసుకొని ఉచ్ఛ్వాస నిశ్వాసాలను బంధించడానికి ప్రయత్నించడం ముళ్ళపై కూర్చొని సుఖంగా ఉన్నాననుకోవటం లాంటిది. అలాగే కర్మ మార్గంతో భగవంతుని సన్నిధి చేరుకోవడమనేది వెంట్రుకను పట్టుకొని కొండపైకి ఎగబ్రాకడం వంటిది. అందువల్ల భగవంతుని కృప పొందటానికి భక్తి మార్గమే సులభ సరణ్యమని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

" ఏవీ నుపాయాలు గావు యెక్కువ భక్తే కాని
దావతిఁబడక యిది దక్కితే సులభము

ముంటిపై సుఖమందుట ముక్కున మారుపు వట్టి
దంట వాయువుల గెలువఁ దలఁచేదెల్లా
వెంటిక వట్టుక పోయి వెసఁ గొండ వాకుట
వెంటఁ గర్మ మార్గమున విష్ణుని సాధించుట " [2-49]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. ఈ సామెత వేమన పద్యంలోను—

"ఏం సాధించినా ఎన్ని దమ్ములు బాసి
వేగి పోవునాడు నెక్కి వాడు
కుక్కతోక బట్టి గోదావరీదునా' అనే సామెతను పోల ప్రస్తావి.

కొత్త నీరు వచ్చి పాత నీరు కొట్టుక పోయినట్లు [లో.సా]
పాత చీర మార్చి కొత్త చీర గట్టినట్లు [అ.సా]

"వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతి నవాని దేహీ

నైనం ఛిందన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
నచైనం క్లేదయన్త్యాపోనశోష యతి మారుతః

అచ్ఛేద్యోయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ
నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః

అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి" [౨-౨౨,౨౫]
అని భగవద్గీత సాంఖ్యయోగంలో చెప్పబడింది.

శరీరం లోపలి జీవుడు నిత్యుడు. మానవుడు చినిగిన వస్త్రాలను వదలిపెట్టి క్రొత్తవాటిని కట్టుకొన్నట్లుగా కర్మఫలానుభవం ప్రాప్తి కాగానే జీవుడు జీర్ణమైన దేహాన్ని వదలిపెట్టి నూతన శరీరాలను ధరిస్తుంటాడు. ఆ జీవుడు ఆయుధాల చేత చంపబడడు. నీరు, గాలి, అగ్ని ఆ జీవుణ్ణి ఏమీ చెయ్యలేవు. అతడు స్థిరమైనవాడు. చలనం లేనివాడు. అంతటా వున్నవాడు. ఎంత ప్రయత్నించినా చూడటానికి, ఆలోచించడానికి సాధ్యం కానివాడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాల వికారాలు లేనివాడు. మొదలు లేనివాడు. ఆ జీవుడు శ్రీపతికి అధీనుడని తెలుసుకోవడమే నిజమైన తెలివి. అని జీవాత్మ పరమాత్మల యథార్థ స్థితిని తెలియజెప్పే సందర్భంలో అన్నమయ్య —

'దేహి నిత్యుఁడు దేహముల నిత్యాలు
యీహలనా మనసా యిది మరువకు మీ

గుడిఁ బాత చీర మాని కొత్త చీరఁ గట్టినట్టు
ముది మేను మాని దేహి మొగిఁ గొత్త మేను మోచు
అదనఁ జంపఁగ లేవు ఆయుధము లితని
గలిసి యగ్నియు నీరు గాలిఁ జంపఁగ లేవు [2-412]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడు ఉపదేశించిన విద్యాసారమే పై సంకీర్తనగా రూపుదిద్దుకున్నది.

గొర్రెల మందలో తోడేలు పడ్డట్లు [లో.సా]

గొరియలలోన పులి బొబ్బినట్లు [అ.సా] మానవుడు కొదవ లేకుండా కోటాన కోట్ల పాపాలు చేసినా హృదయం హరిమీద వుంటే పెద్దపులి గొర్రెల మందపై పడ్డట్లు పాపాలన్నీ తొలగిపోతాయని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'కొదలేని దురితములు కొండలును గోట్లును
చెదరకెప్పుడుఁ బ్రాణి చేయుఁగాకేమి
పొదరి గొరియలలోన పులి బొబ్బినట్లౌను
హృదయంబు హరిమీఁద నుండి నంతటను' [1-64]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రవేశపెట్టాడు.

గోటితో పోయే పనికి గొడ్డలెందుకు [లో.సా]

చేసన్న వచ్చే పనికి చెట్టు యేటికి [అ.సా] సైగతో సరిపోయే పనికి చేతులు కొట్టడం ఎందుకు పద్మావతి ఆసపడి నీవైపు చూస్తే వెడసరిగా ఆడిస్తావు. ఈమెను చూసి వేరొకతె ఇలాగే వున్నదంటావు గంధర్వ పుత్రను పుష్పాదితో సరిపోల్చుతారా అని చెలికత్తె నాయకునికి హితవు చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'ఆసపడి చూడఁగానే ఆడించేవు యెడమాట
చేసన్న వచ్చేపనికి చెట్టు యేఁటికి
యీసతిఁ జూచి యెవ్వతో ఇటులా వున్నదనేవు

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

గ్రామంబంత గజంబును మావటి వాడెక్కినట్లు [లో.సా]

మదించిన యేనుగను మావటీడు దిద్దినట్లు [అ.సా] మదించిన ఏనుగును మావటివాడు అంకుశంతో పొడిచి లోబరుచుకొని శిక్షణ యిచ్చినట్లు భగవంతుడైన నీవేనా మనసును నీవైపు తిప్పమని వేడుకొనే సందర్భంలో అన్నమయ్య —

'మదించిన యేనుగను మావటీఁడు దిద్దినట్టు
త్రిదశ వంద్యుఁడ నీవే తిప్పఁగదే మనసు' [3-107]

ఈ సామెతను ప్రయోగించాడు.

'లావుగల వాని కంటెను
భావింపగ నీతి పరుడు బలవంతుడౌ
గ్రామంబంత గజంబును
మావటి వాడెక్కినట్లు మహిలో సుమతీ' అని బద్దెన చెప్పిన పద్యం ప్రసిద్ధమయింది.

చెప్పుతో కొట్టి శఠగోపం పెట్టినట్లు [లో.సా]

తొలుత రాళ్లు వేసి తోడ బువ్వల వేయగ కలదా [అ.సా] ముందు రాళ్లువేసి తర్వాత పూలు వేసినట్టు పిలిచినప్పుడు రాకుండా పంతగించి తర్వాత వచ్చి మిక్కిలి ఆరాటపడటం ఎందుకు! ప్రణయ కోపంలో వృద్ధ నాయిక నాయకుని

ఉద్దేశించి చెలికత్తెతో పలికే సందర్భంలో అన్నమయ్య —

'పిలిచినప్పుడు రాక జాగుసేసి వెనక వచ్చి
యెలమి బైకొనగా నడురేతికి నాకు
తొలుత గాళ్ల వేసి తొగ పూవ్వుల వేయగ
కలదం అడిగేష్టైన కాసేవేలాను' [32-14.3]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

తానొకటి తలచిన దైవమొకటి తలచినట్లు [సామె]

నే నొకటి సేయబోతే నేరుపు వేరొకటాయ [అన్న] పద్మావతి వేంకటేశ్వరునికి నమస్కరించబోతే పైట జారింది. వెంటనే అతనితో నవ్వేసరికి చెమటలు కారాయి. ఆవేశంతో మాట్లాడేటప్పటికి వేడి నిట్టూర్పులు వచ్చాయి. ఇదెక్కడి వ్యవహారం నేనొకటి చెయ్యబోతే నేర్పు వేరొకటవుతుందని నాయిక పలికే సందర్భంలో అన్నమయ్య —

'నే నొకటి సేయబోతే నేరుపు వేరొకటాయ
నానెను వలపు వెల్లా నాడె నాడే అయ్యో

మొక్కబోగానే పో మురిపిన పయ్యెద జారె
గక్కన నీతో నవ్వగాగా గారె జెమటు
వెక్కసాన మాటాడగా వేడి నిట్టూర్పులు రేగె
యెక్కడి గొడవ మా యింట మండేనయ్యో [25-438]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. ఈ సామెతను పోలిన సామెతను వేమన —

'లోభ మోహములను ప్రాభవములు దప్పు
తలచిన పనులెల్ల దప్పిచనును
తామొక్కటి దలంప దైవమొక్కటి దల్చు' అనే పద్యంలో ప్రయోగించాడు.

దిల్లికి దిల్లీ పల్లికి పల్లీ [లో.సా]

జాజు జాజేగాక దిరిసెన పువ్వౌనా [అ.సా] లోక వ్యవహారంలో 'ఢిల్లీకి ఢిల్లీ పల్లికి పల్లీ' అనే సామెతను వాడుతుంటారు. అంటే దేనికి అదేగాని, అది ఇది కాదు. ఇది అది కాదనే ప్రత్యేక స్థితిని గూర్చి చెప్పడం ఈ సామెత ముఖ్యోద్దేశ్యం. నాయిక అయిన అలమేలుమంగ తన నాయకుడైన శ్రీనివాసునితో 'నీబుద్ధి నీదే కాని, నీ మార్గాన్ని వదలుకోవు' అని నిష్ఠూరంగా మాట్లాడే సందర్భంలో అన్నమయ్య —

'జాజు జాజే కాక దిరిసెపు బువ్వౌనా
నీ జాడెంతయిన నీవు మానేవా' [12-368]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల [లో.సా]

సూర్యుడొక్కడు మిక్కిలిని వెలుగగా
విలలేని దీపములు వేయునేమిటికి [అ.సా]

ఆకాశంలో సూర్యుడు చక్కగా ప్రకాశిస్తుంటే వెలిగేటి వెల్తు దీపాలతో పని ఏముంది అలాగే వెలవెల్లయిన శ్రీ వేంకటేశ్వరుడుండగా ఇతర దైవాలపై శ్రమ ఎందుకంటూ ఆ శ్రీనివాసుడే సేవింపదగ్గ దేవుడని నిదర్శనాలతో నిరూపించే సందర్భంలో అన్నమయ్య - .

'ఇలువేలు పొకఁడు హరి ఇంటనే ఘనుఁడుగా
పలు వేలు ఫలులతోఁ భ్రమయనేల
మెలఁగి సూర్యుఁడొక్కడు మిక్కిలివి వెలుఁగఁగా
వెలలేని దీపములు వేయనేమిటికి' [3-187]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

నుయ్యి తియ్యబోతే, దయ్యం బయటపడినట్లు [లో.సా]

నూతలు ద్రవ్వగబోతే బేతాళములు పుట్టె [అ.సా] అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరుని వ్యాజస్తుతి చేస్తూ రామాయణంలోని కొన్ని ఘట్టాల్ని పేర్కొంటూ దశరథుడు చేసిన పుత్రకామేష్టి లంకకు చేటుకావడం, విభీషణుడి బుద్ధి రావణుని సంహారానికి కారణం కావడం, మొదలైనవాటిని లోకులకు తెలియజేస్తూ నీటికోసం బావులు త్రవ్వబోతే పిశాచాలు బయటపడ్డాయని చెప్పే సందర్భంలో

'నూఁతులు ద్రవ్వఁగఁ బోతే బేతాళములు పుట్టె
కాఁతాళపు లోకులాల కంటిరా యీ సుద్దులు' [2-8]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పూలతో గూడ నార తలకెక్కినట్లు [లో.సా]

పూవుల వల్ల తుంగ తలకెక్కినట్టు [అ.సా] అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరుని ఘనతను స్తుతిస్తూ పువ్వుల వల్ల గడ్డి కూడా తలకెక్కిన విధంగా శ్రేష్ఠమైన మానవుని జిహ్వ నిన్ను తలచవలసి వచ్చిందని చెప్పే సందర్భంలో —

'బాపు బాపు దైవమా భావపు శ్రీవేంకటేశ
చూపులా యాతుమలో సుజ్ఞానమా
దోపుడు బూవుల వల్ల తుంగ దలకెక్కినట్టు
దాపుగు నాలికె నిన్నుఁ దలచఁగ వలసె' [3-440]

అనే సందర్భంలో ఈ సామెతను ప్రయోగించారు.

పూవులమ్మిన అంగడిలోనే కట్టెలు అమ్మినట్లు [లో.సా]

పూవులు ముడిచిన సిరసున కట్టెల మోచుట [అ.సా] మునుపు శ్రీపతికి నమస్కరించిన చేతులతో అర్హత లేని వారికి నమస్కరించడం పూలు పెట్టుకొనే తలమీద కట్టెలు పెట్టుకోవడం వంటిదని, కనుక వేంకటేశ్వరుని భక్తులు ఇతరులను సేవించరని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'మునుప శ్రీపతికి మ్రొక్కిన చేతుల
అనరుహులకు దండమనుట యెట్టు
మునుకొని పూవులు ముడిచిన సిరసున
కసవి కట్టెలు మోచి కాకయ్యేదా' [3-[illegible]]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పెరటి చెట్టు మందుకు రాదు [లో.సా]

<u>యింటి చెట్టు మందుగాదు</u> [అ.సా] నీకు నాతో అంటిముట్టి సరసాలెందు కయ్యా. ఈ రోజుల్లో ఇంటిలోని చెట్టు మందుగాదు. అన్యగని మాటలు చెబుతూ వెంట తిరిగే వాళ్ళే నీకు ఇష్టం అని నాయిక వేంకటేశ్వరుని ఉద్దేశించి ప్రణయ కోపంతో పలికే సందర్భంలో అన్నమయ్య —

'అంటి ముట్టి సరసాలేలయ్యా నీవు
యింటి చెట్టు మందుగాదు యీకాలము
వెంటఁదిరుగాడు వారే వేడుక నీకు నిన్ను
దంటవై నేనేమన్న దగవు దప్పేని' [3.3-163]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ముందునుయ్యి వెనక గొయ్యి [లో.సా]

<u>వెనక నుయ్యి తగరు ముందట</u> [అ.సా] మమకారం విముక్తి మార్గాన్ని దూరం చేస్తుంది. కానీ భగవంతుడైన నీ మీద మమత పెంచుకోకుండా వుండ లేక పోతున్నాను. అయితే మమత మంచిదో, మమత లేకుండా వుండటం మంచిదో నేను తెలుసుకోలేక పోతున్నాను. ఇది చూస్తే వెనుక బావి పొట్టేలు ముందర లేవట్లు నాకు దిక్కుతోచకున్నదని స్వామిని వేడుకొనే సందర్భంలో అన్నమయ్య —

'తలఁప వెనక నుయ్యి తగరు ముందట దీనఁ
దొలఁగ నాకుఁ దెరువు దోపఁ డేమిసేతు

మమకార[ము?] విముక్తి మార్గ దూరము నీపై
మమత సేయక నాకు మనరాదు
మమత మేలో నిర్మమత మేలో దీని
క్రమమున క్రమము నేఁగాన నేమి సేతు' [1-310]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

మేక పిల్లను చంకలో పెట్టుకొని ఊరంతా వెదకినట్లు [లో.సా]

ముడుపు కొంగున గట్టి మూల మూలల వెదకే [అ.సా] మొక్కు కొంగున కట్టి ఎక్కడ పెట్టానని ప్రతిమూల వెదకే మతిలేని వాడనయ్యాను వదలకుండా ఇక్కడ వేంకటేశ్వరుడు వుండగా చూడకుండా మందబుద్ధి గలవాడనయ్యానని ఆవేదన చెందే సందర్భంలో అన్నమయ్య —

'ముడుపు కొంగునఁ గట్టి మూల మూలల వెదకే —
వెడమతినై నే వెర్రినైతి
విడువ కిక్కడ శ్రీ వేంకటేశ్వరుఁ డుండ
పొడగానక మందబుద్ధి నేనైతి' [1-19] అనే సంకీర్తనలో

ఈ సామెతను ప్రయోగించాడు.

'అరుత లింగముంచి యడవుల దిరుగక
సర్వమయున కేగు పామరుండు
ముక్తిగాన నగునె మూఢాత్ముఁడగు గాక'

'మేక చంకబెట్టి మెలగుచు మందలో
భ్రమసి తిరుగు గొల్ల పగిది గాక
దైవ మొకఁడుగ వెఁగ దైవమనుచుఁ గల్గు'

అని వేమన ప్రయోగం.

'ఆత్మ దాగి యున్న యారాధ్యుఁ దెలియక
దేవ! దేవ! యనుచుఁ దిరుగ నేల
చంక మేక మఱచి జగమేల తిరుగుట'[1]

అని నీతి ముక్తావళిలోని ప్రయోగం.

మేడి పండు చూడ మేలిమై యుండును
పొట్ట విప్పి చూడ పురుగులుండు [లో.సా]

<u>మేడిపండు బొసమింతే</u> మేలు విప్పి చెప్పబోతే [అ.సా] చెలికత్తె నాయకుని మంచితనాన్ని గురించి నాయికతో చెబుతున్నప్పుడు నాయిక అతని మనస్తత్వాన్ని గూర్చి చెలికత్తెతో – మనసులోని మాట చెప్పటానికి నాకు నోరు రావటం లేదు.

1. 'నీతి ముక్తావళి', పుట:3

తన మూటరి చేష్టలు తనకు తెలియదా అని పలికే సందర్భంలో అన్నమయ్య —

'మేడి పండివోన మిండే మేలు విచ్చి చెప్పఁబోతే
పొడియుఁబంతము చెల్లెఁ బదవే బాలను' [28-25]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

'మేడిపండు జూడ మేలిమై యుండును
పొట్ట విచ్చి చూడ పురుగులుండు
బిరికివాని మదిని బింకమీలాగురా' అని వేమన ప్రయోగం.

వెన్న చేత బట్టుకొని నేయి వెదకనేల [లో.సా]

చేనద్దము వట్టి నీట జేరి నీడ జూచేవు [అ.సా] కానుక లిచ్చే నీ భార్య చేతిలోని కమ్మ పూవుబంతి తీసుకొని చాటుగా సేవ చేసే మరొకరిపై వేసే నటన అయిన నీ నేర్పు చేతిలో అద్దం పట్టుకొని నీటిలో నీడ చూసినట్లుందని చెలికత్తె నాయకుని మందలించే సందర్భంలో అన్నమయ్య —

'కానుకిచ్చే యాపె చేతికమ్మ పూవుబంతి దీసి
పూని కొలువు సేసే యాపెఁ బారిచి వేసేవు
నీ నటన యైనట్టి నేరుపెల్ల నిటిదో
చేనద్దము వట్టి నీటఁ జేరి నీడఁ జూచేవు' [22-422]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

వెన్నను వెన్నగా నూరినట్లు [లో.సా]

వెన్న నున్నగా నూర వెసనుక్కు గుండ్లేల [అ.సా]

విరహంలో వున్న వారికి పండు వెన్నెలలే మండుటెండలు. ఇక్కడ నాయిక ముందు నాయకుని తిరస్కరించి పంపింది ఆ తర్వాత విరహబాధను అనుభవిస్తూ ఈ వెన్నెలల ఎండలెక్కడ. మృదువైన నా శరీరమెక్కడ. ఈ బాధలకు నేనొక లెక్కా. సహజంగా అతి మెత్తనైన నవనీతాన్ని నున్నగా నూరటానికి ఉక్కు గుండ్లు అవసరం లేదు. అలాగే వేంకటేశ్వరుడు నన్ను లోబరుచుకొనేటందుకు ఈ బాధకు గురిచేయవలసిన అవసరంలేదు. వేంకటేశ్వరుడు నన్ను ఏమి చేసినా ఇన్నాళ్ళూ ఆరడి పెట్టనని నాయిక మదనపడే సందర్భంలో అన్నమయ్య —

'వెన్నెలల యెండలెంత వీరిడి నాదేహమెంత
యిన్నేసి పాట్లకెల్ల యెదురా నేను
వెన్న నున్నగా నూర వెస నుక్కు గుండ్లేల
నన్నుఁ దానేమి సేసినా నాలిఁ బెట్టినా' [22-124]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

5.3. అన్నమయ్య సామెతలు—సమన్వయం

<u>అటక ముంచినట్టి వేడి చెయ్యంటదు</u>:- 'అటక' అంటే కొబ్బరి చిప్పకు మూరెడు పొడవైన కొయ్యను అమర్చి తయారు చేయబడిన గరిటెవంటి పరికరం. ప్రాచీన తరాలలో లోహపు వస్తువుల తయారీ అంతగా లేదు కాబట్టి అందరూ కొయ్యతో తయారు చేయబడిన అటకలనే ఉపయోగించేవారు. అటకతో వేడి పదార్థాలు తోడుకొంటున్నాగాని ఆ వేడి చేతివరకు సోకదు.[1] అలాగే మనం చేస్తున్న పనులన్నీ మనకే చెందుతాయి గాని భగవంతుడికి చెందవు. అందువల్ల జీవుడు తాను పాపపు పనులు చేస్తూ పైగా అవి భగవంతుడే చేయిస్తున్నాడనుకోవడం అజ్ఞానమని చెబుతూ ఈ సందర్భంలో అన్నమయ్య --

'చేతులారఁ జేసేటి చేకొన్న కర్మానకు
ఘాతలఁ గర్తఁ గానంటే కట్టువడఁడు
ఆతల నటక ముంచినట్టి వేఁడి చెయ్యంటదు
జాతి దేహము మోఁచిన సహజమింతే' [2-288]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

అరయ బంచదార నద్దుక తినబోతే

<u>చేరరాని ముష్టి గింజ చేదేల మాను</u> :- పుట్టుకతో దేవుడిచ్చిన గుణాలు తప్ప ఎంత కష్టపడినా ఇతర గుణాలు రావు. ముష్టి గింజను పంచదారలో

---

1. అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ ఫణితులు 'పుట' 332.

అద్దుకొని తిన్నా చేదుపోదు. మాటి మాటికి ఎన్ని వేదములు చదివినా దుష్టుడికి కోప గుణం పోదు అని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'దైవము పుట్టించినట్టి తన సహజమే కాక
కోవిదునికైనా జాతిగుణమేల విడుచు

ఆరయఁ బంచదార నద్దుక తినఁబోతే
చేరరాని ముష్టిగింజ చేఁదేల మాను
సారమైన చదువు సారెసారెఁ జదివినా
గౌరవు దుష్టునికి కోపమేల మాను' [1-476]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. అలాగే — 'చేరి మూర్ఖుల మనసు రంజింపరాదు' అని భర్తృహరి సుభాషితం. 'ఎంత చదువు చదివి ఎన్ని విన్నను గాని హీనుడవ గుణంబు మానలేడు' అని వేమన ప్రయోగం.

ఆడి వచ్చిన బిడ్డని నపరాధి జేసి తల్లి
వోడక యన్నము పెట్టకుండ వచ్చునా :— తల్లి ఆటలాడి వచ్చిన బిడ్డను అపరాధిగా భావించి బిడ్డకు అన్నం పెట్టకుండా ఎలా ఉండకూడదో క్రీడాసక్తుడు చిలుకకు మాటలు నేర్పి అది మరల మరల వింతగా పలుకుతుంటే దాన్ని అదలించకూడదని, అలాగే అజ్ఞానం చేత సదా నీ పాదసేవ చెయ్యలేదని

నన్ను కాపాడకపోవడం తగదని అన్నమయ్య వేంకటేశ్వరుని వేడుకొనే సందర్భంలో ఈ సామెతను —

'ఆడి వచ్చిన బిడ్డని నపరాధిఁ జేసి తల్లి
వోడక యన్నము వెట్టకుండ వచ్చునా
వేడుక కాఁడు చిల్కకు వింత మాటు వెల్లా నేర్పి
ఆడినట్టే యాడి తాను అదలించవచ్చునా
. . . .
. . . .
తతినేఁ పనికి రాక తామసుఁడై వుండినా
గతియై శ్రీ వేంకటేశ కావకుండ వచ్చునా' [2-214]

అనే సంకీర్తనలో ప్రయోగించాడు.

ఆసఁ దల్లి దండ్రి మోము అట్టె చూచి శిశువులు
యేసుఖ దుఃఖములుఁ దామెరుఁగనట్టు :- పసిపిల్లలు ఆశతో తల్లి దండ్రుల ముఖాలు చూస్తూ ఏ విధమైన కష్టసుఖాలు ఎరుగనట్లే నిన్ను మనసులో ధ్యానించే మేము అఘమూ సుఖమూ తెలియని వాళ్ళమని శ్రీనివాసునితో చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'ఆసఁ దల్లి దండ్రి మోము అట్టె చూచి శిశువులు
యేసుఖ దుఃఖములుఁ దామెరుఁగనట్టు

'వాసుల శ్రీపతి మిమ్ము వడి నాత్మఁ దలఁచుక
యీసుల పుణ్యపాపము లెఱఁగ మయ్యా'

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ఈతకు మిక్కిలి లోతు:— ఈఁతకు మిక్కిలి లోఁతు లేనట్లు నాతోఁ నేస్తాలెల్లా చెల్లాయి. అంతకు మించిన సంతోషం ఇంకేమి వుండదు. ప్రియుని తన కనుసన్నల్లో పెట్టుకొని స్వాధీనంలో వుంచుకొన్న నాయికతో చెలికత్తెలు సరససల్లాపాలాడుతున్న సందర్భంలో అన్నమయ్య —

'ఈఁతకు మిక్కిలి లోఁతా యింతానేఁటే
చేఁత వెల్లాఁ జెల్లె నీకు చిగునవ్వు గాదా' [25-368]

ఈ సామెతను ప్రయోగించాడు.

ఈరుదియ్య పేను వచ్చుట:— ఈరు తీస్తున్న సమయంలో పేను కూడా రావడం అంటే ఒకపని చేస్తున్నప్పుడు దానికి విరుద్ధమైన ఫలితం రావడమో లేక అనుకున్న దానికంటే ఎక్కువ ఫలితం రావడమో జరిగిందని ఈ సామెతలోని సారాంశం. ఇక్కడ నాయికపై అలిగివున్న నాయకునితో చెలికత్తె — నీపై ప్రేమ కురిపిస్తున్న ఈమె నీపై వసంతం కూడా చల్లుతోంది. ఇంకా ఎందుకు గుబ్బి చూస్తావు. ఈరు తియ్యబోతే పేను కూడా అధికంగా వచ్చిన విధంగా బదులుకు బదులు చేయబోతే చేష్టలు ఎక్కువైనట్లుగా ఉంది అని చెప్పే

సందర్భంలో అన్నమయ్య —

'మారుకు మారు సేసితే మరికొంత యెక్కుడాయ
యీరు దియ్యఁ జేను వచ్చె నీక సేతే చింత

చనవున జవరాలు చల్లె నీపై వసంతము
కొన చూపుల నింతేలకొచ్చి చూచేవు

. . . .

. . . . [22-545]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ఎక్కిన వాని కేనుగు గుజ్జే కాదా :- భగవంతుని సృష్టిలో ఏనుగు అతి పెద్ద జంతువు. అంతటి ఏనుగునే మానవుడు తన శక్తియుక్తులతో వశం చేసుకొని ఎక్కి కూర్చుంటాడు. అలా ఎక్కనంత వరకు ఏనుగు ఎత్తుగానే వుంటుంది. ఎక్కిన తర్వాత మావటి వానికి ఏనుగు పొట్టిదే ఔతుంది. అలాగే భార్యను వశం చేసుకొన్న భర్తకు భార్య లోకువే అవుతుంది. అందువల్ల భార్య భర్తపై పెత్తనం చేసినా చెల్లదని చెలికత్తె నాయికకు హితబోధ చేసే సందర్భంలో—

'ఎంత్తైనా నెక్కిన వాని కేనుగు గుజ్జే కాదా
పంతమున మొగ వానిఁ బట్టి సేతురటవే' [27-406]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ఏరు నిద్దుర పుచ్చుట :- నిరంతరం ప్రవహించే యేటిని కొంతసేపు నిద్దుర పుచ్చడం సాధ్యం కానిపని. అలాగే నిత్య జాగరూకుని మోసగించడం అసాధ్యమని భావం. అన్యకాంతను కూడివచ్చిన శ్రీనివాసుడు తన ప్రేయసికి ఏవో కుంటిసాకులు చెప్పటానికి ప్రయత్నిస్తున్నప్పుడు పరస్త్రీ సంగమ గుర్తులు అతని ఒంటిపై గమనించిన ప్రేయసి – కల్లబొల్లి మాటలతో నన్ను మోసగించలేవు మేము నీకు తక్కువైన వారమా అని స్వాభిమానంతో పలికే సందర్భంలో అన్నమయ్య —

'వద్దు వోరా నీవు గడువచ్చి తడవాయనేరు
నిద్దుర పుచ్చేవు నేము నీకొలంది వారమా' [12-147]

ఈ సామెతను ప్రయోగించాడు.

కొంచక సింహముండేటి గుహనుండ వచ్చునా
పొంచి నక్కలకెల్ల బొక్క నే కాక :- మృగరాజు సింహం. అలాగే దేవాధిదేవుడు వేంకటేశ్వరుడు. అలాంటి దైవం మనసులో కొలువైనప్పుడు చిల్లర దేవుళ్లకు తావుండదనే విషయాన్ని చెప్పే సందర్భంలో —

'కొంచక సింహముండేటి గుహనుండ వచ్చునా
పొంచి నక్కలకెల్ల బొక్కనే కాక
అంచెల శ్రీ వేంకటేశు డాత్మలోనే వుండగాను
కొంచపు దైవాల పలువంచలవే కాక' [2-17]

అనే సంకీర్తనలో అన్నమయ్య ఈ సామెతను ప్రయోగించాడు.

గుడ్డి కుక్క సంతకుఁబోయి తిరిగిన

దుడ్డు పెట్టేకాక దొరకేనా :- ఏదో దొరికింది తిని కడుపు నింపుకొందామని గుడ్డి కుక్క సంతకుపోయి విచ్చల విడిగా తిరిగితే దానికి కర్ర దెబ్బలే గాని ఆహారం దొరకదు. అలాగే మూర్ఖుడైన మానవుడు ఎన్ని చదువులు చదివినా, ఎన్ని శాస్త్రాలు నేర్చినా ఆశ పెంచుకొని సంసార భవ బంధాల్లో పడి అలమటిస్తాడే గాని ఆశవదులుకొని బ్రతకలేడు. ఇలాంటి వారి నుద్దేశించి అన్నమయ్య-

'జడ్డు మానవుఁడు చదువఁ జదువ నాస
వడ్డివారుఁగాక వదలీనా
గుడ్డి కుక్క సంతకుఁ బోయి తిరిగిన
దుడ్డు పెట్టె కాక దొరకీనా' [1-198]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

చీకటింటనే దీపము గానవచ్చును :- శ్రీనివాసుడు నిత్య వసంతుడు. అతని ప్రవర్తనకు కోపించి నాయిక – నీ చేష్టలు నన్ను అడుగకుండా వూరుకుంటే అంతే చాలు. నేను శరీరం నీకు అప్పగించే ఆడదాన్ని. అంతకు మించి నిన్ను అన్యము కాదు అనగలనా. నీ గుణ గణాలు సంతలో ఎవరినైనా అడుగ రాదా. కోరి చేసుకొన్న నేను నిన్ను తీర్చి దిద్దగలనా. అందమైన నీ కౌగిట్లోని ఇల్లాలినైన నేను నీ తప్పులు ఎత్తి చూపగలనా. కాబట్టి వేంకటేశ్వరా నీ వీడ నీవే చూసుకోవే తప్పులు నీకే కనిపిస్తాయి. చీకటింట్లోనే దీపం కనిపిస్తుందని నాయకునితో పలికే

సందర్భంలో అన్నమయ్య —

'ఇమ్ముల నీ కాఁగిటిలో యిల్లాల నింతే నేను
కమ్మి నీపై పచ్చి చెప్పఁగలా నేను
నెమ్మది శ్రీ వేంకటేశ నీడ నాయము సేసవచ్చు
పమ్మి చీఁకటింటనే దీపము గానవచ్చును' [౨౦-౨౭౧]

ఈ సామెతను ప్రయోగించాడు.

'గుణవతి యగు యువతి గృహము చక్కగ నుండు
చీకటింట దివ్వె చెలఁగు రీతి
దీప యున్న యిల్లు దేవార్చన గృహంబు'

అని వేమన ప్రయోగం.

చీకటికి దీపమెత్తక పెద్ద వెలుగు లోపలికి వెలుగేలా:- చీకట్లోకి దీపం తీసుకొని వెళ్ళాలి గానీ పెద్ద వెలుగులోకి దీపం అవసరం లేదు. అలాగే ఆపదలో వున్న వాడికి అభయమివ్వాలి గాని సుఖంగా ఉన్నవాడికి అవసరం లేదు. అలాగే పెద్ద ప్రవాహంలో పడి కొట్టుకొని పోతున్న వాణ్ణి వెంటనే బయటికి లాగాలి గాని ఒడ్డునున్న వాణ్ణి ప్రక్కను లాగవలసిన అవసరం లేదు-అంటూ అన్నమయ్య —

'తెలియ చీఁకటికి దీపమెత్తక పెద్ద
వెలుగు లోపలికి వెలుఁగేలా

'అరయ నాపన్నుని కథయు మీ వసెఁ గాక
ఇరవైన సుఖిఁ గావనేలా
వలతఁ బోయెండి వాని వడిఁ దీయవలెఁ గాక
దరివానిఁ దివి యంగఁ దానేలా' [1-18]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

__చేదే తీపై నట్లాయ__ :- శ్రీనివాసుని దక్షిణ నాయక చేష్టలకు విరక్తి చెందిన పద్మావతి శ్రీనివాసునితో - నీవు దేవదిమ్మరివి. నిన్ను తాకడమే నాకిష్టం లేదు. నీవే నన్ను కౌగిలించుకుంటున్నావు. ఇది చూడబోతే చేదే తీపై నట్లుగా వుంది. నీ మెచ్చికను ఏమీ అనలేక పోతున్నాను అనే సందర్భంలో అన్నమయ్య —

'దిమ్మరి నిన్నంటుకొన సమ్మతించదు నాకైతే
బెమ్మని నీవే కాఁగిలించేవు గాని
చిమ్ముచు శ్రీ వేంకటేశ చేదే తీపై నట్లాగు
యిమ్మెలనీ మన్ననకు యేమనేము నేము' [27-88]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

జలధి లోపలి మీను జలధి దానౌనా :- సముద్రంలో నివసించే చేప సముద్ర జీవే కానీ అదే సముద్రం కాదు. అలాగే భగవంతుని ఆధారంగా బ్రతికే మానవుడు భగవంతుని చేతిలోని వాడే కానీ తానే భగవంతుడు కాడని చెప్పే

సందర్భంలో అన్నమయ్య —

'జలధి లోపలి మీను జలధి దాటేనా
జలము లాధారమైన జంతువు గాక
నెలవై నీలోని వాఁడ నీవే నేనాదునా
పొలసి నీయాజ్ఞాధరుడ బొమ్మ నంటే కాక' [3-139]

అనే సంకీర్తన రచించాడు.

<u>తామొకరి నాడుదురు తమ నేరానెంచుకోరు</u>:— తప్పులు చేస్తూ తనలో తప్పులు వెదకుతున్న నాయకుని ఉద్దేశించి నాయిక కోపంతో ఇతరులలోని తప్పులను వేలెత్తి చూపేవారు తమలోని తప్పులు తెలుసుకోలేరని పలికే సందర్భంలో అన్నమయ్య —

'తామొకరి నాడుదురు తమ నేరానెంచుకోరు
భూమిలో నిట్లఁగా గానే పో కాను సమసే' [28-17]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

'తప్పులెన్నువారు తండోప తండంబు
ఉర్వి జనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు'

అని వేమన ప్రయోగం.

దేవుడ సూర్యుడు రాక తెల్లవారునా రేయి:- సమస్త ప్రాణికోటికి జీవాధారమైన సూర్యుడు ఉదయించనిదే రేయి తెల్లవారదు. అలాగే భగవంతుని దయలేనిదే జ్ఞానం రాదని తెలియజెప్పే సందర్భంలో అన్నమయ్య —

'యేవల నరుఁడు లేక యెడ్డే లాదున్ననా
నీవు సేయించక వేరే నేఁ బుణ్యము సేసేనా
దేవుఁడ సూర్యుఁడు రాక తెల్లవారునా రేయి
వేవేగ నీ కృపఁ గాక విజ్ఞాని నౌదునా' [2-130]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

నరుల గొలుచు టెందో కోకలు వేసి కొక్కెరాల వెంట బారాడుట:- మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి ప్రార్థిస్తే భగవంతుడు కనిపిస్తాడు. కాని భగవంతుణ్ణి సేవించడం వదలిపెట్టి మానవులను సేవించడం వస్త్రాలను ఎక్కడో పారవేసుకొని కొంగల గుంపును చూసి అవే తమ వస్త్రాలని భ్రమించి పరుగెత్తడం వంటి వ్యర్థం అని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'తలఁచి సంతతటిలోన దైవ మెదుటఁ గలఁడు
కొలువ నేరని యట్టి కొరతే కాని
ఇల నరులఁ గొలుచుటెందో కోకలు వేసి
బలు కొక్కెరల వెంటఁ బారాడుట సుండీ' [3-169]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. తర్వాత ఈ సామెత

ఆముక్త మాల్యదలో 'తలపక్షచ్ఛట స్ఫురచ్ఛాతువులఁ' జూచి యారెకులు 'పిండీకృత శాటిక'లని భ్రాంతి చెందినట్లున్న వర్ణనగా రూపొంది వుండవచ్చునని వేటూరి ఆనందమూర్తి గారి అభిప్రాయం.[1]

పరుసము గదిసిన లోహము ప్రతి లేక ధరణి బసిడి యైనట్లు:-

'సకల జీవహింసలు చేసి జంతువుల మేనులు ఖండించిన లోహమున్ను, వేదశాస్త్ర పురాణంబులు వ్రాసే లోహమున్ను పరుసవేది సోకినంతనే స్వర్ణం బైనట్లు' అని కృష్ణమాచార్యులు వ్రాసిన వచన సంకీర్తనలాగే అన్నమయ్య కూడా-

'తతినీ నామము దలఁచిన వారి
అతి పాపమె పుణ్యం బాయ
గతియై పరుసముఁ గదిసిన లోహము
ప్రతి లేక ధరణిఁ బసిఁడి యైనట్లు' [3-307]

ఎలాంటి పనులు చేసిన లోహమైనా పరుసవేదిని స్పృశించినంతనే బంగారంగా మారినట్లు ఎన్ని పాపాలు చేసిన వారైనా భగవన్నామాన్ని స్మరించి, ఉచ్చరించి, ధ్యానించినంతనే సన్మార్గులౌతారని బోధించే సందర్భంలో పై సామెతను ప్రయోగించాడు.

ఇదే సామెతను నరసింహకవి తన కృష్ణశతకంలో అందమైన కంద పద్యంలో—

1. 'తాళ్ళపాక కవుల పదకవితలు-భాషా ప్రయోగ విశేషాలు' పుట: 415

'పరుసము సోకిన యినుమును
వెలసగ బంగారమైన వసుభ్రన డివ్వెస్
హాం! నీ నామము సోకిన
సుర వందితనేను నటుల సులభుఁడ కృష్ణా' అని ప్రయోగించాడు.

'పరస మినుము సోకి బంగారమైనట్లు
కప్పురంబు జ్యోతి గలసినట్లు
పుష్ప మందు తావి పొసగి నట్లగు ముక్తి'
అని మన వేమన ప్రయోగం.

పూటకూటి మీద తమ్మ ఉమియుటః- కష్టపడి సంపాదించుకొన్న పదార్థాన్ని అనుభవించక నాశనం చేసుకోవడం అవివేకం. అపురూప సౌందర్యవతి అయిన అలమేలు మంగకు వేంకటేశ్వరుడు భర్తగా లభించడం బంగారానికి ఉజ్జ్వలమైన మణిజోడైనట్లు. అయితే శ్రీనివాసుడు దక్షిణ నాయకుడు. పద్మావతి అసలే సుకుమారి. పైగా విరహవేదన అనుభవిస్తోంది. శైత్యోప చారాలు చేయడానికి ప్రియుడైన శ్రీనివాసుడు దగ్గరలేడు. ఆమె శరీరం ఆమెకే భారంగా వున్నది. విశాలమైన వక్షస్థలం పైన చల్లదనంకోసం వేసుకొన్న ముత్యాల దండలు విరహాన్ని తగ్గించకపోగా పెంచుతున్నాయి. నిండైన పిరుదుల పైని వెండి మొలత్రాడు మరింత బరువయింది. ఆమె విరహావస్థను వర్ణించే

సందర్భంలో అన్నమయ్య —

'ముమ్మడించినట్టి పెద్ద మొగపుల మొలనూలు
యిమ్మైన పిఱుఁదు మీఁద నింత భారమేఁటికే
బొమ్మర పోయెడి నవ్వులఁ బూఁట కూటి మీఁదఁ
దమ్మ ఫుమియుఁగాదా తరుణి' [12-238]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పూవులపైఁ గాసీఁ బోరి ముండ్లపైఁ గాసీని

అవల వెన్నెలకేమి హాని వచ్చీనా :- పూలమీద, ముళ్ళమీద సమంగా ప్రసరించే స్వచ్ఛమైన వెండి వెన్నెలకు ఏమీ లోటు కలుగదు. అలాగే పవిత్రులైన భక్తులను కాపాడి, అల్పుడనైన నన్ను కాపాడితే గొప్పదైన నీదయ తగ్గిపోదు. కాబట్టి నాతప్పు ఒప్పులను పట్టి చూడకుండా కాపాడమని ప్రార్థించే సందర్భంలో అన్నమయ్య —

'పూవులపైఁ గాసీఁ బారి ముండ్లపైఁ గాసీని
అవల వెన్నెలకేమి హాని వచ్చీనా
పావనుల నటుగాచి పాపఫుండమైన నన్నుఁ
గావఁ గానీ కృపకునుఁ గడవచ్చీనా' [1-129]

అనే సంకీర్తనలో ఈ సామెతను కల్పించి ప్రయోగించాడు.

పొగడ పూవులలోన పొందుగఁ జూచిన తావి
తగుఁగాక తా మదము మానీనా :- పద్మావతి శ్రీనివాసుని చేష్టలకు విసిగిపోయి పొగడ పువ్వులు తమ పరిమళంలోని మత్తు గుణాన్ని వదలనట్లుగా ఎవరెన్ని చెప్పినా దుష్ట బుద్ధి గలవారు వారి వారి సహజ గుణాన్ని అనుసరించే ప్రవర్తిస్తారు గాని మంచిగా మారరు అని నాయకుని ఉద్దేశించి పలికే సందర్భంలో అన్నమయ్య —

'పొగడ పూవులలోన పొందుగ జూచిన తావి
తగుఁగాక తామదము మానీనా
నిగిడిన నీ చేఁత నీ బోంట్లకే కాక
మగిడి నీ గుణములు మంచి వయ్యీనా' [12-368]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పొగరు గటుగు తుమ్మి పువ్వు లెన్ని ముడిచినా
తగిన జాజుల వలె తావి యుండీనా :- సువాసనలు లేని తుమ్మి పూలను తలలో ఎన్ని పెట్టుకున్నా జాజి పూలలాగా పరిమళాలు అంటవు. అలాగే స్త్రీ ఎంత నేర్పరి అయినా భర్తకు ప్రియసఖిగా ప్రవర్తించాలి అనే సందేశాన్ని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'నిగిడి మగువ యెంత నేరుపరి యైనాను
మగనికిచ్చకురాలై మనవలెను

పొగరు గలుగు తుమ్మి పుష్పమెన్ని ముడిచినా
తగిన జాజుల వలె తావి యుంటేనా [29-88]

ఈ సామెతను ప్రయోగించాడు.

భారమైన వేపమాను పాలువోసి పెంచినాను
తీరని చేదే కాక తియ్యనుండీనా :- ప్రకృతి సిద్ధంగా చేదు రుచి కల్గిన వేపచెట్టుకు పాలు పోసి పెంచినా అది చేదుగానే వుంటుంది. అలాగే స్వభావ సిద్ధంగా కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే అరిషడ్వర్గాలున్న [illegible] అజ్ఞాని అనబడు మానవుని ఎంత ప్రయత్నించినా సన్మార్గునిగా మార్చలేము. ఎలాగంటే - సహజ సిద్ధంగా వంకరగా వున్న కుక్క తోకను బద్దలుపెట్టి కట్టినా చక్కబడదని, మానవుని బుద్ధి సైతం పుట్టుకతో రావాలిగాని ప్రయత్న పూర్వకంగా రాదని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

భారమైన వేపమాను పాలువోసి పెంచినాను
తీరని చేదే కాక తియ్యనుండీనా

పాయఁదీసి కుక్కతోఁక బద్దలు వెట్టి బిగిసి
చాయకెంత గట్టినాను చక్క నుండీనా
కాయపు వికారమిది కలకాలముఁ జెప్పినా
పోయిన పోకలే కాక బుద్ధి వినీనా [1-287]

ఈ సామెతను సంకీర్తనలో ప్రయోగించాడు.

ఈ భావాన్నే వేమన

'వేము పాలు వోసి ప్రేమతో బెంచిన
చేదు విరిగి తీపిఁ జెంద బోదు
ఓగు నోగె గాక యుచితజ్ఞుడెటులౌను'

అనే పద్యంలో చెప్పాడు.

'వేప చెట్టు మొదల విరి తేనె బోయుంచి
పెంచినంత చేదు విడునె బాగు
దొడ్డ మాటలాడి దుష్టమతి కొకమంచి
తెలియ జెప్పగలమె తెలుగు బిడ్డ

అనేది నార్ల చిరంజీవి ప్రయోగం.[1]

బాందితో విప్రుని దెచ్చి పూజించినట్టు వేరే

పొందుగాని శునకము బూజించ దగునా :- సర్వజీవరాశుల్లో నూ భగవంతుడైన హరి వున్నాడు. కానీ వివాహాది శుభకార్యాల్లో బ్రాహ్మణుని రప్పించి పూజించినట్లు కుక్కను పూజించరు. కాబట్టి అందరూ సమానమే అయినా అందరిలో హరివున్నా అర్హత, అనర్హతలను గమనించి గౌరవించాలని హరితో

---

1. 'తెలుగు పూలు' పుట: 27.

హరిదాసులతో సమానంగా ఇతర తక్కువ దేవతలు గొప్పవాళ్ళు కారని అన్నమయ్య బోధిస్తూ ఈ సామెతను –

'అన్నిటాను హరిదాసులధికులు
కన్నుల వంటివారు కమలజాదులకు

అందరును సమమైతే నరుహో నరుహము లేదా
అందరిలో హరియైతే నౌగాక
బొందితో విప్రుని దెచ్చి పూజించినట్లు వేరే
పొందుగాని శునకము పూజించదగునా' [2-170]

అనే సంకీర్తనలో ప్రయోగించాడు. ఇదే భావాన్ని అన్నమయ్య

'కనక మిత్తడి తోడ కలయ సరిదూచితే –
అనువవునా అది దోషమవ్వ గాక' [2-17]

అనే సామెత ద్వారా మరో సంకీర్తనలో తెలియజేశాడు.

మన్నుదిని యేటి దూడ మానుమంటూ మొత్తి మొత్తి –

కన్నిగట్టి యెందాకగాయ వచ్చును:– దూడ మట్టి తినడానికి ఇష్టపడుతుంది. అది దూడకు మంచిది కాదు. అదిలించినా, విదిలించినా దూడ మట్టి తినడం మానదు. అందువల్ల కళ్లకు గంతలు కట్టవచ్చు. అయితే అలా ఎంత కాలం చెయ్యగలం. అలాగే జీవికి స్వతహాగా సుగుణం రావాలిగాని బోధించడం వల్ల

ఫలితం వుండదు. ఈ భావాన్ని అన్నమయ్య —

'మన్ను దిని యేటి దూడ మానుమంటా మొత్తి మొత్తి
కన్ని గట్టి యెందాక గాయ వచ్చును' [1-228]

అనే సామెత ద్వారా సమన్వయించి చెప్పాడు.

మొదలుండ గొనలకు మోచి నీళ్ళు, వోయనేల:- అన్నమయ్యకు శ్రీ వేంకటేశ్వరుడే పరమ దైవం. అన్నమయ్య దృష్టిలో సకల దేవతలకు మూలం శ్రీ వేంకటేశ్వరుడే.

చెట్టు మొదట్లో చుట్టూ పాది చేసి నీళ్ళు పోస్తే వేళ్ళ ద్వారా పీల్చబడి నీరు చెట్టుకొనల వరకు సరఫరా అవుతుంది. కాని మొదలుండగా నీటిని చెట్టు పైకి మోసుకొనిపోయి కొమ్మలపై చిలకరించటం అజ్ఞానం. అసహజం కూడా. అలాగే చెట్టు మొదలు వంటి వేంకటేశ్వరుడు మనసులో వుండగా ఇతర దైవాల కోసం వెతకడం వ్యర్థమని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

'మొదలుండఁ గొనలకు మోచి నీళ్ళు వోయనేల
యెదలో నీ వుండఁగా నితరము లేలా' [1-466]

అనే సంకీర్తనలో ఈ సామెతను సమన్వయించి చెప్పాడు.

యేరుండగా గాలువ బాగడేవ్వ:- శ్రీనివాసుడు ఒక్క నాయికతోనే కాక అనేక స్త్రీలతో సరస సాంగత్యాలు చేసే దక్షిణ నాయకుడు. ఆ సమయంలో చెలికత్తె సరసాలాడే సొగసరి దేవేరి దగ్గర వుండగా మరొకరిని కలవడం యేరుండగా

కాలువ పొంగిడినట్లు వుందని నాయకునికి హితబోధ చేసే సందర్భంలో అన్నమయ్య —

'నీ పురము మీఁదనే నెలఁత వుండఁగాను
కావరించి వేరొకతెఁ గాఁగిలించేవు
శ్రీ వేంకటేశ నీ చేఁత నేటువంటివో
కైవశమై యేరుండఁగాఁ గాలువఁ బాగడేవు' [22-422]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి ఆ భావాన్ని స్ఫురింపజేసాడు.

విందారగించేటి వారు వేడయిన నోర్వరా:— నాయిక నాయకుని ప్రసన్నం చేసుకొంటూ — విందు ఆరగించేవారు వేడిని సహించినట్లు ప్రేమతో నా రతులల్లో కలసినవాడవు కాబట్టి నీవు నా విన్నపాలు మన్నిస్తే నీ ఘనత ఏమీ తగ్గిపోదు అని వేడుకొనే సందర్భంలో అన్నమయ్య —

'కందువ నా రతులను కలసినట్టి వాఁడవు
మందె మేఁకములు నావి మన్నింతువు
విందారగించేటివారు వేఁడయిన నోర్వరా
యిందులో శ్రీ వేంకటేశ యేమాయ నీకు' [26-339]

ఈ సామెతను సంకీర్తనలో ప్రయోగించాడు.

వీపుగాన రాగ దాగినట్టి చందమాయ:— చెలికత్తె నాయిక విరహావస్థను చూడలేక నాయకుని దగ్గరకు వెళ్ళి తానే నాయకునితో రమించి అతన్ని

పిలుచుకొని నాయిక దగ్గరకు వచ్చింది. అప్పుడు నాయిక ఆమెను కోపించి— అతనికి నీవెందుకు సైగలు చేస్తావు. అతను నన్ను ముందే కలిసాడు. దొంగతనం చేసినవాడు తప్పించుకోవడానికి అజ్ఞానంగా వీపు కనిపించేలా దాగుకున్నట్లుగా నీవు తప్పుచేసి ప్రియవచనాలు చెప్పి వచ్చినందుకు వేడుకుంటావు అని మందలించే సందర్భంలో—

'వనిత శ్రీ వేంకటేశ్వరుఁడు దానే నన్నుఁ గూడె
చనవి మనవి నితని తోడి సన్న లేటికే
తనరి వీఁపుగాన రాఁగ దాఁగినట్టి చందమాయ
వెనక నాకుఁ బ్రియము చెప్ప వేఁడనేటికే' [29-573]

.అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

అన్నమయ్య ఈ విధమైన అనేక రకాల సామెతల ఆమెతల్ని మనకు ప్రసాదించి వీనుల విందు చేసాడు. వాటిని గుర్తించి ఆనందంగా చదువుకొని, ఆలోచించి జ్ఞానవంతులై ఆచరించడానికి ప్రయత్నించినప్పుడే అన్నమయ్య ఆశించిన సంకీర్తనల ప్రయోజనం సిద్ధించినట్లవుతుంది.

ఉపసంహారం

తెలుగు సాహిత్యానికి నన్నయను ఆదికవిగా, దేశి సాహిత్యానికి పాల్కురికి సోమనాథుని ప్రథముడుగా పేర్కొన్నట్లు పద సాహిత్యానికి అన్నమయ్యను ఆదికవిగా చెప్పవచ్చు. నన్నయకు ముందు తెలుగు సాహిత్యం వున్నప్పటికీ సుస్థిర రూపాన్ని పొంది గ్రంథ రూపంలో లభ్యమైన ఆంధ్రమహాభారతమే ఆది కావ్యంగా పరిగణింపబడి నన్నయ ఆదికవిగా పేరుపొందిన విధంగా అన్నమయ్యకు పూర్వం కృష్ణమాచార్యుల వచన సంకీర్తనలు వున్నప్పటికీ లక్షణబద్ధంగా పద సాహిత్యాన్ని సృష్టించాడు కాబట్టి అన్నమయ్య పదకవితా పితామహుడుగా, సంకీర్తనాచార్యుడుగా పేరుపొందాడు.

కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరుని భక్తి పారవశ్యంలో వేలాది సంకీర్తనలతో కొనియాడిన మొట్ట మొదటి వాగ్గేయకారుడు అన్నమాచార్యుడు. అన్నమయ్య తర్వాత సంకీర్తనలు రచించిన వాగ్గేయకారులలో క్షేత్రయ్య, రామదాసు, త్యాగయ్య, సారంగపాణి వంటి వారు ఎలాంటి వర్ణనలు చేసినా అన్నమయ్య రచనా వైదుష్యం వారి కీర్తనల్లో కనిపించదు. అన్నమయ్య ప్రకటించిన భావాలు, చేసిన కల్పనలు, గుప్పించిన జాతీయాలు, పలుకుబళ్లు, లోకోక్తులు, సామెతలు, సూక్తులు అసంఖ్యాకం, అనన్య సామాన్యం, ఆచంద్ర తారార్కం. సహజసిద్ధమైన కవితాశిల్పంతో పదునైన భాషాశక్తితో, అనుభవాల వైవిధ్యంతో, దైవానుగ్రహంతో అన్నమయ్య సాగించిన సంకీర్తనా యజ్ఞం ప్రశంసనీయం.

అన్నమయ్య శృంగార పద రచనా విధానం ఆ తర్వాత క్షేత్రయ్య,

సారంగపాణి వంటి వాగ్గేయకారులకు, అధ్యాత్మ సంకీర్తనలు రామదాసు, త్యాగయ్య వంటి వాగ్గేయకారులకు ఆదర్శమైనవి.

ఈ పరిశోధనలో ఇంతవరకు అన్నమయ్యలో కనిపించే సామెతలు శోధించి, ఒక చోట చేర్చి అందులో కొన్ని సామెతలకు ఎం.షీన్. ఇఘ్యు [అస్పష్టం] సిద్ధాంత వ్యాస పరిధిని దృష్టిలో పెట్టుకొని సంకీర్తనలతో సమన్వయం చేయడం జరిగింది.

అన్నమయ్య సంకీర్తనలకు విశ్వవిద్యాలయ స్థాయిలో మొట్టమొదట విద్యాబోధన, పరిశోధన యోగ్యతను కల్పించిన భక్తి సంగీత ప్రియులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు, స్వర్గీయ ఆచార్య జి.యన్. రెడ్డిగారు అన్నమయ్య సంకీర్తనల సాహిత్య విలువలను గూర్చి, పరిశోధన ఆవశ్యకతను గురించి చెబుతూ — "మౌలికమైన, అచ్ఛమైన, దేశీయమైన, సంగీత సాహిత్య భాషా సంపన్నమైన అన్నమయ్య వాఙ్మయం తెలుగు సాహిత్యంలో అద్వితీయం. భారతీయ సాహిత్యంలో అపురూపం. ప్రపంచ సాహిత్యంలో అత్యద్భుతం. బహుముఖ ప్రజ్వలమై బహువిధ కాంతుల్ని నవనవోన్మేషంగా ప్రసరించే అన్నమయ్య కృతులు పరిశోధకుల పాలిట బంగారు గనులు"-1 అని అభిభాషించినట్లుగా అన్నమయ్య సంకీర్తన సాగరాన్ని శోధించే కొద్దీ పరిశోధనాంశాలు దొరుకుతూనే వుంటాయి. ఈ సంకీర్తనల్లో జాతీయాలు, పొడుపు కథలు, సూక్తులు, లోకోక్తులు మొదలైన అంశాలమీద కూడా పరిశోధన చేయడానికి అవకాశం వుంది.

1. అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు' - 'అభినందన' పుట:18

౨౦వ

గ్రంథసూచిక

ఉపయుక్త గ్రంథ సూచిక

1. అనంత కృష్ణశర్మ, రాళ్ళపల్లి
రామసుబ్బశర్మ, గౌరిపెద్ది
[పరిష్కర్తలు]
శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపుటము 22
తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచురణ.

2. ఆనందమూర్తి, వేటూరి
తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు
ప్రభాకర ప్రచురణలు
హైదరాబాద్, 1974.

3. ఆనందమూర్తి, వేటూరి
తాళ్ళపాక కవుల పదకవితలు - భాషా ప్రయోగ విశేషాలు
ప్రభాకర ప్రచురణలు
హైదరాబాద్, 1976.

4. కృష్ణమూర్తి, గుబ్బి.
వేంకటావధాని, దివాకర్ల
[అనువాదకులు]
భగవద్గీత యథాతథము సమగ్ర సంపుటము
పబ్లిక్ పవర్ ప్రెస్
కుత్బీగూడ
హైదరాబాదు - 500 027
ప్రథమ ముద్రణ, 1984.

5. కొండమాచార్యులు, ముదివర్తి — అమృత సారము
త్యాగరాజ ప్రెస్
తిరుపతి, 1986.

6. గంగప్ప, ఎస్ — తెలుగులో పదకవిత
సోనీ ప్రచురణలు
సి-73, శ్రీనివాస నగర్
గుంటూరు - 522 006
ప్రథమ ముద్రణ - ఆగస్టు, 1983.

7. గోపాల రెడ్డి, ముదిగంటి
సుజాతా రెడ్డి, ముదిగంటి
[రచయితలు] — సంస్కృత సాహిత్య చరిత్ర
తెలుగు విశ్వవిద్యాలయం
కళాభవనం, సైఫాబాదు
హైదరాబాదు - 500 004
ప్రథమ ముద్రణ, 1986.

8. చిన తిరువేంగళనాథుడు, తాళ్ళపాక
[మూలము]
రామసుబ్బ శర్మ, గౌరిపెద్ది
[పరిష్కర్త] — శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్రము
తి.తి. దేవస్థానములు
తిరుపతి, 1978.

9. చిన తిరువేంగళనాథుడు, తాళ్ళపాక [మూలము]
వాణి, కేసర్ల [వచన రచన]
శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర
తి.తి. దేవస్థానములు
తిరుపతి, 1990.

10. చిరంజీవి. నార్ల
తెలుగు పూలు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజ్ఞాన్ భవన్, 4-1-435 బ్యాంక్ స్ట్రీట్
హైదరాబాద్ - 500 001
జూలై, 1992.

11. జోగారావు, యస్వీ
ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర
ఆంధ్ర విశ్వకళా పరిషత్ప్రకాశితము
మే, 1961.

12. ధూర్జటి
శ్రీ కాళహస్తీశ్వర శతకము
శ్రీ శైలజా పబ్లికేషన్స్
ఏలూరు రోడ్డు
విజయవాడ - 2, 1983.

13. నరసింహారెడ్డి, పాపిరెడ్డి — <u>తెలుగు సామెతలు - జనజీవనం</u>
శ్రీనివాస మురళీ పబ్లికేషన్స్
తిరుపతి, 1983.

14. పానయ్య చౌదరి, యన్ — <u>నీతి ముక్తావళి</u>
ద్వితీయ ముద్రణ, 1976.

15. బంగోరె, [సంపాదకులు] — <u>వేమన పద్యాలు</u>
[1839 నాటి స.పి. బ్రౌన్ సంకలనం]
తి.తి. దేవస్థానములు
తిరుపతి, 1985.

16. బద్దెన — <u>సుమతి శతకము</u>
శుభోదయ ప్రింటర్స్
అన్నపూర్ణమ్మ పేట
రాజమండ్రి-3, 1990.

17. మొల్ల, ఆతుకూరి — మొల్ల రామాయణము
[పబ్లిషర్స్] కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్స్

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో
రాజమండ్రి
1962.

18. మోహన్, జి.యస్. జానపద విజ్ఞాన వ్యాసావళి
శ్రీనివాస పబ్లికేషన్స్
మలయనూరు, 1981.

19. రామరాజు, బిరుదురాజు తెలుగు జానపద గేయ సాహిత్యము
జానపద విజ్ఞాన ప్రచురణలు
హైదరాబాదు, 1978.

20. రామలక్ష్మి-ఆరుద్ర, కె. తాళ్లపాక వారి పలుకుబళ్లు
ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాద్
జూలై, 1971.

21. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది [పరిష్కర్త] అధ్యాత్మ సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు

సంపుటములు 1,2,3
తి.తి. దేవస్థానముల ప్రచురణ

22. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది [పరిష్కర్త]
శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపు. 12, 24, 25, 26, 27, 28, 29, 30, 31
తి.తి. దేవస్థాన ప్రచురణలు.

23. రామసుబ్బశర్మ, గౌరిపెద్ది
శ్రీనివాసులు, కామిసెట్టి
[పరిష్కరణ]
శృంగార సంకీర్తనలు
అన్నమాచార్య విరచితములు
సంపుటము 32
తి.తి. దేవస్థాన ప్రచురణ
1992.

24. లీలావతమ్మ, పొన్నా
అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు
పొన్నా పబ్లికేషన్స్
పావకం, 1986.

25. లీలావతమ్మ, పొన్నా — పదకవితా వైజయంతి
పొన్నా పబ్లికేషన్స్
పానకం, 1993

26. వెంకయ్య, మారద — భాస్కర శతకము
శ్రీ శైలజ పబ్లికేషన్స్
స్వామీ స్ట్రీట్, గాంధీనగర్
విజయవాడ-3
మార్చి, 1992.

27. వేంకటావధాని, దివాకర్ల
యశోదారెడ్డి, పి
కోదండరామరెడ్డి, మరుపూరు
[సంపాదకులు]
— తెలుగు సామెతలు [3వకూర్పు]
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు, 1974

28. వేమన — వేమన శతకము
శ్రీ సూర్యరత్న ఆర్ట్ ప్రింటర్స్
కోటగుమ్మం
రాజమండ్రి-1, 1990.

29. శ్రీనివాసులు, కామిసెట్టి — <u>అన్నమాచార్య</u>
తెలుగు విశ్వవిద్యాలయం
కళాభవన్, సైఫాబాద్
హైదరాబాదు-4
1988.

30. సాంబశివరావు, గుమ్మా — అన్నమయ్య సంకీర్తనములలోని వర్ణనలు
విజేత ప్రింటర్స్
3/1, బ్రాడీపేట
గుంటూరు-2
1985.

31. సుందరం, ఆర్వీయస్ — ఆంధ్రుల జానపద విజ్ఞానం
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్
హైదరాబాదు-4
ప్రథమ ముద్రణ, 1983.

32. సుందరం ఆర్వియస్
జానపద సాహిత్య స్వరూపం
జానపద విజ్ఞాన సమితి
బెంగుళూరు.

33. సుబ్బయ్య శాస్త్రి, కాశీభట్ట
శ్రీ సూర్య రాయాంధ్ర నిఘంటువు
ది ప్రింటర్ [ఆఫ్‌సెట్]
3-6-584/హెచ్
హిమాయత్ నగర్
హైదరాబాదు - 500 029
ద్వితీయ ముద్రణ, 1988.

వ్యాసాలు

1. నరసింహారెడ్డి, పి
తెలుగు సామెతలు
తెలుగు సారస్వత సమాఖ్య న్యూఢిల్లీ
ప్రత్యేక సంచిక
అక్టోబరు, 1981.

2. రమాపతిరావు, అక్కిరాజు — సామెతలు - పుట్టు పూర్వోత్తరాలు
అభినందన
ఆచార్య తూమాటి దోణప్ప షష్టిపూర్తి సంచిక
ప్రథమ ముద్రణ, డిసెంబరు, 1987.

3. లీలావతమ్మ, పొన్నా — అన్నమయ్యలోని కొన్ని జాతీయాలు-సామెతలు
స్రవంతి, ఫిబ్రవరి, 1984.

4. వెంకట రమణారావు, పై — సామెతలు : నిర్వచనము
స్రవంతి
ఏప్రిల్, 1964.

5. శివ ప్రసాద్, ఆర్. — అన్నమాచార్య సంకీర్తనల్లో సామెతలు
పండిత భారతి
జనవరి, 1992.